V3 NEWS

www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# విశ్వంభర

అక్షరం సాక్షిగా..

ఆదివారం 22-09-2024

సంపుటి : 01 | సంచిక : 140 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్



డా॥ కాచం సత్యనారాయణ CMD

## కేజ్రీవాల్‌ను మళ్లీ సీఎం చేద్దాం

- ప్రజల జీవితాలను మార్చిన ఘనత ఆయనదే
- నీతి, నిజాయితీకి తార్కాణంగా నిలిచి పదవికి రాజీనామా చేశారు
- ఢిల్లీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన ఆతిశీ
- ఉద్వేగపూరితంగా ప్రసంగించిన నూతన ముఖ్యమంత్రి



**ఢిల్లీ:** ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా ఆతిశీ ప్రమాణ స్వీకారం చేశారు. శనివారం రాజ్ నివాస్ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ఆప్ అధినేత అరవింద్ కేజీవాల్ హాజరయ్యారు. మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొని, జైలుకు వెళ్లి ఇటీవలే విడుదలై వచ్చిన ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజీవాల్ .. సీఎం పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తదుపరి ముఖ్యమంత్రిగా ఆతిశీ పేరును ప్రతిపాదించగా.. ఆప్ ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతో ప్రభుత్వ ఏర్పాటుకు లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా మిగతా2లో...

“

దేశ రాజకీయాల్లో ప్రజాస్వామిక స్ఫూర్తిని నిలిపి జాతీయ రాజకీయాలకు దిక్సూచిగా ఏచూరి నిలిచారు..వారిలాంటివారిని భూతద్దం పెట్టి వెదికినా కనిపించడం కష్టమే..దశాబ్దాలపాటు పేదల సమస్యలపై కృషి చేశారు.బీజేపీని నిలువరించడానికి దేశ రాజకీయాల్లో కీలక భూమిక పోషించారు..విద్యార్థి దశలో ఎస్ఎఫ్ఐ మొదలు తాజాగా సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు ఒకే పార్టీలో కొనసాగారని, ఆలోచన మాత్రమే కాక ఆచరణ ద్వారానూ చివరి శ్వాస వరకూ జీవించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సీతారాం ఏచూరి సంస్మరణ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన రేవంత్ రెడ్డి జమిలి ఎన్నికల అంశంపై బిజెపిపై ధ్వజమెత్తారు.

# జాతీయ రాజకీయాలకు ఆయన దిక్సూచి



## సీతారాం లాంటివారు భూతద్దం పెట్టి వెదికినా కనిపించడం కష్టమే

**బతికున్నంతకాలం నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడ్డారు**

- ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టడానికి నిత్యం తపన పడేవారు
- ఆయన లేకపోవడం జాతీయ రాజకీయాల్లో తీరనిలోటు
- జమిలి ఎన్నికల ముసుగులో దేశాన్ని బీజేపీ కబళించాలని చూస్తుంది
- దేశభవిష్యత్తుకే ప్రమాదకరంగా రాజ్యాంగ సవరణలు..
- ఏచూరి ఆలోచనలతో బీజేపీని నిలువరించాలి
- సీతారాం ఏచూరి సంస్మరణ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** ఒకే దేశం ఒకే ఎన్నిక విధానంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన సీతారాం ఏచూరి సంస్మరణ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన రేవంత్‌రెడ్డి, జమిలి ఎన్నికల ముసుగులో దేశాన్ని బీజేపీ కబళించాలని చూస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు.రాష్ట్రాల కలయికే భారత్ అన్న ముఖ్యమంత్రి, యూనియన్ ఆఫ్ స్టేట్స్ భావనను దెబ్బతీసేలా బీజేపీ జమిలి ఎన్నికలను తీసుకొస్తుందని ధ్వజమెత్తారు. కాషాయ పార్టీని నిలువరించడానికి కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిసి పనిచేసేలా ఏచూరి కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు. దేశ రాజకీయాల్లో ప్రజాస్వామిక స్ఫూర్తిని సీతారాం ఏచూరి నిలిపారని కీర్తించారు.

**మోదీ స్పందించకపోవడం ఫాసిస్టు విధానాలకు నిదర్శనం...**

లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రివర్గంలో ఉన్న రవ్నీత్ సింగ్ బిట్టూ పరుష పదజాలంతో దూషిస్తే ప్రధాని మోదీ స్పందించకపోవడం, ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బీజేపీ ఫాసిస్టు విధానాలకు, స్వభావానికి నిరదర్శనమని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి వ్యాఖ్యానించారు. ఒక వీధి రౌడీలా కేంద్ర మంత్రి బిట్టూ వ్యాఖ్యలు చేస్తే దానిపై ప్రధాని మౌనంగా ఉండడం, మంత్రివర్గం నుంచి తొలగించేలా చర్యలు తీసుకోకపోవడం ప్రజాస్వామ్యానికే ప్రమాదమన్నారు. ప్రధాని మోడీ మౌనం ప్రజాస్వామ్య స్ఫూర్తికి మంచిది కాదన్నారు. తప్పుడు విధానాలు, పరుష పదాలతో కూడిన భాషను వాడుతున్నప్పుడు ఒక జడ్జీలా వ్యవహరించే సీతారాం ఏచూరి ఇప్పుడు మన మధ్య లేకపోవడం మిగతా2లో...

## ఈనెల 28న రాష్ట్రానికి రాష్ట్రపతి ముర్ము రాక

**ఏర్పాట్లను సమీక్షించిన సీఎస్**



విశ్వంభర, హైదరాబాద్ : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 28న తెలంగాణలో ఒకరోజు పర్యటనకు వస్తున్నారు. ఆమె పర్యటన సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శనివారం అధికారులతో సమావేశమై సమీక్ష నిర్వహించారు. 28న ఉదయం నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా స్నాతకోత్సవాన్ని, సాయంత్రం రాష్ట్రపతి నిలయంలో జరిగే భారతీయ కళా మహోత్సవంలో ఆమె పాల్గొంటారని సీఎస్ వివరించారు.

## అమెరికాకు చేరుకున్న ప్రధాని

**మూడు రోజుల పాటు పర్యటించనున్న మోదీ**

**నేడు న్యూయార్క్‌లో ప్రవాస భారతీయులతో సమావేశం**




2

## ఏడుకొండలవాడా క్షమించు

- తిరుమల లడ్డూ ప్రసాదం గత పాలకులు వికృత పోకడల ఫలితంగా అపవిత్రమైంది
- ఈ ఘోర అపచారానికి సనాతన ధర్మాన్ని నమ్మే.. ప్రతి ఒక్కరూ ప్రాయశ్చిత్తం చేసుకోవలసిందే
- 11 రోజులపాటు పవన్ ప్రాయశ్చిత్త దీక్ష



10



2

## లడ్డూ పవిత్రత కాపాడాం..

**ఎక్స్ వేదికగా టీటీడీ వెల్లడి!**

లడ్డూ తయారీలో కల్తీపై సీఎంకు రిపోర్ట్ అందించిన ఈఓ

టీటీడీ పవిత్రతను పరిరక్షించేందుకు అన్ని చర్యలూ తీసుకోవాలన్న చంద్రబాబు

## జీవవైవిధ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత యువతదే

**ప్రపంచంలో శరవేగంగా జరుగుతున్న అభివృద్ధి**

**యుద్ధాలు, ఘర్షణ వాతావరణం పెరుగుతోంది**

**శాంతియుతంగా ముందుకు సాగాలి**

**ఆధ్యాత్మిక చింతన మానవాళికి దశ దిశ చూపుతుంది**

**రైజింగ్ విత్ క్రైండ్‌నెస్ జాతీయ సదస్సులో మంత్రి ఉత్తమ్**



**విశ్వంభర, హైదరాబాద్ :** అనూహ్య వాతావరణ మార్పుల నేపథ్యంలో భూగోళం, పర్యావరణం, జీవవైవిధ్యాన్నికాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్కుమారెడ్డి. అన్నారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం చేగూరులోని కన్హా శాంతి వనంలో రెండోరోజు జరుగుతున్న రైజింగ్ విత్ క్రైండ్నెస్'జాతీయ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారై మిగతా2లో...

### నేటి నుంచే

## మూసీ ప్రక్షాళన షురూ!

- ఆక్రమణలకు తొలగింపునకు హైడ్రాకు బాధ్యతలు
- ఇళ్లు కోల్పోయిన ప్రజలకు డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపు
- మూసీ సుందరీకరణపై సీఎం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు
- మలక్‌పేటలో డబుల్ బెడ్‌రూం ఇండ్లను పరిశీలించిన పొన్నం
- సమస్యలు విన్నవించిన స్థానికులు.. పట్టించుకోకుండా వెళ్లిన మంత్రి



**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** మూసీ సుందరీకరణపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రేపటి ఆదివారం నుంచే మూసీ ఆక్రమణలను హైడ్రాతో తొలగించనున్నారు. ఇళ్లు కోల్పోయిన పరివాహక ప్రాంతాల ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఇందు కోసం మలక్‌పేట్‌లోని డబుల్ బెడ్ రూం ఇళ్లను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ఆదివారం నుంచి మూసీ పరివాహక ప్రాంతాల్లోని ఆక్రమణలను తొలగించేందుకు మిగతా2లో...

మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి



## నేటి చికెన్ ధరలు

| | |
|---|---|
| ఫామ్ ధర ₹ 115 | రిటైల్ ₹ 137 |
| స్కిన్ ₹ 199 | స్కిన్ లెస్ ₹ 226 |

## బోనస్‌ను కూడా బోగస్ చేశారు

- లాభాల వాటాలో 50 శాతం కోత విధించారు
- సింగరేణి కార్మికులకు అన్యాయం చేస్తున్నారు
- రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే..
- చేతలు గడప దాటవు..
- సీఎంపై మండిపడ్డ హరీశ్‌రావు



**విశ్వంభర, హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే చేతలు గడప దాటవనే విషయం సింగరేణి కార్మికుల విషయంలో మరోసారి రుజువైందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు తీపి కబురు బదులు చేదు కబురు మిగతా2లో...

### పెట్టుబడులే లక్ష్యంగా..

## డిప్యూటీ సీఎం విదేశీ పర్యటన

**అమెరికా, జపాన్ దేశాల పర్యటనకు**

**బయిలుదేరిన భట్టి విక్రమార్క, అధికారుల బృందం**



**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, అధికారుల బృందం అమెరికా, జపాన్ దేశాల పర్యటనకు బయలుదేరి వెళ్లింది. మైనింగ్, గ్రీన్ పవర్ విభాగాలకు సంబంధించి ఆధునిక పద్ధతులు, లోతైన అధ్యయనంతోపాటు పెట్టుబడులను ఆహ్వానించడమే లక్ష్యంగా డిప్యూటీ మిగతా2లో...

# ఫిలాడెల్ఫియా ఎయిర్‌పోర్ట్‌లో ఘన స్వాగతం



**ఢిల్లీ:** ప్రధాని నరేంద్రమోదీ మూడు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం శనివారం అమెరికాకు చేరుకున్నారు.చారిత్రాత్మక నగరమైన ఫిలాడెల్ఫియా ఎయిర్‌పోర్ట్‌లో మోదీకి ఘనస్వాగతం లభించింది. మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి అమెరికా పర్యటనకు వెళ్లారు. ప్రవాస భారతీయులు భారీ సంఖ్యలో ఆయనకు స్వాగతం పలికారు. ఎన్ఆర్ఐలకు ఆటోగ్రాఫ్‌లు ఇచ్చారు మోదీ.. వాళ్లిచ్చిన బహుమతులను స్వీకరించారు. ప్రధాని మోదీ తన పర్యటనలో భాగంగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోనీ అల్బానీస్, జపాన్ ప్రధాని ఫుమియో ఖిషిడలతో జరిగే క్వాడ్ సదస్సులో పాల్గొన్నారు.ఆదివారం న్యూయార్క్‌లో జరిగే ప్రవాస భారతీయుల సదస్సులో ప్రధాని మోదీ పాల్గొననున్నారు. దాదాపు 14 వేల మంది ప్రవాస భారతీయులు ఈ సమావేశానికి హాజరవుతున్నారు.ప్రవాస భారతీయుల సదస్సు ప్రధాన వేదికపై గ్రామీ అవార్డ్ నామినీ చంద్రికా టాండన్, స్టార్ వాయిస్ ఆఫ్ ఇండియా విజేత ఐశ్వర్య మజుందార్ సహా 382 మంది జాతీయ, అంతర్జాతీయ కళాకారులు వివిధ సాంస్కృతిక కళలు ప్రదర్శిస్తారు. ఐక్యరాజ్యసమితి ప్రతినిధుల సభలో మోదీ కీలక ఉపన్యాసం ఇవ్వనున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల వేళ మోదీ పర్యటన చాలా ప్రాధాన్యత సంతరించుకుంది. అటు డెమోక్రటిక్ పార్టీ నేతలతో పాటు ఇటు రిపబ్లికన్ పార్టీ నేతలతో మోదీ సమావేశమయ్యే అవకాశముంది. దీనితో పాటు ఆయన తన పర్యటనలో కొన్ని ముఖ్యమైన ద్వైపాక్షిక సమావేశాలను కూడా నిర్వహించనున్నారు.ఐక్యరాజ్యసమితిలో జరిగే 'సమ్మిట్ ఆఫ్ ది ఫ్యూచర్' కార్యక్రమానికి ఆయన హాజరు కానున్నారు.

# పెట్టుబడులే లక్ష్యంగా.. డిప్యూటీ సీఎం విదేశీ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)
సీఎం భట్టి విక్రమార్క, అధికారుల బృందం ఈ రోజు హైదరాబాద్ నుంచి అమెరికాకు బయలుదేరింది. ఈనెల 21 నుంచి అక్టోబర్ 4 వరకు పర్యటన కొనసాగనుంది. మైనింగ్, గ్రీన్ పవర్ విభాగాలకు సంబంధించి ఇంటర్నేషనల్ ఎక్స్-పోతోపాటు, ప్రముఖ కంపెనీల ప్రధాన కార్యాలయాల సందర్శన, పెట్టుబడిదారులతో డిప్యూటీ సీఎం సమావేశం కానున్నారు.ఈనెల 24,25 తేదీల్లో అమెరికాలోని లాస్వేగాస్లో జరగనున్న అంతర్జాతీయ మైనింగ్ ఎక్స్పోలో పాల్గొంటారు. అక్కడ వివిధ కంపెనీలు సీఈఓలు, ప్రతినిధులతో చర్చలు జరుపుతారు. ఈనెల 26న లాస్ ఏంజెల్స్కు చేరుకుంటారు. ఈనెల 27న ఎడ్ వార్డ్స్, సన్ బోర్న్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ విధానాన్ని పరిశీలిస్తారు. ఈనెల 28వ తేదీన పెట్టుబడిదారులు, సాంకేతిక నిపుణులతో సమావేశమవుతారు. ఈ నెల 29న టోక్యోకి చేరుకుంటారు. ఈనెల 30న స్థానిక పెట్టుబడిదారులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తారు. అక్టోబర్ 1న పెట్టుబడిదారులతో వ్యక్తిగతంగా (వన్ టు వన్) సమావేశమవుతారు. యామాన్షి గ్రీన్ హైడ్రోజన్ ప్లాంటును సందర్శిస్తారు. అక్టోబర్ 2న తోషిబా, కవాసాకి, అక్టోబర్ 3న పానసోనిక్ ప్రధాన కార్యాలయాలను సందర్శిస్తారు. అక్టోబర్ 4న హైదరాబాద్కు తిరుగు ప్రయాణమవుతారు. ఈ పర్యటనలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సీఎండీ బలరాం నాయక్ తదితరులు వెళ్లారు.

# తెలంగాణ ప్రభుత్వ ప్రాధాన్యతలు భేష్..

## ప్రశంసించిన ప్రపంచ బ్యాంక్ ప్రతినిధి బృందం

**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి విషయంలో ప్రభుత్వ ప్రాధాన్యతలు బాగున్నాయని ప్రపంచ బ్యాంకు ప్రతినిధి బృందం ప్రశంసించింది. గత నెలలో వాషింగ్టన్‌లో ప్రపంచబ్యాంక్ అధ్యక్షుడు అజయ్ బంగాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో తదుపరి చర్చల కోసం ప్రపంచబ్యాంకు దక్షిణాసియా ప్రాంత ఉపాధ్యక్షుడు మార్టిన్ రైజర్ నేతృత్వంలో వరల్డ్ బ్యాంక్ కంట్రీ ఆపరేషన్ హెడ్ పాల్ ప్రోసీ, అర్బన్ ఇన్‌ఫ్రా, ప్రాజెక్ట్ లీడ్ నటాలియా కే, డిజిటల్ డెవలప్‌మెంట్ సీనియర్ స్పెషలిస్ట్ మహిమాపత్ రే శనివారం హైదరాబాద్ విచ్చేసారు . ఈ సందర్భంగా రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో వారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి, విద్యా, వైద్య, సాగు నీటి రంగాలను తమ ప్రభుత్వ ప్రాధాన్యాలుగా పెట్టుకున్నామని, ఆయా రంగాల్లో తాము తీసుకుంటున్న చర్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారికి వివరించారు. తాము ప్రాధాన్యంగా తీసుకుంటున్న ప్రాజెక్టులకు ఆర్థిక సహకారంతో పాటు అత్యుత్తమ ప్రమాణాలతో తెలంగాణ ప్రాజెక్టులు నిలిచేందుకు సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. విద్యా, వైద్య రంగాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికత బాగుందని, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని మార్టిన్ రైజర్ ప్రశంసించారు. ప్రపంచ బ్యాంకు ఏ రంగాలను ప్రాధాన్య అంశాలుగా ఎంచుకుందో అవే తెలంగాణ ప్రభుత్వ ప్రాధాన్య అంశాలుగా ఉన్నాయని మార్టిన్ రైజర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి సహకరించేందుకు తాము ఆసక్తిగా ఉన్నామని ఆయన తెలిపారు. సమావేశంలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శులు సంగీత సత్యనారాయణ, మాణిక్ రాజ్, ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టియానా జోంగ్తూ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# జాతీయ రాజకీయాలకు ఆయన దిక్సూచి

(మొదటి పేజీ తరువాయి)
తీరని నష్టమన్నారు. భాషలు, ప్రాంతాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి అధికారాన్ని కాపాడుకోవాలనుకుంటున్న బీజేపీ విధానాలను సీతారాం ఏచూరి ఆలోచనలతో నిలువరించాల్సిన అవసరం అందరిపైనా ఉన్నదన్నారు. అనారోగ్యంతో ఇటీవల మరణించిన సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణకు ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా రవీంద్రభారతిలో శనివారం సీఎం రేవంత్ పై వ్యాఖ్యలు చేశారు.

**దేశభవిష్యత్తుకే ప్రమాదకరంగా రాజ్యాంగ సవరణలు..**

జమిలి ఎన్నికల ముసుగులో దేశాన్ని కబళించాలనుకుంటున్న కీలకమైన, చారిత్రాత్మక సమయంలో సీతారాం ఏచూరి లేకపోవడం దేశానికే తీరని నష్టమని వ్యాఖ్యానించిన సీఎం రేవంత్... బీజేపీ ఆలోచనా విధానంపై నిప్పులు చెరిగారు. బీజేపీతో పాటు అలాంటి ఆలోచన కలిగిన పార్టీలు అధికారం కోసం అర్రులు చాస్తున్నాయని, అధికారాన్ని నిలబెట్టుకోడానికి తీసుకొస్తున్న రాజ్యాంగ సవరణలు దేశ భవిష్యత్తుకే ప్రమాదకరంగా మారుతున్నాయన్నారు. జమిలి పేరుతో రాజ్యాంగ సవరణలు చేయడం పరిపాలనాపరమైన అంశానికి సంబంధించిన విషయం కాదన్నారు. రాష్ట్రాల కలయికే దేశం అని రాజ్యాంగం స్పష్టంగా నిర్వచించినా సహకార సమాఖ్య (ఫెడరల్ స్పిరిట్) స్ఫూర్తిని తుంగలో తొక్కి జమిలి ఎన్నికల ముసుగులో రాజకీయ ఆధిపత్యాన్ని చాటుకోవాలని బీజేపీ భావిస్తున్నదన్నారు. దీన్ని ఇప్పటికే చాలా పార్టీలు వ్యతిరేకించాయని, ఇలాంటి సమయంలో సీతారాం ఏచూరి లేని లోటు కేవలం సీపీఎంకు మాత్రమే కాక దేశానికే తీరని లోటు అని అన్నారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించాల్సిన సమయంలో ఆయన లేకపోవడం పేదలకు నష్టమన్నారు.



**జాతీయ రాజకీయాలకు దిక్సూచిగా ఏచూరి...**

"దశాబ్దాలపాటు పేదల సమస్యలపై సీతారాం ఏచూరి కృషి చేశారు. సీతారాం ఏచూరితో మాట్లాడుతుంటే జైపాల్‌రెడ్డితో మాట్లాడుతున్నట్లు అనిపించింది. జీవితకాలం నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడే ఉండి వ్యక్తులు అరుదు. రాహుల్‌గాంధీతో సీతారాం ఏచూరికి చాలా మంచి సంబంధాలు ఉన్నాయి. కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు కలిసి యూపీఏ-1, 2 ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. యూపీఏ-1, 2 హయాంలో పేదలకు అనుకూలమైన పథకాలు తెచ్చారు. పేదలకు అనుకూలమైన పథకాలు తీసుకురావడంలో ఏచూరి కృషి చేశారు. ప్రతిపక్ష నేత రాహుల్‌పై కేంద్రమంత్రి బిట్టూ అసభ్యంగా మాట్లాడారు. కేంద్రమంత్రి బిట్టూ చేసిన వ్యాఖ్యలను ప్రధాని మోదీ ఖండించలేదు. భాష, ప్రాంతం, మతాల మధ్య బీజేపీ చిచ్చుపెట్టి అధికారంలో ఉండాలని చూస్తోందన్నారు. దేశ రాజకీయాల్లో ఒక దిక్సూచిలాగా వ్యవహరించిన సీతారాం ఏచూరి ముద్రలు యునైటెడ్ ఫ్రంట్ నుంచి తాజాగా 'ఇండియా' టీమ్ వరకు ఉన్నాయని గుర్తుచేసిన సీఎం రేవంత్... సమయస్ఫూర్తితో వ్యవహరించారన్నారు. కేరళలో కాంగ్రెస్ వర్సెస్ సీపీఎం పాలిటిక్స్ ఉన్నా జాతీయ స్థాయిలో మాత్రం కాంగ్రెస్ నే జతకట్టేలా విధాన నిర్ణయం తీసుకున్నారని గుర్తుచేశారు. బీజేపీని నిలువరించడానికి దేశ రాజకీయాల్లో కీలక భూమిక పోషించిన సీతారాం ఏచూరి ఇప్పుడు జమిలి ఎన్నికల్లాంటి విధాన నిర్ణయాల సమయంలో మన మధ్య లేకపోవడం నేషనల్ పాలిటిక్స్ కే లోటు అని అన్నారు. సిద్ధాంతం కోసం పరితపించిన సీతారాం ఏచూరి విద్యార్థి దశలో ఎస్ఎఫ్ఐ మొదలు తాజాగా సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు ఒకే పార్టీలో కొనసాగారని, ఆలోచన మాత్రమే కాక ఆచరణ ద్వారానూ చివరి శ్వాస వరకూ జీవించారని అన్నారు. ఒకే సిద్ధాంతంతో ఉండే అరుదైన నేతలలు కొద్దిమందే ఉంటారని, సీతారాం ఏచూరి లాంటివారిని భూతద్దం పెట్టి వెదికినా కనిపించడం కష్టమేనని అన్నారు. బతికున్నంతకాలం నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడిన కొద్దిమందిలో ఏచూరిఒకరని గుర్తుచేశారు.

### ఏచూరితో మాట్లాడితే జైపాల్‌రెడ్డితో మాట్లాడినట్లుగా..

పీసీసీ చీఫ్ గా బాధ్యతలు తీసుకున్న తర్వాత తాను కొన్నిసార్లు సీతారాం ఏచూరిని కలిశానని, ఆయనతో మాట్లాడుతున్నప్పుడు సీనియర్ రాజకీయ నాయకుడు జైపాల్‌రెడ్డితో మాట్లాడినట్లుగానే ఉన్నదని గుర్తుచేసుకున్నారు. సిద్ధాంతపరంగా, ఆలోచనా విధానంలో ఆయనకు సమకాలికులనే భావన కలిగిందన్నారు. యూపీఏ 1, 2 హయాంలో పేద ప్రజల గొంతుకగా వ్యవహరించిన సీతారాం ఏచూరి రైట్ టు ఎడ్యుకేషన్, రైట్ టు ఇన్ఫర్మేషన్, గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఆహార భద్రత తదితర పలు కీలక స్కీమ్లకు అంకురార్పణ చేయడంలో కీలక భూమిక పోషించారని గుర్తుచేశారు. గాంధీ కుటుంబంతో సన్నిహిత. సంబంధాలున్న సీతారాం ఏచూరిని రాహుల్గాంధీ ఒక ఫిలాసఫర్గా, గైడ్గా, ఫ్రెండ్గా, సిద్ధాంతకర్తగా భావించారని పేర్కొన్నారు. సీతారాం ఏచూరి చనిపోయే సమయానికి రాహుల్గాంధీ అమెరికాలో ఉన్నారని, ఈ విషయాన్ని స్వయంగా ఆయనే చెప్పారని సీఎం రేవంత్ గుర్తుచేశారు. సీతారాం ఏచూరి భౌతికంగా ఇప్పుడు మన మధ్య లేకపోయినా ఆయన ఆలోచన, బీజేపీకి వ్యతిరేకంగా చేసిన పోరాటం, ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టడానికి పడిన తపనను నిత్యం స్మరించుకోవాలని కోరారు.

# నేటి నుంచే మూసీ ప్రక్షాళన షురూ!

(మొదటి పేజీ తరువాయి)
ప్రభుత్వం సిద్ధమైంది.మొదటి విడతగా నది గర్భంలోని ఆక్రమణలను తొలగించనున్నారు. వీటిని తొలగించేందుకు హైడ్రాకు బాధ్యతలు అప్పగించారు. సుమారు 12 వేల ఆక్రమణలున్నట్లు గుర్తించిన ప్రభుత్వం, 55 కిలో మీటర్ల మేర మూసీ నదిని అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించింది. శనివారం ఉదయం మలక్‌పేట నియోజకవర్గంలోని పిల్లి గుడిసెల లోని డబుల్ బెడ్‌రూం ఇళ్లను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. మూసీ పరివాహక ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ మూసీ సుందరీకరణపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారని ఆయన తెలిపారు.

**పెండింగ్ నిర్మాణాలపై ఆరా..**

మూసీ ప్రాంతాన్ని పర్యాటక , పారిశ్రామిక, ఉపాధి అవకాశాలు పెంచే విధంగా అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి పొన్నం తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని కొత్త ఇన్నోవేటెడ్ కార్యక్రమంగా తీసుకుని



ముందుకు వెళ్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళన, పునః నిర్మాణాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు. డబుల్ బెడ్‌రూం ఇంటి నిర్మాణాలు ఇంకా ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయనే విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చంచల్‌గూడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవనాన్ని పరిశీలించారు. భవనం పూర్తయినప్పటికీ ఇంకా వసతి సౌకర్యాలు కల్పించలేదని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి ఈ క్రమంలో విద్యార్థులతోనూ మాట్లాడుతూ సౌకర్యాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి , మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్ ,జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

**మంత్రికి చేదు అనుభవం..**

మరోవైపు మలక్‌పేట్ నియోజకవర్గంలోని పిల్లి గుడిసెలు ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్లను సందర్శిస్తున్న సమయం లో మంత్రి పొన్నం ప్రభాకర్‌కి చేదు అనుభవం ఎదురయ్యింది. డబుల్ బెడ్ రూమ్‌ఇళ్లు రాని స్థానికులు మంత్రి పొన్నం ప్రభాకర్ వద్ద ఆవేదన వ్యక్తంచేశారు. తమకు ఇళ్లను కేటాయించి న్యాయం చేయ్యాలంటూ డిమాండ్ చేశారు. తమ సమస్యలను విన్నవించినప్పటికీ మంత్రి పట్టించుకోకుండా వెళ్లారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# బోనస్‌ను కూడా బోగస్ చేశారు

(మొదటి పేజీ తరువాయి)
చెప్పారని విమర్శించారు. సింగరేణి సంస్థ గడించిన లాభాల ఆధారంగా కార్మికులకు ఇచ్చే బోనస్‌ను కూడా బోగస్ చేశారని మండిపడ్డారు.సింగరేణి లాభాల వాటాలో 50 శాతం కోత విధిస్తూ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని బీఆర్ఎస్ పార్టీ పక్షాన హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. ఎంతో శ్రమించి సంస్థకు డబుల్ ప్రాఫిట్ చూపించినందుకు డబుల్ వాటా వస్తుందన్న కార్మికుల ఆశలను అడియాశలు చేసిందని విమర్శించారు. 2022-23 గత ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాలు రూ.2222 కోట్లు అయితే దీనిలో 32 శాతం అనగా దాదాపు రూ.710 కోట్ల రూపాయలు కార్మికులకు అందించామని గుర్తుచేశారు. 2023-24కు వచ్చిన లాభాలు రూ.4701 కోట్ల రూపాయలు కాగా ప్రభుత్వం చెప్పిన విధంగా 33 శాతం లాభాలు పంచితే మొత్తంగా దాదాపు రూ.1550 కోట్ల రూపాయలు కార్మికులకు రావాల్సి ఉందని తెలిపారు. కానీ కార్మికులకు ప్రకటించింది కేవలం రూ.796 కోట్లు. అంటే ఇది 16.9 శాతం మాత్రమేనని.. కార్మికులకు హక్కుగా రావాల్సిన మిగతా వాటా 754 కోట్లు ఏమయ్యాయని ప్రశ్నించారు.

లాభాలేమో రూ.4,701 కోట్లు చూపించి, కేవలం రూ.2,412 కోట్లలో 33 శాతం బోనస్‌ను ప్రకటించడం ఏమిటని హరీశ్‌రావు ప్రశ్నించారు. మిగతా రూ.2,289 కోట్లకు బోనస్‌ను ఎగ్గొట్టడం ఏమిటని నిలదీశారు. ఆల్‌టైం రికార్డు ఉత్పత్తిని సాధించినా గతం కంటే ఒక్కో కార్మికుడికి అదనంగా ఇచ్చేది రూ.20 వేలేనా? కార్మికులు చేసిన కష్టానికి, ఫలితం ఇవ్వకపోవడం దారుణమని మండిపడ్డారు. కేసీఆర్ మార్గనిర్దేశనంలో తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి సింగరేణి సంస్థ లాభాల్లో దూసుకుపోయిందని హరీశ్‌రావు గుర్తుచేశారు. నష్టాల్లో ఉన్న సింగరేణి సంస్థను లాభాల బాటలో పట్టించారని తెలిపారు. కార్మికుల కష్టానికి గుర్తింపుగా ఆర్జించిన నికర లాభాల నుంచి కార్మికులకు ప్రతి ఏడాది వాటాను పెంచుతూ వచ్చారని పేర్కొన్నారు. సమైక్య రాష్ట్రంలో 2008-09 నుంచి 2010-11 వరకు సింగరేణి లాభాల్లో కార్మికులకు ఇచ్చిన వాటా కేవలం 16 శాతమే అని తెలిపారు. స్వరాష్ట్ర సాధన కోసం ఉద్యమం వెంట నడిచిన సింగరేణి కార్మికుల కష్టాలను దృష్టిలో పెట్టుకుని సీఎం కేసీఆర్ ఎంతో ఉదారతతో వ్యవహరించారని హరీశ్‌రావు పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడిన తొలి సంవత్సరం (2014-15)లోనే సింగరేణి లాభాల నుంచి కార్మికులకు 21 శాతం వాటాను ప్రకటించారని గుర్తుచేశారు. 2022-23లో కార్మికులకు సంస్థ లాభాల్లో ఏకంగా 32 శాతం వాటాను ప్రకటించి కార్మికుల కష్టానికి గుర్తింపు, గౌరవం ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అందరికీ వెలుగు అందించే కార్మికుల జీవితాల్లో చీకటి నింపే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. సమైక్య రాష్ట్రంలో కార్మికులకు జరిగిన అన్యాయం కంటే తీవ్ర అన్యాయం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదని విమర్శించారు. ఘనంగా చెప్పుకున్న కాంట్రాక్ట్ కార్మికులకు వాటా విషయంలోనూ ఇదే పరిస్థితి నెలకొందని అన్నారు. ఉద్యోగుల సంఖ్యను కుదించి 5 వేల బోనస్ కొందరికే పరిమితం చేయడం మరో మోసమని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి ఏటా కార్మికులకు చెల్లించినట్లుగానే లాభాల్లో వాటా చెల్లించాలని, మొత్తం 4701 కోట్లలో 33% బోనస్‌గా ప్రకటించాలని బీఆర్ఎస్ పక్షాన ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర ప్రగతిలో ఎంతో కీలకంగా ఉన్న సింగరేణి కార్మికులకు అన్యాయం జరిగితే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

# కేజ్రీవాల్‌ను మళ్లీ సీఎం చేద్దాం

(మొదటి పేజీ తరువాయి)
అంగీకరించడంతో.. తాజాగా ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఆమెతో పాటు తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన ముకేశ్ అహ్లావత్, గోపాల్ రాయ్, ఇమ్రాన్ హుస్సేన్, కైలాశ్ గహ్లోత్, సౌరభ్ భరద్వాజ్ కేబినెట్ మంత్రులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి ముందు వారంతా కేజీవాల్‌ను కలిశారు. దిల్లీ ప్రజలు తనకు నిజాయతీపరుడని సర్టిఫికెట్ ఇచ్చే వరకు ఆ పదవిని చేపట్టబోనని ప్రతినబూనిన కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేయడంతో.. ప్రస్తుతం కార్యక్రమం నిరాడంబరంగా జరిగింది. షీలా దీక్షిత్, సుష్మా స్వరాజ్ తర్వాత దిల్లీ సీఎం పదవి చేపట్టిన మూడో మహిళగా ఘనత సాధించిన ఆతిశీ.. అతి పిన్న వయస్కురాలైన ముఖ్యమంత్రి కావడం మరో విశేషం. దిల్లీలో పుట్టి పెరిగిన ఆతిశీ మార్లేనా సింగ్ ఉన్నత విద్యావంతుల కుటుంబం. 2013లో రాజకీయాల్లోకి ప్రవేశించిన ఆమె.. అంచెలంచెలుగా ఎదిగారు. మనీష్ సిసోదియా విద్యాశాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఆయనకు ప్రధాన సలహాదారుగా వ్యవహరించి, దిల్లీ ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులు మార్చడంలో సఫలీకృతురాలయ్యారు. ఢిల్లీ మద్యం కేసులో కేజీవాల్ అరెస్టుకు వ్యతిరేకంగా నిరసనలు, ర్యాలీలు చేసిన ఆమె.. దిల్లీ నీటి సంక్షోభం, స్వాతి మాలివాల్ దాడి కేసుల్లోనూ తన గళాన్ని బలంగా వినిపించారు. ఢిల్లీ కేబినెట్లో ఏకైక మహిళామంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఇలా అడుగడుగునా తనదైన రాజకీయ చతురతను ప్రదర్శించిన ఆమె.. దశాబ్ద కాలంలోనే తిరుగులేని లీడర్గా ఎదిగారు.

**కేజ్రీవాల్‌ను మళ్లీ సీఎం చేద్దాం**

వచ్చే ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీని గెలిపించి అరవింద్ కేజ్రీవాల్‌ను మళ్లీ అధికారంలోకి తేవాలని సీఎం ఆతిశీ తన తొలి ప్రసంగంలో దిల్లీ ప్రజలకుపిలుపునిచ్చారు. కేజ్రీవాల్ తన మార్గ నిర్దేశకుడని ఆమె పేర్కొన్నారు. అరవింద్ కేజీవాల్ స్థానంలో సీఎంగా ప్రమాణ స్వీకారం చేయాల్సి రావడం అనేది తనకు ఉద్వేగభరిత అంశమనిఅతిషి పేర్కొన్నారు. ఢిల్లీ ప్రజల జీవితాలను మార్చిన ఘనత కేజీవాల్ కే దక్కుతుందని ఆమె కొనియాడారు. అరవింద్ కేజ్రవాల్ను మళ్లీ సీఎం చేయడం కోసం ఆప్ శ్రేణులంతా ఇక కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. నీతి, నిజాయితీకి తార్కాణంగా నిలుస్తూ సీఎం పదవికి కేజ్రీవాల్ రాజీనామా చేశారని అతిషి పేర్కొన్నారు. కాగా, వచ్చే సంవత్సరం ఫిబ్రవరిలో దిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

# లడ్డూ పవిత్రత కాపాడాం.. ఎక్స్ వేదికగా టీటీడీ వెల్లడి!

**విశ్వంభర, అమరావతి:** తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీవారి లడ్డూ ప్రసాదాల తయారీలో కల్తీ పదార్థాలు వాడారని విమర్శలు వస్తున్నాయి. దీంతో శ్రీవారి లడ్డూ అపవిత్రంపై వస్తున్న సందేహాలను టీటీడీ నివృత్తి చేసింది. ఈ మేరకు ఎక్స్ (మాజీ ట్విట్టర్) ఖాతా ద్వారా రియాక్టయింది. శ్రీవారి లడ్డూ ప్రసాదాల్లో పవిత్రతను పునరుద్ధరించామని తెలిపింది. గతంలో వాడిన నెయ్యి, ఇప్పుడు ఉపయోగించిన నెయ్యి వివరాలతో కూడిన నివేదికను వెల్లడించింది. నెయ్యిలో కల్తీ ఉందని పేర్కొంటూ నిర్ధారించిన ల్యాబ్ నివేదిక.. దాని పక్కనే నందిని నెయ్యి ల్యాబ్ నివేదికను టీటీడీ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. తద్వారా లడ్డూ ప్రసాదంలో నాణ్యతపై శ్రీవారి భక్తుల్లో ఉన్న అపోహలను తొలగించడానికి టీటీడీ ప్రయత్నించింది.

**టీటీడీ లడ్డూ తయారీలో కల్తీపై సీఎం చంద్రబాబుకు రిపోర్ట్ అందించిన ఈఓ..**

టీటీడీలో శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ పదార్థాల వాడారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై నివేదిక సమర్పించాలని టీటీడీ ఈఓ జే శ్యామలరావును ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ విషయమై సీఎం చంద్రబాబుకు టీటీడీ ఈఓ శ్యామలరావు శనివారం నివేదిక అందజేశారు. టీటీడీ అంశంపై అందుబాటులో ఉన్న మంత్రులు, అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్షించారు. టీటీడీ ఈఓ ఇచ్చిన ప్రాథమిక నివేదికపై ఈ సమావేశంలో చర్చించారని తెలుస్తున్నది.టీటీడీలో లడ్డూ తయారీలో కల్తీ పదార్థాల వాడకం విషయమై టీటీడీ అధికారులు ఆదివారం మరింత సమాచారాన్ని సీఎం చంద్రబాబుకు అందజేస్తారు. శ్రీవారి ఆలయ సంప్రోక్షణ విషయమై వచ్చిన సూచనలను కూడా ఈఓ జే శ్యామలరావు వివరించారు. ఈ విషయమై ఆగమ సలహాదారులు, అర్చకులతో నిర్వహించిన సమావేశంలో వచ్చిన సహాలను సీఎం చంద్రబాబుకు దృష్టికి ఈఓ శ్యామలరావు తెచ్చారు. మరిన్ని విస్తృత సంప్రదింపుల తర్వాతే శ్రీవారి ఆలయ సంప్రోక్షణ జరుపాలని, టీటీడీ పవిత్రతను పరిరక్షించేందుకు అన్ని చర్యలూ తీసుకోవాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు.

# జీవవైవిధ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత యువతదే..

(మొదటి పేజీ తరువాయి)
మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జాయెద్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఫర్ ది ఎన్విరాన్మెంట్ డిప్యూటీ చైర్మన్ డాక్టర్ హమ్గాన్ అలార్, ప్రపంచ బ్యాంకు దక్షిణాసియా ప్రతినిధి మార్టిన్ రైజర్, హరి క్రిష్ణా ఎక్స్పోర్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ సీఈఓ బ్రిజేష్ ధోలాకియా తదితరులు పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో యువత తరలివచ్చారు.ప్రపంచంలో శరవేగంగా సాగుతున్న అభివృద్ధి దృష్ట్యా ప్రతి ఒక్కరూ పరస్పరం ఎదుటి వారి మనోభావాలు దెబ్బతీయకుండా శాంతియుతంగా ముందుకు సాగాలని మంత్రి సూచించారు. ప్రపంచంలో యుద్ధాలు, ఘర్షణ వాతావరణం పెరుగుతున్న క్రమంలో ప్రేమ, కరుణ, ఆధ్యాత్మిక చింతన మానవాళికి దశ దిశ చూపుతుందన్నారు. శ్రీరామచంద్ర మిషన్, హార్ట్ఫుల్నెస్ సంస్థ ఆధ్వర్యంలో కన్హా శాంతి వనం అద్భుతంగా పని చేస్తుందని, ప్రభుత్వం తరపున అవసరమైన మద్దతు ఇస్తామని భరోసానిచ్చారు.

## తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరు

# యధాతదంగా కొనసాగించాలి




### ఆర్యవైశ్య సంఘాలు డిమాండ్

**విశ్వంభర, నాంపల్లి :** నాంపల్లిలోని తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరు కొనసాగించాలని తెలంగాణ ఆర్యవైశ్య సంఘాలు డిమాండ్ చేశాయి. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో అవొపా, ఆర్య వైశ్య సంఘాలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అవోపా అధ్యక్షులు మలిపెద్ది శంకర్, వైశ్య వికాస వేదిక అధ్యక్షులు కాచం సత్యనారాయణ, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్, ఏసిఎఫ్ అధ్యక్షులు ప్రేమ్ గాంధీ, పొట్టి శ్రీరాములు మనవరాళ్లు రేవతి, దేవిక ,ఆర్య వైశ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఆర్యవైశ్య కార్పొరేషన్ కోసం తామందరం పోరాటం చేశామని అయితే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం రేవంత్ రెడ్డి ఆర్యవైశ్య కార్పొరేషన్ను ఏర్పాటు చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని అలాగే సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అయితే గత కొద్ది రోజుల క్రితం నాంపల్లిలోని తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరును పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని తామందరం వ్యతిరేకిస్తున్నామన్నారు. తెలుగు మాట్లాడే వారందరూ ఒకే రాష్ట్రంలో ఉండాలని భాషా ప్రయత్న రాష్ట్రం కోసం తన జీవితాన్ని అంకితం చేసినటువంటి గొప్ప మహానుభావుడు పొట్టి శ్రీరాములు అని పేర్కొన్నారు. అలాంటి మహానుభావుడి పేరు తీసేసి వేరే వారి పేరు పెట్టడం ఎంతవరకు సమంజసం అని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం రెండు తెలుగు రాష్ట్రాల ఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బతీసింది అని పేర్కొన్నారు. అయితే సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టడానికి తాము వ్యతిరేకం కాదని కానీ స్వాతంత్ర సమర యోధుడు తన జీవితాన్ని తెలుగు భాష కోసం అంకితం చేసినటువంటి వ్యక్తి పేరును తీసేయడం బాధాకరం అన్నారు. సురవరం ప్రతాప్ రెడ్డి ఒక గొప్ప వ్యక్తి అని, అలాంటి వ్యక్తి పేరు రాష్ట్రంలో అతిపెద్ద స్కిల్ యూనివర్సిటీ నెలకొల్పుతున్న నేపథ్యంలో అటువంటి వాటికి వారి పేరు పెడితే బాగుంటుందని కానీ ఇదివరకే ఉన్న పొట్టి శ్రీరాములు పేరు మార్చి కొత్త వారి పేరు పెట్టడం వల్ల ఆర్యవైశ్యుల మనోభావాలు దెబ్బతింటాయని పేర్కొన్నరూ. అయితే పొట్టి శ్రీరాములు పేరు మార్చడం కేవలం ఆర్యవైశ్యులే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాలు ప్రజలందరూ కూడా స్పందించాలి అని పేర్కొన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ఆర్య వైశ్యుల మనోభావాలను గౌరవించి తెలుగు యూనివర్సిటీ కి పొట్టి శ్రీరాములు పేరును యధాతదంగా కొనసాగించాలని కోరారు. లేదంటే తమ కార్యచరణ ప్రకటిస్తామని తెలిపారు.

# తెలంగాణ క్రీడాభివృద్ధికి సహకరించాలి

**కేంద్ర మంత్రి మాండ్వియాకు**
**స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి విజ్ఞప్తి**

**విశ్వంభర, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేన రెడ్డి కేంద్ర యువజన క్రీడల శాఖ మంత్రిమన్ సుఖ్ మాండ్వియా కోరారు. నిన్న హైదరాబాద్ పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రికి వినతి పత్రం సమర్పించారు. నైపుణ్యాల నేల తెలంగాణకు ఘనమైన క్రీడా చరిత్ర ఉందని ప్రతిష్టాత్మక ఒలంపిక్స్ తో పాటు జాతీయ అంతర్జాతీయ ఛాంపియన్ షిప్ లలో రాణించిన అనేకమంది క్రీడాకారులను తెలంగాణ ఉత్పత్తి చేసిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రామాణిక స్విమ్మింగ్ పూల్స్ బహుళర్ధసార్థక ఇండోర్ స్టేడియంలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ షూటింగ్ రెయిన్ హాకీటర్ సైక్లింగ్ వేలోడ్రం, టెన్నిస్ కాంప్లెక్స్, ఫుట్ బాల్ మైదానాలు స్కేటింగ్ ట్రాక్స్, వాటర్ స్పోర్ట్స్ క్రీడా సౌకర్యాలు కలిగిన గచ్చిబౌలి స్పోర్ట్స్ కాంప్లెక్స్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం,ఎల్ బి స్టేడియం కే వి బి ఆర్ ఇండోర్ స్టేడియం, జింఖానా గ్రౌండ్స్ తోపాటు హైదరాబాద్ నగరం అంతర్జాతీయ స్థాయిలో పోటీల నిర్వహణకు అత్యంత సౌకర్యంగా ఉంటుందని భవిష్యత్తులో జరిగే ఒలంపిక్స్ ఆసియా క్రీడలు కామన్వెల్త్ క్రీడలు తోపాటు వివిధ ప్రపంచ ఛాంపియన్ షిప్ , ఖేలో ఇండియా యూత్ గేమ్స్ మరియు ఆసియా నిర్వహించడానికి తెలంగాణకు అవకాశం ఇవ్వాల్సిందిగా ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో యువ క్రీడా ప్రతిభను ప్రోత్సహించడానికి స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోందని ఇందు కొరకు కేంద్ర ఆర్థిక సాయం అందించాలని ఆ లేఖలో అభ్యర్థించారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో క్రీడా సౌకర్యాల అభివృద్ధికి మల్లికా సదుపాయాల మెరుగుదల కొరకు ఖేలో ఇండియా పథకం కింద నిధులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని స్పోర్ట్స్ హబ్ గా మార్చాలని ఆకాంక్షిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతు తెలపాలని కోరారు.






# సామాజిక తెలంగాణ సాధనే
# బాపూజీకి మనమిచ్చే ఘన నివాళి..

**విశ్వంభర, అంబర్‌పేట్ :** కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన వివిధ పార్టీల ప్రముఖులు, ఉద్యమకారులు, బాపూజీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన బాపూజీ ఆశయాలకు విరుద్ధంగా కొనసాగుతుందని పలువురు విచారం వ్యక్తం చేశారు. మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోసిన నిఖార్సయిన తెలంగాణ వాది, స్వాతంత్ర్య సమరయోధులు, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి వర్ధంతి సందర్భంగా రాజ్యసభ సభలు ఆర్ కృష్ణయ్య, జాతీయ బీసీ సంక్షేమ సంఘం, జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీ ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ.. సబ్బండ వర్గాలు సౌఖ్యంగా జీవించడానికి తన స్వగృహమైన జలదృశ్యాన్ని తెరాస పార్టీ ఆవిర్భావానికి అంకితమివ్వడం బాపూజీ దార్శనికతను, ధైర్యాన్ని ప్రతిభింభిస్తున్నదని కానీ నేడు తెలంగాణ ఆవిర్భావం తరువాత సామాజిక పరిస్థితులు అందుకు భిన్నంగా కొనసాగుతున్నాయని మహనీయుల త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణలో బడుగు బలహీన వర్గాలు తీవ్రంగా అణచివేయబడుతున్నాయని పేర్కొన్నారు . నియామకాలు లేక తెలంగాణ యువత అల్లాడుతూ మద్యపానానికి, మత్తు పదార్థాలకు బానిసలవుతుంటే అగ్ర వర్ణాల కుటుంబాలకు మాత్రం నిండుకుండలా కొలువులు అందుతున్నాయన్నారు. ఇటువంటి తరుణంలో తెలంగాణ పౌరసమాజం కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని బహుజన రాజ్యాధికారం కోసం ఉద్యమించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. గుజ్జ సత్యం మాట్లాడుతూ.. విద్య వైద్యం సామాజిక ఆర్థిక రాజకీయ అవకాశాలు ప్రజలందరికీ సమాన నిష్పత్తిలో లభించినప్పుడే సంపూర్ణ తెలంగాణ సాకారమవుతుందన్న బాపూజీ అంతరంగాన్ని ప్రభుత్వం గుర్తించుకోవాలన్నారు. కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజకృష్ణ జేఏసీ చైర్మన్ నీలం వెంకటేష్, విద్యార్థి నాయకుడు రామకృష్ణ, గొల్లపల్లి అంజి, సతీష్, మురళి, కృష్ణ, సురేష్, పండరినాథ్, శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చౌటుపల్లి సురేష్, సూర్యనారాయణ, జానయ్య, ఎల్లయ్య, పద్మశాలీలు పాల్గొన్నారు.



# దేవదేవుడి లడ్డు ప్రసాదం కల్తీ మాటలకందని మహాపాపం

- హై కోర్ట్ సిట్టింగ్ జడ్జీ చేత న్యాయ విచారణ చేపట్టాలి
- దోషులను కఠినంగా శిక్షించాలి
- వీహెచ్‌పీ ప్రచార ప్రసార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి

**విశ్వంభర, హైదరాబాద్ :** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు.. సమస్త హైందవ లోకం పూజలు అందుకునే దేవదేవుడు శ్రీ ఏడుకొండల వెంకటేశ్వరుడికి ఘోరమైన అపచారం చేశారు అని విశ్వహిందూ పరిషత్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. లడ్డూ వ్యవహారంపై ప్రచార ప్రసార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి మాట్లాడారు. అమృతంతో సమానంగా భావించే స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేయడం మాటలకందని పాపం అని ఆవేదన వ్యక్తం చేసింది. స్వచ్ఛమైన ఆవు నెయ్యితో తయారు చేయాల్సిన తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదాన్ని ఘోరమైన రీతిలో తయారు తయారుచేసి భక్తులకు అందించారని గత పాలకమండలి పై విశ్వహిందూ పరిషత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నెయ్యికి బదులు పంది మాంసం, చేపలతో తయారుచేసిన నూనె, గొ1డ్డు మాంసం, కొవ్వు ఇతర చెట్ల బెరడుతో ప్రసాదాన్ని తయారుచేసి దేవదేవుడికి నైవేద్యంగా అందించారని ఆందోళన చెందింది. శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విశ్వహిందూ పరిషత్ తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రముఖులు విశ్వహిందూ పత్రిక ఎడిటర్ ప్రొఫెసర్ శ్రీ కసిరెడ్డి వెంకటరెడ్డి గారు, విశ్వహిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి శ్రీ డా రావినూతల శశిధర్ గారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి తనికెళ్ళ సత్య రవికుమార్ గారు, తెలంగాణ ఉపాధ్యక్షులు శ్రీమతి డా" సునీత రామ్మోహన్ రెడ్డి గారు, డాక్టర్ రామ్ సింగ్ గారు , ప్రచార ప్రసార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి గారు మాట్లాడారు. "తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారి ప్రసాదమైన లడ్డూల తయారీకి చేప, పంది వగైరా జంతువుల కొవ్వు, ఇతర నూనెలతో కల్తీ చేసిన ఆవు నూనె ఉపయోగిచడింది" అని ఆహార పదార్థాల పరిశోధన శాలల నివేదికల ద్వారా నిర్ధారణ అయిన సమాచారం యావత్తు హిందూ సమాజానికి దిగ్భ్రాంతిని కలిగించిందని ఆందోళన చెందారు.

పవిత్ర దేవాలయాల ప్రసాదాల తయారీ విషయంలో ఇంతటి హేయమైన చర్యలను విశ్వ హిందూ పరిషత్ తీవ్రంగా ఖండిస్తోందనీ, తీవ్రంగా నిందిస్తోందనీ చెప్పారు.హిందువుల మనోభావాలను దెబ్బదీసిన ఈ నీచమైన పాపానికి ఒడిగట్టిన దైవ ద్రోహులు, హిందూ సమాజ ద్రోహులు, కుట్రదారులు ఎవరో వెలికి తీయటానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తక్షణమే న్యాయ విచారణ జరిపించి, దోషులను కఠినంగా శిక్షించాలని విశ్వ హిందూ పరిషత్ నేతలు డిమాండ్ చేశారు. హిందూ దేవాలయాల నిర్వహణ విషయంలో జరుగుతున్న ఇలాంటి అనేక అవకతవకలు, అన్యాయాలు, అవినీతులు, అధార్మిక కార్యకలాపాలు, అన్యాయాలను అరికట్టటానికి దేశ వ్యాప్తంగా దేవాదాయశాఖ పరిధినుండి హిందూ దేవాలయాలనన్నింటిని తప్పించాలని.. వాటిని హిందూ సమాజానికి అప్పగించే విధంగా కేంద్ర ప్రభుత్వం తక్షణమే పటిష్టమైన చట్టాన్ని తీసుకురావాలని తాము గట్టిగా డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు.

ఈ విషయమై ఇలాంటి చట్టం కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ అభిప్రాయాన్ని వీహెచ్‌పీ స్వాగతిస్తూ.. సంపూర్ణంగా సమర్థిస్తోందినీ నేతలు చెప్పారు.మొత్తంగా చూసినట్లయితే కొండపైకి హిందువులు రాకుండా చేసే ఒక కుట్ర కొనసాగుతోందని, భక్తుల మనోభావాలను గాయపరిచిన ఎంతటి పెద్దవారినైనా శిక్షించడంలో ఉపేక్షించవద్దని డిమాండ్ చేశారు. విషయంలో ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా ఉన్నటువంటి హిందూ సమాజం స్పందించిందని, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాతోపాటు, అన్ని రాజకీయ పార్టీల నేతలు స్పందించి జరిగిన దుర్మార్గపు చర్యలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం హర్షినియమన్నారు. ల్యాబ్ లో వచ్చిన రిపోర్టు ఆధారంగా అక్రమాలకు, ఘోరానికి పాల్పడిన దుర్మార్గులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని విశ్వహిందూ పరిషత్ సవినయంగా కోరింది.ప్రపంచవ్యాప్తంగా ఉన్న 200 కోట్ల హిందువులకు ఆరాధ్య దైవం వెంకటేశ్వర స్వామి అని, తిరుమల కొండను అప్రతిష్టపాలు చేసి, అపవిత్రం చేసిన దోషులు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాజకీయ వాదోపవాదాలు పక్కన పెట్టి ఆధారాలతో సహా తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.







# బహుముఖ ప్రజ్ఞాశీలురు.. కరీంనగర్ బ్రదర్స్

## ఆదర్శం..మాడిశెట్టి గోపాల్, అనంతాచార్యల ప్రస్థానం..నేడు కరీంనగర్‌లో సన్మానం

“ వారు కలిసి చదువుకున్నారు. కలిసి అభిరుచిని పంచుకున్నారు. కలిసి కవిత్వం రాశారు. కలిసి వ్యాఖ్యానం చేశారు. కలిసి నటించారు. కలిసి సాగుతున్నారు. అన్ని రంగాల్లో తమదైన ముద్రవేసి ప్రత్యేకత చాటుకుంటున్నారు.నిత్య సాహిత్య చైతన్యంతో అలరారే కరీంనగర్ గడ్డపై అన్నింటా తామై అలరిస్తున్నారు. కరీంనగర్ బ్రదర్స్‌గా, మాటల మాంత్రికులుగా అరుదైన గుర్తింపు పొందారు. స్నేహానికి అసలు సిసలు చిరునామాగా నిలుస్తున్నారు. వారే మాడిశెట్టి గోపాల్, కే ఎస్ అనంతాచార్యలు. ఖండాంతరాల్లో ఖ్యాతి పొందిన వారు ఆగస్టు 31న ఒకే సారి ఉద్యోగ విరమణ చేశారు. నాలుగు దశాబ్దాలకు పైగా మేము అంటూ సాగుతున్న ఆ మిత్రులు ఇప్పుడు 'మేము' పేరుతో కవితా సంకలనం వెలువరిస్తున్నారు. ఆదివారం ఈ పుస్తకావిష్కరణ జరగనుంది. ఇదే సందర్భంగా వారి డిగ్రీ మిత్రులు, సాహితీ మిత్రులు, కృతి స్వీకర్త, పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ మిత్రులు గోపాల్, అనంతాచార్యలను ఘనంగా సన్మానించనున్నారు. కాళోజి, సినారె లాంటి దిగ్గజ కవులు, ముఖ్యమంత్రులు, అంతర్జాతీయంగా వివిధ రంగాల్లో ప్రముఖులు పాల్గొన్న ప్రముఖుల వేదికలపై వ్యాఖ్యానం చేసి అలరించిన గోపాల్, అనంతాచార్యల పేర్లు సమకాలీన సాహిత్య ప్రపంచంలో అందరికీ సుపరిచితమే. ఎంతో మంది దిగ్గజ సాహితీ వేత్తల మనసులు చూరగొన్నారు.

మానవ సంబంధాలు దాదాపు కనుమరుగైపోయి గుండె బరువెక్కుతున్నకాలంలో , ఆర్తికి, బాధకు మనుషుల మనసులు కనీసం కూడా చలించక ఆర్థిక సంబంధాలకు పెద్దపీట వేస్తున్న తరుణంలో ఈ ఇద్దరి తడి స్నేహం మన హృదయాన్ని ఆర్ద్రం చేస్తుందంటారు ప్రముఖ కవి, బహుభాషావేత్త, కాళోజీ పురస్కార గ్రహీత నలిమెల భాస్కర్. ఈ ఇద్దరూ గొప్ప మిత్రులే కాదు.. గొప్ప వ్యాఖ్యాతలని ఆయన కొనియాడారు. 'సమావేశాల్లో సమయస్ఫూర్తితో సాహితీ వ్యాఖ్యాతగా రాణించాలంటే విస్తృత అధ్యయనం కావాలి. చక్కటి వాక్శుద్ధి అవసరం. చమత్కార భరిత సంభాషణం లేనిది సాహిత్యంలో గంభీరత గురించి వివరించలేరు చాలా మంది వ్యాఖ్యాతలు అయా కవులు, రచయితల రచనల్ని పైపైనే చదివి వ్యాఖ్యానిస్తుంటారు. కానీ వీరిద్దరు లోతైన ఎరుక కల్గిన మిత్రులు. సాహిత్యంలోని అన్ని ప్రక్రియల మీద చాలా వరకు సాధికారత కల్గిన వ్యాఖ్యాన శిరోమణులు వారు' అని నలిమెల వారు ప్రశంసించారు అంటేనే వ్యాఖ్యానంలో వారెంత నిపుణులో అర్థం చేసుకోవచ్చు. ఎక్కడైనా సభలో చప్పట్లు..మరోమారు చప్పట్లు..స్వాగతం చెప్తూ చప్పట్లు...అభినందనలు చెపుతూ చప్పట్లు... ఇలా చప్పట్ల వర్షం కురుస్తూ ఉంటే అక్కడ కరీంనగర్ బ్రదర్స్‌లో ఎవరో ఒకరు ఉన్నట్లే అని ప్రఖ్యాత కవి, సాహితీ రత్న, అవధాని గంద్ర లక్ష్మణరావు ఒక్క వాక్యంలో వారి వ్యాఖ్యాన విశిష్టతను వివరించారు. స్నేహం ఒక తీయనైన బాధ్యత. అది అవకాశం అసలే కాదు..అని ఖలీల్ జీబ్రా అన్నట్లు ఆ బాధ్యతతో ఈ ఇద్దరు మిత్రులు తమ యవ్వన కాలం నుంచీ స్నేహాన్ని కొనసాగిస్తున్నారు. వ్యాఖ్యానం,




సంస్థలు, సభా నిర్వహణతో పాటు కవిత్వాన్ని ఆస్వాదిస్తూ ముందుకు సాగుతున్నారని కవి, రచయిత,కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత వారాల ఆనంద్ అన్నారు. ఇద్దరు మిత్రులూ సాంస్కృతిక వేదికలపై, సాహిత్య సభల్లో పోటాపోటీగా సాగుతున్నారంటూనే బహు కార్యక్రమాల్లో ప్రాధాన్యతలు ఎంచుకొంచి, సవరించుకుని ముందుకు సాగాలని సూచించారంటే గోపాల్, అనంతాచార్యల వ్యాఖ్యాన ఉద్ధృతి అర్థం చేసుకోవచ్చు. అనంతమైన ఖ్యాతితో ఆబాల గోపాలమంత ఆత్మీయంగా కరీంనగర్ బ్రదర్స్‌గా పిలుచుకునే సోపతిగాళ్లు నిజమైన స్నేహానికి ప్రాణం పోస్తున్న ఒక గూటి పక్షులు..!
అవును వారు ఒకే గూటి పక్షులు..!!
అంటూ పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ జీవీ శ్యాంప్రసాద్ లాల్ వారి స్నేహాన్ని కవితాత్మకంగా వర్ణించారు. స్నేహం, వ్యాఖ్యానం, కవిత్వం...ఇలా అనేక రంగాల్లో ఆదర్శంగా నిలుస్తున్న మాడిశెట్టి గోపాల్, అనంతాచార్యల గురించి సంక్షిప్త పరిచయం ఇది.

**(మాడిశెట్టి గోపాల్, అనంతాచార్యలు రచించిన 'మేము 'కవితా సంపుటి ఆవిష్కరణ నేడు కరీంనగర్‌లో జరగనున్న సందర్భంగా)**



-రావికంటి శ్రీనివాస్
అసోసియేట్ ఎడిటర్
విశ్వంభర దినపత్రిక, హైదరాబాద్
సెల్: 99088 92067

### మాడిశెట్టి గోపాల్..మాటల వృష్టి



మాడిశెట్టి గోపాల్ బహుముఖ ప్రజ్ఞాశాలి. జీవితా బీమా సంస్థలో హెచ్‌జీపగా పనిచేసి ఆగస్టు 31న పదవీ విరమణ చేశారు. స్వగ్రామం వచ్చునూరు.. మానేరు ముంపులో అంతర్థానం కాగా కరీంనగర్‌లో స్థిరపడ్డారు. విద్యార్థి దశ నుంచే చదువుతో పాటు అనేక రంగాల్లో ప్రతిభ జూపారు. నటన అంటే ఆసక్తి. కవిత్వం అంటే వ్యామోహం. వృత్తిని అంకిత భావంతో చేస్తూ ప్రవృత్తితో గుర్తింపు పొందారు. ముఖ్యంగా వ్యాఖ్యానంలో అంతర్జాతీయ ఖ్యాతి పొందారు. మాటల మాంత్రికుడు, సాహితీ స్రష్ట, కళా బంధు, కవితా శిరోమణి, వ్యాఖ్యాన సామ్రాట్, వ్యాఖ్యాన కేసరిలాంటి బిరుదులు పొందారు. సింగపూర్, మలేషియా, అమెరికాతో పాటు ఉభయ తెలుగురాష్ట్రాలలో వేలాది సభలలో రాజకీయ, సంగీత, సాహిత్య , వైజ్ఞానిక, ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలలో వ్యాఖ్యానం చేశారు. అనేక పురస్కారాలు పొందారు. సభా నిర్వహణ రంగంలో తెలుగు విశ్వవిద్యాలయం ఆయనకు కీర్తి పురస్కారం ప్రదానం చేసింది. ఇంకా గురజాడ అంతర్జాతీయ పురస్కారం, అలిశెట్టి స్మారక పురస్కారం, సినారె వాగ్భూషణ పురస్కారం, తేజ రాష్ట్రస్థాయి పురస్కారం, అమెరికా నాటా, సిలికానాంధ్ర వారి సత్కారం, ఉగాది పురస్కారం, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ పురస్కారం, కొండా లక్ష్మణ్ బాపూజీ పురస్కారం, పీవీ రాష్ట్ర స్థాయి పురస్కారం, వేదిక వాచస్పతి పురస్కారం..ఇంకా వివిధ సాహితీ , కళా సంస్థల నుంచి సత్కారాలు, సన్మానాలు పొందారు. చెలిమి చెలిమెలు నానీల సంపుటిని వెలువరించారు. ఇంకా కొన్ని అముద్రితాలు ఉన్నాయి. ఆంగ్ల పద పరిచయిని సహా ఇంకా అనేక పుస్తకాలకు సంపాదకత్వం వహించారు. పలు సాహితీ సంస్థలతో ఆయనకు అనుబంధం ఉంది.

### కే ఎస్ అనంతాచార్య..నిరంతరం కవిత్వ సృష్టి



గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా ఆగస్టు 31న పదవీ విరమణ చేశారు. నాలుగు దశాబ్దాల ఉపాధ్యాయ జీవితంలో వేలాదిమందిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారు. ఆరు పీజీలు చేసిన ఆయన నిరంతర విద్యార్థి. ప్రవృత్తి రీత్యా కవి, రచయిత, వ్యాఖ్యాత, నటుడు.వ్యాఖ్యాతగా దాదాపు మూడు వేల ప్రభుత్వ ప్రభుత్వేతర కార్యక్రమాలు నిర్వహించారు. రాజ శేఖర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, కె చంద్రశేఖరరావులు ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు వారు పాల్గొన్న కార్యక్రమాల్లో వ్యాఖ్యానం చేశారు. వేములవాడత్యాగ రాజ ఆరాధనోత్సవాలు, శివరాత్రి ఉత్సవాలు, వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో ఆధ్యాత్మిక వ్యాఖ్యనం చేశారు. తెలంగాణ ఉత్సవాలు,తెలుగు మహా సభల్ల వ్యాఖ్యాత గా పాల్గొన్నారు. లెక్కకు మిక్కిలిగా కార్యక్రమాలు నిర్వహించారు. .సమైక్య సాహితీ ప్రధానకార్యదర్శి గా, సాహితీ గౌతమి కరీంనగర్ జిల్లా సంస్థల అధ్యక్షునిగా పనిచేశారు. 5 పుస్తకాలకు సంపాదకత్వం వహించారు. మనసు నానీలు పేరుతో కవితా సంకలనం వెలువరించారు. ఇప్పుడు గోపాల్‌తో కలిసి మేము పేరిట కవిత్వ సంపుటిని విడుదల చేస్తున్నారు. 5 షార్ట్ ఫిల్మ్స్ కు పాటలు రాశారు. రెండు వందలకు పైగా కవితలు,వ్యాసాలు రాశారు. పద్య వ్యాఖ్యానాలు రాస్తున్నారు. ఇవన్నీ అముద్రితాలుగాఉన్నాయి. 2 షార్ట్ ఫిల్మ్స్ లో నటించారు. 100 స్టేజి లపైన నాటక ప్రదర్శనలు ఇచ్చారు.నంది నాటక ప్రదర్శనలో పాల్గొన్నారు. వ్యాఖ్యాన శిరోమణి, సభాసమ్రాట్, గురుబ్రహ్మ, మాటల మాంత్రికుడు బిరుదులు పొందారు. కవిత్వం, వ్యాఖ్యాన, నటనా రంగాల్లో తన ప్రతిభకు మెరుగులు పెట్టుకుంటూ నిత్య చైతన్యంతో ముందుకు సాగుతున్నారు.

# ఏకేశ్వరోపాసకులు గురు నానక్

**సిక్కుమతం వ్యవస్థాపకుడు, గురునానక్ దేవ్ జీ, ప్రేమ, సమానత్వం, సౌభ్రాతృత్వం, ధర్మంపై ప్రేమపై ఆధారపడిన సామాజిక, ఆధ్యాత్మిక ,రాజకీయ ఆదర్శాలకు ప్రసిద్ధి చెందారు. ప్రపంచవ్యాప్తంగా, అతను వెళ్లి "ఇక్ ఓంకార్" లేదా "ఒకే దేవుడు", న్యాయం, ఐక్యత, దయ, సేవ మరియు మంచి ప్రవర్తన యొక్క ఆలోచనలను ప్రచారం చేశాడు. అతని భక్తులందరూ సిక్కులు లేదా "సత్యం కోరేవారు"గా ప్రసిద్ధి చెందారు. అతను బోధించిన ప్రతిదానికీ సజీవ ఉదాహరణగా పనిచేశాడు. గురునానక్ బోధలన్నీ గురుగ్రంథ్ సాహిబ్ అని పిలువబడే పవిత్ర సిక్కు పుస్తకంలో గురుముఖిలో వ్రాసిన ప్రతి పద్యం యొక్క సరళీకృత సేకరణలో చూడవచ్చు. ఇక్కడ గురునానక్ దేవ్ జీ నుండి 10 సూక్తులు ఉన్నాయి. ఇవి జీవితంపై మీ దృక్పథాన్ని మారుస్తాయి.**



### నేడు ఆయన వర్ధంతి

పది మంది సిక్కు మత గురువుల్లో మొదటివాడు. సిక్కు మత స్థాపకుడు గురు నానక్ దేవ్‌జీ 1469 నవంబర్ 29న తల్వాండీ గ్రామంలో (ప్రస్తుతం లాహోర్ సమీపంలోని నాన్కానా సాహెబ్) ఒక హిందూ కుటుంబంలో జన్మించాడు. ఆ ప్రాంతం ఇప్పుడు పాకిస్థాన్‌లో ఉంది. ఆయన తండ్రి మెహతా కలు ప్రభుత్వంలో భూ రెవెన్యూ వ్యవహారాల గుమాస్తాగా పనిచేసే హిందూ పట్వారీ. నానక్ తల్లి మాతా త్రిపుర, ఆయనకి బీబీ నాన్కీ అనే అక్క ఉన్నారు.గురు నానక్ దేవ్ జీ చిన్నతనం నుంచీ ప్రశ్నించే, ఆలోచించే తత్త్వంతో ఉండేవాడు. చిరు వయసులోనే మత పరంగా ఉపనయనం చేసి జంధ్యం వేయబోగా తిరస్కరించి, అంతకన్నా భగవంతుని నిజ నామాన్ని హృదయంలో ధరిస్తాననీ, నూలు పోగులా అది తెగి పోవడం, మట్టిలో కలిసిపోవడం, తగలబడడం, పోవడం లేక అఖండంగా రక్షణను ఇస్తుందనీ వాదించాడు. అత్యంత పిన్న వయసు నుంచీ బీబీ నాన్కీ తన తమ్ముడిలో భగవంతుని జ్యోతి చూడ గలిగేవాడు, కానీ ఈ రహస్యాన్ని ఎవరికీ చెప్పలేదు. ఆమె గురు నానక్ దేవ్ జీ తొలి శిష్యురాలిగా పేరొందారు. చిన్న తనం లోనే నానక్ హిందూ మతం లోని తాత్త్వికతపై ఆకర్షితుడై, జీవితం లోని రహస్యాలను అన్వేషించేందుకు ఇల్లు వదలి వెళ్ళి పోయారు. ఇదే సమయంలో నానక్ భారత దేశంలోని ముఖ్యులైన తాత్త్వికులు, బోధకులు కబీర్, రవిదాస్ (1440-1518)లను కలుసుకున్నారు. నానక్ బతాలాకు చెందిన వ్యాపారి మూల్ చంద్ చోనా కుమార్తె సులేఖ్నీని వివాహం చేసుకున్నారు, ఆయనకు శ్రీచంద్, లక్ష్మీదాస్ అనే కుమారులు జన్మించారు. ఆయన అక్క నాన్కీ భర్త, బావగారైన జైరాం నానక్ కు సుల్తాన్ పూర్లో ప్రభుత్వ ధాన్యాగారంలో మేనేజరుగా ఉద్యోగం ఇప్పించారు. 28 సంవత్సరాల వయసులో ఒక ఉదయం గురు నానక్ దేవ్ సామాన్యంగా నదికి స్నానం చేసి, ధ్యానం చేసుకునేందుకు వెళ్ళాడు. ఆ తర్వాత ఆయన మూడురోజుల పాటు ఎవరికి కనిపించకుండా పోయాడు. తిరిగి వచ్చాక ఆయన "దేవుని పవిత్రాత్మను నింపుకున్నాను" అన్నాడు. ఆయన తిరిగివచ్చాకా తొలి మాటల్లో ఒకటి: హిందువూ లేడు, ముస్లిమూ లేడు. ఈ మత సామరస్య బోధలతో ఆయన బోధలు వ్యాపింప జేయడం ప్రారంభించాడు. నానక్ హిందూ, ఇస్లామియా మత గ్రంథాలు చదివాడు కానీ, ఈ రెండు మతాలకి భిన్నమైన సిక్కు మతమును స్థాపించాడు. సిక్కు మతం ఏకేశ్వరోపాసక మతము. వీరు ఏక్ ఓంకార్ (ఏకైక దేవుడు) ని నమ్మతారు. ఏకేశ్వరోపాసనను ప్రబోధించి కుల వ్యవస్థను వ్యతిరేకించిన గురువు. నానక్ తరువాత గురు పరంపర కొన సాగింది. ఐదవ గురువు అర్జున్, తనకు ముందు గురువులకు దైవం అనుగ్రహించిన సూక్తులను, బోధలను సంకలనం చేసి ''గురు గ్రంథ సాహిబ్'' పవిత్ర గ్రంథానికి రూపకల్పన చేశాడు.

వేల కొద్దీ కిలో మీటర్లను చుడుతూ భగవంతుని సందేశాన్ని ప్రబోధిస్తూ నాలుగు సుస్పష్టమైన ప్రధాన దిశల్లో నాలుగు ప్రత్యేకమైన ప్రయాణాలు సాగించాడు, వీటినే ఉదాసీలు అని పిలుస్తారు. గురు నానక్ తన జీవిత చివరి సంవత్సరాల్లో ఉచిత ప్రసాదం లభించే కర్తార్పూర్ లో జీవించారు. తన ఆహారాన్ని మత భేదం, కుల భేదం, ధన భేదం లేకుండా పంచు కోడాన్ని ఆచరించే వారు గురు నానక్. గురు నానక్ పొలాల్లో పనిచేసి జీవిక సాగించే వాడు. కొత్త సిక్కు గురువుగా భాయ్ లెహ్నాను ప్రకటించాక సెప్టెంబరు 22న 1539లో 70వ ఏట కర్తార్ పూర్ , మొఘల్ సామ్రాజ్యం (ప్రస్తుత పాకిస్తాన్) లో మరణించాడు. చివరి సంవత్సరాల 55 ఏళ్ళ వయసు వరకు, నానక్ కర్తార్‌పూర్‌లో స్థిరపడి, మరణించే వరకు అక్కడే నివసించాడు. ఈ కాలంలో, అతను అచల్‌లోని నాథ్ యోగి కేంద్రానికి, మరియు పాక్‌పట్టన్ మరియు ముల్తాన్ యొక్క సూఫీ కేంద్రాలకు స్వల్ప ప్రయాణాలు చేశాడు. మరణించే సమయానికి, నానక్ పంజాబ్ ప్రాంతంలో అనేక మంది అనుచరులను సంపాదించాడు. నానక్ మాటలు 974 కవితా శ్లోకాలు లేదా శబ్ద రూపంలో సిక్కు మతం యొక్క పవిత్ర గ్రంథమైన గురు గ్రంథ్ సాహిబ్‌లో నమోదు చేయ బడ్డాయి. కేవలం పంజాబీలు మాత్రమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా అనేకమంది గురు నానక్ ను ఆరాధిస్తారు. సిక్కులు ఏకేశ్వరోపాసన చేస్తారు. ఓంకారాన్ని ఏకైక దేవునిగా పూజిస్తారు. గురు నానక్ వర్ధంతి సందర్భంగా గురు ద్వారాల్లో సిక్కులు పవిత్ర మత గ్రంథంగా భావించే "గురు గ్రంథ సాహిబ్" ను 48 గంటల పాటు నిరంతరంగా పఠిస్తారు. ఇలా చదవడాన్ని "అఖండ పఠనం" అంటారు. రావి నది ఒడ్డున ఉన్న కర్తార్‌పూర్‌లో గురునానక్ దేవ్ నిర్మించిన గురు ద్వారా సిక్కులకు పవిత్ర ప్రదేశం. దేశ విభజన వల్ల పాకిస్థాన్ పరిధిలోకి వెళ్లిపోయిన ఆ సాహిబ్ మన దేశంలో పంజాబ్ రాష్ట్రం గురుదాస్ పూర్ జిల్లాలోని దేరా బాబా నానక్ నుంచి నాలుగు కిలో మీటర్ల దూరంలో ఉంది. ఇండియా, పాకిస్థాన్ ఇంటర్నేషనల్ బోర్డర్ నుంచి మూడు కిలోమీటర్లు వెళితే ఈ మందిరానికి చేరుకోవచ్చు.

గురునానక్ దేవ్ మరణించటానికి ముందు సుమారు 18 ఏళ్ల పాటు ఆ ప్రాంతం లోనే ఉన్నాడని, సిక్కు మతస్తులను కూడా తొలిసారి ఇక్కడే సమావేశ పరిచారని చెబుతుంటారు. తమ మత గురువు శాశ్వత విశ్రాంతి తీసుకున్న ఈ గురుద్వారా అంటే సిక్కులకు ఎంతో భక్తి. దీంతో నాటి పాటియాలా మహారాజు, పంజాబ్ సీఎం కెప్టెన్ అమరీందర్ సింగ్ తాత భూపిందర్ సింగ్ పునర్నిర్మించారు. ఈ కర్తార్‌పూర్ సాహిబ్ ఓసారి వరదల వల్ల డ్యామేజ్ అయింది. పాకిస్థాన్ ప్రెసిడెంట్ జనరల్ పర్వేజ్ ముషారఫ్ హయాంలో పునరుద్ధ రించ బడింది. ఈ పుణ్య క్షేత్రాన్ని ఇండియా బోర్డర్ నుంచి డైరెక్ట్‌గా చూడవచ్చు. గురుద్వారా కనిపించ కుండా చుట్టు పక్కల అడ్డంగా ఉండే పొడవైన చెట్లను పాకిస్థాన్ వాళ్లు ఎప్పటి కప్పుడు కొడుతుంటారు. ఇండియా నుంచి సిక్కులు కర్తా ర్‌పూర్ గురుద్వారా సందర్శనకు ఏటా ముఖ్యంగా నాలుగు సార్లు వెళుతుంటారు. ఒకటి.. బైశాఖి పండగ సందర్భంగా. రెండు.. సిక్కుల ఐదో గురువు అర్జున్ దేవ్ అమరుడైన రోజు. మూడు.. మహా రాజా రంజిత్ సింగ్ వర్ధంతి నాడు. నాలుగు.. గురు నానక్ దేవ్ జయంతి రోజు. ఈ నాలుగు సందర్భాల్లో మన దేశ భక్తులు పాకిస్థాన్ లోని అన్ని గురు ద్వారాలకూ వెళ్లేందుకు డైరెక్ట్ యాక్సెస్ ఉంటుంది. మూడు కిలోమీటర్లు వెళితే ఈ మం దిరానికి చేరు కోవచ్చు. ఈ మార్గంలో ఇండియా, పాకిస్థాన్ మధ్య రావి నది పారుతోంది. దీన్ని దాటి వెళ్లాలంటే బ్రిడ్జ్ కట్టాలి. ఈ కారిడార్ ను ఇండియా.. పంజాబ్ రాష్ట్రం గురుదాస్‌పూర్ జిల్లాలోని దేరా బాబా నానక్ నుంచి నిర్మించాల్సి ఉంది. కారిడార్ నిర్మాణానికి గత ఏడాది నవంబర్ 26న ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు శంకుస్థాపన చేశారు. రెండు రోజుల తర్వాత పాక్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ శ్రీకారం చుట్టారు. నాటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి నాయకత్వంలో లాహోర్ కు బస్సు యాత్ర జరిగింది. అప్పటి నుంచి రెండు దేశాల మధ్య రోడ్డు, రైలు సదుపాయాలు వచ్చాయి. వివిధ దేశాల భక్తులు గురు ద్వారాకు బస్సుల్లో వెళ్లేటప్పుడు పాకిస్థాన్ రేంజర్లు ఆర్మీ కాన్వాయ్‌తో ఫుల్ సెక్యూరిటీ కల్పిస్తారు. కర్తార్ పూర్ కారిడార్ నిర్మాణం పూర్తైతే బోర్డర్ క్రాసింగ్ లింకేజ్ రోడ్డు అందుబాటు లోకి వస్తే మన దేశం నుంచి భక్తులు గురుద్వారా దర్బార్ సాహిబ్‌కి నేరుగా చేరుకోవచ్చు. భారతీయులకు పాస్‌పోర్టులు, వీసాలు లేకుండా నే యాత్రలో పాల్గొనేందుకు వీలుంటుంది.

# తప్పుడు పనులకు ఎమ్మెల్యే పేరు వాడుకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం

## ఇసుక అక్రమ దందాపై భూపాలపల్లి కాంగ్రెస్ నాయకుల ఫైర్

**విశ్వంభర భూపాలపల్లి:** ఇసుక అక్రమ దందా చేసేవారు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పేరును వాడుకొని చెడ్డపేరు తేవోద్దని..అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు అధికారులను కోరారు. శనివారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలో ఇసుక మాఫియా ముఠాగా ఏర్పడిన కొందరు వ్యక్తులు అధికారులను, ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ఎమ్మెల్యే పేరును వాడుకుంటూ..ఆయనకు చెడ్డ పేరు తేవడానికి కొందరు వ్యక్తులు కుట్రలు పన్నుతున్నారని రాజు మండిపడ్డారు. అలాంటి వారిపై తగిన చర్యలు తీసుకొని ప్రకృతి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత అధికారులపై, ప్రజలపై ఉందన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వాగుల సమీపంలోని గ్రామాల ప్రజలు ఇల్లు కట్టుకునేందుకు మాత్రమే పర్మిషన్ ఇవ్వాలని అధికారులను కోరారని, కానీ ఎమ్మెల్యేకు చెడ్డపేరు తేవాలనే సంకల్పంతో ప్రతిపక్ష నాయకులు కొందరు వ్యక్తులతో ఇసుక మాఫియా ముఠాను ఏర్పాటు చేయించి..రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా ఇసుకను అక్రమంగా బయటకు తరలిస్తూ..సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ఈ తతంగాన్నంతా ప్రజలు గమనించాలని, ఇసుక అక్రమ రవాణా దారులపై కఠిన చర్యలు తీసుకునేందుకు అధికారులకు ప్రజలు సహకరించాలన్నారు. ఇప్పటికైనా ఇసుక మాఫియా ముఠాపై కన్నేసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేరు చెబుతున్న వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే కు చెడ్డ పేరు తెచ్చే విధంగా వ్యవహరించే ఎవరినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.



# పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి



**విశ్వంభర, మహబూబాబాద్:** కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో అధ్యక్షతన టెన్త్ క్లాస్, ఇంటర్మీడియట్, ఓపెన్ ఎగ్జామ్స్ పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు,అక్టోబర్ 3వ తేదీ నుండి 7వ తేదీ వరకు ఉదయం, 9 నుండి 12 వరకు, పదవ తరగతి, మధ్యాహ్నం 2.30, నుండి 5.30 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతాయని, పదవ తరగతి కి (247) మంది విద్యార్థులు, ఇంటర్మీడియట్ కు (290) మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, మహబూబాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల హై స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, పరీక్ష జరుగు సమయాలలో ఆ ప్రాంతంలో 144 సెక్షన్ విధించడం, జిరాక్స్ సెంటర్లు మూసివేయడం జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్స్ ఎలక్ట్రానిక్స్ వస్తువులు అనుమతి లేదన్నారు, పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. త్రాగునీరు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు.పోలీస్, రెవెన్యూ, విద్యాశాఖ, పోస్టల్, విద్యుత్, మున్సిపల్, మెడికల్ తదితర శాఖలు సమన్వయంతో కలిసి పనిచేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. జిల్లా విద్యా శాఖ అధికారి వి. రాజేశ్వర్, ఎన్పీడీసీఎల్ ఎస్సీఈ నరేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్, డి పి ఆర్ ఓ రాజేంద్రప్రసాద్, టౌన్ సిఐ దేవేందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు



**విశ్వంభర, ఆత్మకూరు(ఎం):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో శనివారం రోజున కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి మండల,పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా కొనియాడారు. మండల అధ్యక్షుడు ఎలగందుల మహేష్ నేత, పట్టణ అధ్యక్షులు నోముల యాదగిరి ,పెంట శంకరయ్య, డాక్టర్ వంగ శ్రీనివాస్ నేత, ఎలగందుల శ్రీనివాస్, రచ్చ బిక్షపతి, వంగరి బుచ్చిరాములు, సాయిని బాబు, రచ్చ జ్ఞానేశ్వర్ , బొజ్జ వెంకటేష్,సుల్తాన్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బస్సును యధావిధిగా నడిపించాలి
## వెల్లంకి గ్రామస్తుల ధర్నా..



**విశ్వంభర, రామన్నపేట:** రామన్నపేట మండలం, వెల్లంకి గ్రామంలో శనివారం రామన్నపేట నుండి చౌటుప్పల్ వెళ్ళే బస్సును వాళ్ళు ఇష్టానుసారంగా నడపడం వల్ల ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారు అనే విషయంపై గ్రామస్తులు బస్సును ఆపి ధర్నా చేసి, తమ నిరసన తెలిపారు. రామన్నపేట నుండి చౌటుప్పల్ వెళ్ళే బస్సు గత 20 రోజుల నుండి హైదరాబాద్ కు నడిపిస్తున్నారు. దాని వలన కాలేజీలకు పోయే విద్యార్థులు, ఉద్యోగాలకు పోయే పలు గ్రామాల ప్రయాణికులు, ఏదైనా సమస్య మీద అత్యవసర ప్రయాణం ఉన్నప్పుడు బస్సు అందుబాటులో లేక ప్రయాణికులు చాలా అవస్థలు పడుతున్నారు. దీన్ని పరిగణలోకి తీసుకుని ఈరోజు గ్రామంలో ఉన్న యువకులు, గ్రామస్తులు బస్సులు ఆపి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. దీనికి స్పందించి డిపో మేనేజర్ అధికారులతో చర్చించి బస్సు యధావిధిగా నడిచే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అధికారుల మాట విని ధర్నాను విరమించడం జరిగింది. మళ్లీ బస్సు హైదరాబాద్‌కు వెళ్తే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని హెచ్చరించడం జరిగింది.

## కొండ లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి



**విశ్వంభర, మెట్‌పల్లి:** మెట్ పల్లి శాస్త్రి చౌరస్తా వద్ద గల ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు తెలంగాణ తొలితరం ఉద్యమ నాయకుడు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ ప్రజల బతుకుల బాగుకోసం నిరంతరం ఆలోచించిన కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి వర్ధంతి సందర్భంగా వెల్లుల్ల తాజా మాజీ సర్పంచ్ గూడూరు తిరుపతి నేత పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పద్మశాలి నాయకులు పాల్గొన్నారు.

## రూ.2లక్షల ఎల్‌ఓసీని అందజేత



**విశ్వంభర, మహేశ్వరం:** మహేశ్వరం మండలం దుబ్బచెర్ల గ్రామానికి చెందిన సిహెచ్ స్రవంతి భర్త అంబదాస్ కి నిమ్స్ హాస్పిటల్ వైద్య ఖర్చుల నిమిత్తం 2,00,000/- అక్షరాల రెండులక్షల రూపాయలు ఎల్ఓసీని మాజీ మంత్రి వర్యులు మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి రెడ్డి అందజేశారు.

# జర్నలిస్టులు సభ్యత్వం తీసుకోవాలి

**విశ్వంభర భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు టి.యు.డబ్ల్యూ.జే (ఐజేయు) సభ్యత్వాన్ని తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్, కార్యదర్శి సామంతుల శ్యామ్ తెలిపారు .జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఉదయం 10 గంటల నుండి అందుబాటులో ఉన్న జర్నలిస్టులు సభ్యత్వం నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. అన్ని మండలాల్లో కూడా మండలానికి ఒక ఇన్ చార్జిని నియమించి సభ్యత్వ కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. జర్నలిస్టులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఇళ్ల స్థలాలను ఇప్పించడం కోసం టి.యు.డబ్ల్యూ.జే (ఐజేయు) రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, కార్యదర్శి రామ్ నారాయణలు ఎంతో కృషి చేసి తెలంగాణ మీడియా అకాడమీ చేర్మేన్ కె .శ్రీనివాసరెడ్డి ద్వారా జర్నలిస్ట్‌లకు అతి త్వరలో హైదరాబాదులో జరిగే జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం ద్వారా తీపి వార్తని అందించబోతున్నారని తెలిపారు. అంతేకాకుండా జర్నలిస్టులకు అక్రిడేషన్ తోపాటు పని చేసే హెల్త్ కార్డులను ఇవ్వబోతున్నారని తెలిపారు. అతి త్వరలో హైదరాబాదులో జరిగే జర్నలిస్ట్ ఆత్మీయ సమ్మేళనానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి ఎక్కువ సంఖ్యలో జర్నలిస్టులు హాజరుకావాలన్నారు జిల్లాలో పనిచేస్తున్న ఎక్కువ మంది జర్నలిస్టులు సభ్యత్వం తీసుకొని యూనియన్ అభివృద్ధికి సహకరించాలని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు క్యాతం సతీష్ కుమార్ సామంతుల శ్యామ్‌లు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కుమార్ యాదవ్, రాష్ట్ర హెల్త్ కమిటీ మెంబర్ సామల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ విజయ్, టెమ్జు అధ్యక్షులు సాంబయ్య, చిన్న పత్రికల సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.




## రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోవాలి



**విశ్వంభర, షాద్‌నగర్:** ఈనెల 28వ తేదీన జరగబోవు లోక్ అదాలత్‌కు సంబంధించి షాద్‌నగర్ కోర్టు కాంప్లెక్స్ లో మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జ్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో పోలీసు అధికారులతో సమావేశం జరిగింది. అత్యధిక కేసుల పరిష్కారం దిశగా కొనసాగనున్న లోక్ అదాలత్‌లో పోలీసుల ప్రమేయం చాలా అవసరం ఉంటుందని చైర్మన్ రాజ్యలక్ష్మి అభిప్రాయపడుతు ఈసారి జరుగు లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించే దిశగా పోలీసులు ప్రయత్నం చేయాలని ఆమె సమావేశంలో కోరారు. కక్షిదారులు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని రాజీమార్గమే రాజ మార్గం లక్ష్యంగా తమ తమ సివిల్, క్రిమినల్ తగాదాలను లోక్ అదాలత్‌లో కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని చైర్మన్ రాజ్యలక్ష్మి అన్నారు. జూనియర్ సివిల్ జడ్జి సూరజ్ సింగ్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ధీరజ్ కుమార్ దమేరా, షాద్నగర్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి విజయకుమార్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్, ఎస్సై సుశీల, చౌదరి గూడెం ఎస్సై విజయ్ కుమార్, ఏఎస్ఐ శ్రీరాములు, కేశంపేట ఏఎస్ఐ నర్సింలు, రూరల్ సిఐ సత్యనారాయణ, కొందుర్గు ఎస్సై కృష్ణయ్య, కొత్తూరు ఎస్ఐ మురళి గౌడ్, నందిగామ ఏఎస్ఐ శ్రీనివాస్, ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్ మరియు కోర్టు సిబ్బందితోపాటు కోర్టు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు మహాలక్ష్మి గ్యాస్ పత్రాల పంపిణీ



**విశ్వంభర, ఆమనగల్లు:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా అభయహస్తంలో మహాలక్ష్మి పథకం కింద దారిద్ర రేఖకు దిగువన ఉన్నవారికి భారం పడకుండా,కాలుష్య రహిత వంటగ్యాస్ రూ.500లకు గ్యాస్ సిలిండర్‌ని అందజేస్తుంది. ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులు,గ్యాస్ డీలర్లకు బాధ్యతలు అప్పజెప్పింది. ఈ మేరకు శనివారం అమనగల్లు మండలంలోని శంకర్ కొండ తాండ గ్రామపంచాయతీలో గ్రామ కార్యదర్శి విజయ కాంగ్రెస్ నాయకుడు విజయ్ రాథోడ్ గ్రామ కాంగ్రెస్ నాయకులు కలిసి లబ్ధిదారులకు సబ్సిడీ మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం యొక్క ముఖ్య ఉద్దేశం మహిళా సాధికారికత,బీపీఎల్ కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించడం కోసం వారికి కాలుష్య రహిత వంట వండుకోవడానికి ఈ పథకంలో ఎంపికైన కుటుంబాలకు వినియోగం ఆధారంగా ఎల్పిజి సిలిండర్ లో పరిమితం చేయబడతాయని, లబ్దిదారులు సిలిండర్ అందిన తర్వాత సబ్సిడీ నగదు మీ బ్యాంకు ఖాతాలో నాలుగు రోజుల్లో జమ అవుతుందన్నా రు.ఒకవేళ జమకాని లబ్ధిదారులు ఉన్నట్లయితే ప్రొసీడింగ్ పత్రాలలో ఉన్న 1967 ఫోన్ నెంబర్ కి ఫోన్ చేసి మన ఖాతాకు సబ్సిడీ అమౌంట్నుక్లియర్ చేసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు లక్ష్మణ్. చంద్రు.హనుమంతు. గ్రామస్తులు. దేవి.దోళి.బుజ్జి.పద్మ.బామని.ఆంజనేయులు. లచ్చు. బాలు. రవీందర్.తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేస్తాం



**విశ్వంభర, షాద్‌నగర్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరంతరం విద్యార్థి ఉద్యమాలు నిర్వహించి విద్యార్థుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటాలు నిర్వహిస్తామని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ అన్నారు శనివారం పట్టణంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు విద్యను అందించడం కోసం గతంలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో చదువుకోవడానికి స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని తెచ్చింది కానీ నేటి ప్రభుత్వాలు వాటిని తుంగలో తొక్కే పరిస్థితులు నెలకొన్నాయి గత మూడు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న విద్యార్థులకు చెలించవలసిన రూ.730 కోట్ల స్కాలర్షిప్స్ ప్రభుత్వం ఇంకా చెల్లించలేదని ఉపాధ్యక్షులు శ్రీకాంత్ తెలిపారు.భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ పట్టణ నూతన కమిటీని రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. పట్టణ కమిటీ అధ్యక్షులుగా సుమయిర్ కార్యదర్శిగా శివ శంకర్ ఉపాధ్యక్షులుగా సాయి, సాగర్, రాధాకృష్ణ, తరుణ్ సహాయ కార్యదర్శులుగా మహేందర్, ముద్దసిర్, అస్లాం, అఖిల్, జశ్వంత్ కమిటీ సభ్యులుగా యస్వంత్,అదీల్,సుభాన్,అశోక్,వినయ్,శివ,రితీష్,రమేష్ పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఫ్రెషర్స్ డే వేడుకలు..

**విశ్వంభర, హనుమకొండ:** హనుమకొండ భీమారంలోని జగతి గార్డెన్‌లో కేశవ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్‌డే వేడుకల ను అట్టహాసంగా నిర్వహించినట్లు కేశవ మహిళా డిగ్రీ కళాశాల చైర్మన్ రవీందర్ గౌడ్ తెలిపారు ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ప్రణాళిక బద్ధంగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు ఇంతే కాక విద్యార్థులు సెల్ ఫోన్స్ కు దూరంగా ఉండాలని సూచించారు అదేవిధంగా విద్యార్థులు భవిష్యత్తులో నిలదుకొని తర్వాత పెళ్లిళ్లు చేసుకోవాల్సిందిగా సూచించారు అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో గాను ఆకట్టుకున్నాయిఈ కార్యక్రమంలో కేశవ మహిళా డిగ్రీ కళాశాల సెక్రెటరీ అనుమాండ్ల విద్యాసాగర్, ప్రిన్సిపాల్ తిరుపతి రెడ్డి,డైరెక్టర్లు, అధ్యాపకులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## రఘుమల్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ



**విశ్వంభర, మహేశ్వరం:** మహేశ్వరం మండలం సుభాన్ పూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోచారం.సుధాకర్ రెడ్డి చిన్నమ్మ పోచారం రఘుమల్ రెడ్డి తల్లి పోచారం సత్యమ్మ స్వర్గస్థులైనారు. విషయం తెలుసుకున్న సబితాఇంద్రారెడ్డి సుభాన్‌పూర్ గ్రామంచేసురుకుని సత్యమ్మ మృతదేహానికి పూలమాలవేసి రఘుమల్‌రెడ్డికుటుంబసభ్యులకుసానుభూతిని తెలియజేశారు.

## ఘనంగా ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

### షాద్ నగర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బాపూజీ విగ్రహానికి నివాళులు

**విశ్వంభర, షాద్‌నగర్:** తొలి, మలి దశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక భూమిక పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకుని షాద్ నగర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బాపూజీ విగ్రాహనికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి స్మరించుకున్నారు. 1969లో తన మంత్రి పదవిని సైతం వదులుకున్న త్యాగధనుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన సేవలను పద్మశాలీలు గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు కోట జనార్ధన్, వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు కో-ఆప్షన్ మెంబర్ వొగ్గు కిశోర్, ప్రధాన కార్యదర్శి చెన్న బాలరాజ్, కోశాధికారి బాస రాజేందర్, మాజీ అధ్యక్షులు పులిపాటి నర్సింలు, సంకూరి బుచ్చయ్య, వర్కల శ్రీనివాస్, మ్యాన బాల క్రిష్ణ, కోట పాండు రంగయ్య, పానుగంటి అంజయ్య, పాలది శివ, ఇప్పలపల్లి శ్రీశైలం, సాక రాములు, చెరుకు కిరణ్, టాప్సన్ వెంకటేష్, పల్లాటి అంజయ్య, మునగపాటి నర్సింలు, పల్లాటి లక్ష్మీ నారాయణ, రుద్ర శివ, ఇశ్నగారి అంజయ్య, దాస రమేష్, అడ్డేట్ల, ఎర్వ రమేష్, రాజు, భువనగిరి భాస్కర్, వర్కల బాలు, ఇప్పలపల్లి నర్సింలు, నాగుల యాదగిరి, దిడ్డి గోపాల్, రుద్ర శారదా, వొగ్గు కీర్తన, ఇప్పలపల్లి లక్ష్మీ, వొగ్గు స్వాతి తదితరులు పాల్గొన్నారు.



# వందశాతం ఫలితాలు తీసుకురావడమే మా లక్ష్యం



**విశ్వంభర, రామన్నపేట:** రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మూడో శనివారం సందర్భంగా తల్లిదండ్రుల సమావేశంలో ఇంచార్జ్ హెడ్మాస్టర్ సుజనా కుమారి మాట్లాడుతూ, వైద్యం, ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, తెలిపారు. బయో సైన్స్ టీచర్ రజియా మాట్లాడుతూ, జలుబు, దగ్గు ఉన్నప్పుడు విద్యార్థులు మాస్కులు తప్పనిసరిగా ధరించాలని, రోజు రెండు నుంచి మూడు లీటర్ల మంచినీళ్ళు తాగుతూ, చక్కని పోషకాహారం తీసుకోవాలన్నారు. హిందీ ఉపాధ్యాయురాలు లక్ష్మీ సామ్రాజ్యం మాట్లాడుతూ, హిందీ దివస్ రోజు సందర్భంగా వలిగొండ రామన్నపేట కాంప్లెక్స్ పరిధిలో జరిగిన కాంపిటేషన్ 28 స్కూళ్ల నుండి విద్యార్థులు పోటీలో పాల్గొనగా, రామన్నపేట జెడ్పిజిహెచ్ఎస్ నుండి 12 మంది విద్యార్థినులు పాల్గొనగా, ఆరుగురు విద్యార్థినులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వచ్చాయి అని తెలిపారు. సోషల్ టీచర్ స్వరూపారాణి మాట్లాడుతూ జిల్లాస్థాయిలో బహుమతులు పొందడం చాలా ఆనందంగా ఉంది అని తెలిపినారు. పదవ తరగతిలో ఐదు నుంచి పది మంది విద్యార్థులకు 10/10 తీసుకురావడమే మా లక్ష్యం అని తెలిపినారు. . తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపినారు. గత సంవత్సరం 9.5 ర్యాంకు సాధించిన శ్రీ కీర్తి తల్లి చానగొని రేణుక మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించడమే మా లక్ష్యం అని, గత సంవత్సరం స్కూల్ ఫస్ట్ తన కూతురు రావడం ఆనందంగా ఉందన్నారు. వరల్డ్ పాపులేషన్ డే లో రాష్ట్రస్థాయిలో రెండవ బహుమతి తన కూతురు జోయా పొందడం చాలా ఆనందంగా ఉంది అని ఎస్.కే కాజావలి తెలిపినారు, పాల్గొన్న ఉద్యమకా రుడు నోముల శంకర్ (పేరెంట్) మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు చక్కని విద్య అందిస్తున్న ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులు, యువకులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి: సీఐ నవీన్ కుమార్



**విశ్వంభర చింతపల్లి:** యువకులు, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని నాంపల్లి సీఐ నవీన్ కుమార్ అన్నారు. చింతపల్లి మండలం గొడకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వర్ నగర్ (మాల్) జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించే పాఠాలు శ్రద్ధగా విని ప్రణాళికతో ముందుకెళ్లలన్నారు. నవ సమాజ స్థాపన కోసం విద్యార్థులు యువత కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం అధ్యాపకులు సీఐ నవీన్ కుమార్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చెల్లం పాండురంగారావు, పంచాయతీ కార్యదర్శి జర్పుల పద్మ, ఇంన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, ఉపాధ్యాయ బృందం ఎండి.అన్వర్, గోపాల్, ప్రవీణ్ శర్మ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చంద్రకళ పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు



**విశ్వంభర భూపాలపల్లి:** కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను హెచ్ఎంఆర్డి చెవిటి మూగ పాఠశాల, భూపాలపల్లి నందు జిల్లా అధ్యక్షుడు గోనె భాస్కర్ అధ్యక్షతన పద్మశాలీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1952లో బాపూజీ రూపొందించిన సహకార సంఘాలు దేశంలోనే కావడం విశేషం అని చేనేత ఉత్పత్తుల క్రయవిక్రయాల కోసం హైకోర్టును ఏర్పాటు చేశాడు. ఇతర వృత్తుల వారిని కూడా సహకార రంగ పరిధిలోకి తీసుకురావడంలో ప్రధాన పాత్ర పోషించినట్టు వారు తెలియజేశారు. 2010లో స్వగ్రామంలో లక్ష్మణ్ సేవా సదన్ పేరుతో ఒక స్వచ్ఛంద సంస్థను స్థాపించి ఆ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించినట్లు వారు తెలియజేశారు. తొలి, మలితరం తెలంగాణ ఉద్యమాల్లో ముందుండి వీరు నడిపించారని తొలినాళ్లలో సమైక్యవాది ఐనా బాపూజీ మొదట విశాలాంధ్రకు మద్దతు ప్రకటించిన ఆంధ్ర పాలకుల వివక్షను స్వయంగా ఎదుర్కొని తన అభిప్రాయాలను మార్చుకొని 1969 నాటి తెలంగాణ విముక్తి ఉద్యమానికి నాయకత్వం వహించారు. 1996 నుంచి మొదలైన మలిదశ ఉద్యమాన్ని కూడా అండగా నిలిచారు. తెలంగాణ పీపుల్స్ పార్టీ స్థాపించి ప్రత్యేక రాష్ట్ర కాంక్షలు చాటుతూ వచ్చారు. తెలంగాణ రాష్ట్ర సమితి కూడా ఆయన నివాసం జలదృశ్యంలోనే పురుడు పోసుకుందని తెలంగాణ అనే నినాదం ఎత్తుకున్న వారందరికీ అండగా నిలిచారని 96 సంవత్సరాల వయసులో కూడా ఎముకలు కొరికే చలిని లెక్కచేయకుండా ఢిల్లీలోని ఎంతలో తెలంగాణ కోసం దీక్ష చేశారని వారు పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ కోసం విశేషమైన కృషి చేసిన వ్యక్తిగా కొనియాడారు. అలాగే ఈ సందర్భాన్ని పురస్కరించుకొని చెవిటి మూగ విద్యార్థులకు పలకలు మరియు పండ్లు పంపిణీ చేసినట్లు వాళ్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాగవతం బిక్షపతి, తౌటం ప్రభాకర్, కుసుమ కృష్ణమోహన్, కుసుమ సుధాకర్, దాసరి సుదర్శన్, అడ్డగట్ల శ్రీధర్, షేర్ కుమారస్వామి, జల్ది రమేష్, శేఖర్ నాని, తౌటం అశోక్, తిరుపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్ బ్యాడ్మింటన్ ఉపాధ్యక్షులుగా చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి




**విశ్వంభర, కల్వకుర్తి:** తెలంగాణ స్టేట్ బాల్ బ్యాడ్మింటన్ ఉపాధ్యక్షులుగా కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీమ్మల శ్రీకాంత్‌రెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి ప్రభుత్వ పాఠశాలలో ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు శివ, నరేష్ కలిసి శ్రీకాంత్ రెడ్డి కి శాలువాతో సన్మానం చేశారు. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలకు తన వంతు కృషిచేసి క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని అందిస్తాను అని తెలిపారు, ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మొహమ్మద్ సాఫి, ముఖ్తదర్, ఉస్మాన్, హుస్సేన్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు మహాలక్ష్మి గ్యాస్ పత్రాల పంపిణీ



**విశ్వంభర, మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం తాళ్లపూసపెల్లి గ్రామం, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా మహాలక్ష్మి పథకం కింద దారిద్ర రేఖకు దిగువన ఉన్నవారికి భారం పడకుండా,కాలుష్య రహిత వంటగ్యాస్ రూ.500 లకు గ్యాస్ సిలిండర్ని అందజేస్తుంది ప్రభుత్వం. ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ పోరిక బలరాం ,ఎమ్మెల్యే మురళి నాయక్, ఆదేశాల మేరకు శనివారం కేసముద్రం మండలంలోని తాళ్లపూసపెల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేటి కొమురయ్య యూత్ అధ్యక్షుడు శ్రీను రాచమల్ల రాములు కాలేరు వెంకన్న గ్రామ కాంగ్రెస్ నాయకులు కలిసి లబ్ధిదారులకు సబ్సిడీ మంజూరు పత్రాలను అందజేశారు.వారు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం యొక్క ముఖ్య ఉద్దేశం మహిళా సాధికారిక,బీపీఎల్ కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించడం కోసం వారికి కాలుష్య రహిత వంట వండుకోవడానికి ఈ పథకంలో ఎంపికైన కుటుంబాలకు వినియోగం ఆధారంగా ఎల్పిజి సిలిండర్ లో పరిమితం చేయబడతాయని, లబ్దిదారులు సిలిండర్ అందిన తర్వాత సబ్సిడీ నగదు మీ బ్యాంకు ఖాతాలో నాలుగు రోజుల్లో జమ అవుతుందన్నారు.

## ట్రేడ్ బిడ్డ్‌కు 4500 మంది కొనుగోలుదారులు

**విశ్వంభర, బషీర్ బాగ్ :** ఇండియా – ట్రేడ్ బిడ్జ్, అనేది వ్యవసాయ ఉత్పత్తులకు అనగా డ్రై ఫ్రూట్స్, మసాలా సామాన్లు మొదలైన వాటికి ఒక అగ్ర వ్యవసాయ టెక్నాలజీ వేదికని దీనికి మొత్తం తెలంగాణా, హైదరాబాద్ ప్రాంతంలో పెద్ద ఎత్తున సుమారు 4500 మంది కొనుగోలుదారులు ఉన్నారని తెలిపింది. కొనుగోలుదారులను రైతులు, ప్రాసెసర్లతో నిరాటంకంగా కనెక్ట్ చేయగల ప్లాట్ఫామ్ సామర్థ్యం ఈ వేగవంతమైన వృద్ధికి దారితీసింది.హైదరాబాద్ లో విస్తరిస్తూ ఉన్న వ్యవసాయయ విభాగం టెక్నాలజీ వాడుక పెరగుదల తో ట్రేడ్ బ్రిడ్జ్ విస్తరణ కి మంచి స్థానంగా నిలిచిందని పేర్కొంది. ప్లాట్ఫామ్ వినియోగదారులకి సులువుగా అర్థం అయ్యే ఇంటర్ఫేస్. ప్రస్తుతం నడుస్తున్న మార్కెట్ సమాచారం, సురక్షితమైన లావాదేవీల సామర్థ్యాలు ట్రేడ్ ప్రొఫెషనల్స్‌తో బలంగా ప్రతిధ్వనించాయని తెలిపింది.దాని ఉనికిని భవిష్యత్తులో బలోపేతం చెయ్యడం మాత్రమే కాకుండా హైదరాబాద్ వ్యవసాయ సంఘాల ఎదుగుతున్న అవసరాలను తీర్చుతుందని పేర్కొంది.

# భూ సేకరణ పనులు వేగవంతం చేయాలి: కలెక్టర్



**విశ్వంభర భూపాలపల్లి:** కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు కన్వేయర్ బెల్ట్ ఏర్పాటు కోసం భూసేకరణ పనులను వేగవంతం చేయాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో కన్వేయర్ కెటిపిపి పరిశ్రమకు బొగ్గు రవాణాకు కన్వేయర్ బెల్ట్ ఏర్పాటుకు భూసేకరణ, దుబ్బపల్లి గ్రామానికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, కేటిపీపీ భూముల సరిహద్దులు ఏర్పాటు, తాడిచర్ల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ తదితర అంశాలపై జెన్కో, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాడిచర్ల నుండి ఘనపురం మండలంలోని చెల్పూరులోని కేటిపీపీకి కన్వేయర్ బెల్ట్ ఏర్పాటుకు 17 కిలోమీటర్లకు 133 ఎకరాల భూమి సేకరణ చేయా ల్సి ఉండగా సుమారు 14 కిలోమీటర్లు భూసేకరణ జరిగిందని తెలిపా రు. భూ నిర్వాసితులకు పరిహారం అందించామని మిగిలిన 3.5 కిలోమీ టర్ల వరకు భూసేకరణను వేగవంతం చేసేందుకు సి పల్లి, కొంపల్లి గ్రామాల మీదుగా కన్వేయర్ బెల్ట్ ఏర్పాటు చేయాల్సి ఉన్నందున నిర్వాసితులతో మాట్లాడి భూసేకరణ జరపాలని తెలిపారు.కాకతీయ లాంగ్ వాల్ ప్రాజెక్ట్ నుండి కెటిపిపి వరకు ఏర్పాటు చేయబోయే మరొక కన్వేయర్ బెల్ట్ కోసం సేకరించిన భూమి ఆక్రమణ కాకుండా సర్వే నిర్వహించి భూములకు సరిహద్దులను ఏర్పాటు చేయాలని అన్నారు. బ్యాలెన్స్ అసైండ్ భూములకు ఎంజాయ్మెంట్ సర్వే చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.కెటిపిపి నిర్మాణంలో భూములు కోల్పోయిన దుబ్బపల్లి గ్రామాన్ని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద తరలించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద తాడిచర్ల భూ నిర్వాసితులకు ఇంటి స్థలాలు అందించడానికి చర్యలు చేపట్టాలని, కాపురం గ్రామం వద్ద అబాది- భూమి 6.31 ఎకరాలు కోసం అవార్డు చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీవో మంగీలాల్, కేటిపిపి సిఈ సిద్దయ్య, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## శ్రీవారి లడ్డు వివాదంపై సీబీఐ విచారణ జరిపించాలి

### భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్



**విశ్వంభర, మర్పల్లి:** తిరుమల శ్రీవారి పుణ్యక్షేత్రంలో లడ్డు వివాదంపై సిబిఐ విచారణ జరిపించాలని భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల పుణ్యక్షేత్రంలో లడ్డు నాణ్యత మరియు అందులో జంతువుల కొవ్వు వాడినట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో నిజాలు బయటికి రావాలంటే సమగ్ర విచారణ అవసరమని అన్నారు. ఇలాంటి ఘటనలు జరగడానికి ముఖ్య కారణం అన్యమ తస్తులను ఉద్యోగు లుగా నియమించడమేనని తెలిపారు. ఈ చర్యలను మొదటి నుండి బిజెపి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని,అయినా ఆయా ప్రభుత్వాలు చలనం లేకుండా వ్యవహరిం చాయని అన్నారు. ఈ యొక్క కల్తీ నెయ్యిని వాడడం అనేది తిరుమల పవిత్రతను దెబ్బతీయటమేనని అన్నారు. అంతే కాకుండా యావత్ ఈ దేశంలోని హిందువుల మనోభావాలను కించపరచడమేనని అన్నారు. బాధ్యులైన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## తల్లిదండ్రులు విద్యార్థుల ప్రగతిలో పాలుపంచుకోవాలి

### పద్మశ్రీ అవార్డు గ్రహీత కూరెళ్ల విఠలాచార్య



**విశ్వంభర, రామన్నపేట:** రామన్నపేట మండలం, వెల్లంకి గ్రామంలో శనివారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి, విద్య గురించి, విద్య యొక్క గొప్పతనం గురించి, విద్యార్థుల తల్లిదండ్రులకు పద్మశ్రీ అవార్డు గ్రహీత, అభినవ పోతన కూరెళ్ళ విఠలాచార్య తెలియజేశారు. అదేవిధంగా ప్రతి తల్లిదండ్రులు విద్యార్థి ప్రగతిలో పాలుపంచుకోవాలని, అలా పంచుకుంటే, విద్యార్థి ప్రగతికి బాటలు వేసినట్లు అవుతుందని తెలియజేసినారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన గౌరవ శ్రీ కూరెళ్ల విఠలాచార్య గారిని పాఠశాల ఉపాధ్యాయ బృందము ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లె మోహన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు ప్రతిరోజు బడికి హాజరయ్యేటట్లు చూడాలని తల్లిదండ్రులను కోరారు. చదువు రాకపోతే తమను వచ్చి అడగాలని హామీ ఇచ్చారు. విద్యకు తాము హామీ అని తెలియజేశారు. పాఠశాల దాతలు తూటి మురళి, ఇడెం శ్రీనివాస్‌లు వారి యొక్క సందేశాన్ని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఏ.ఏ.పి.సి చైర్ పర్సన్ శ్రీమతి పులగం సులోచన, మాజీ చైర్పర్సన్ కర్రె రాజు, ఉపాధ్యాయులు ఇట్టె సోమిరెడ్డి, ఉయ్యాల బిక్షమయ్య,దూదిగామసువర్ణ, మంధుగుల వెంకటయ్య, శశిధర్ రెడ్డి మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేదల ఇండ్లను కూల్చొద్దు



**విశ్వంభర, మమబూబాబాద్:** సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గుండ్లకుంట కాలనీలో చీపిరి యాకయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సమ్మెట రాజమౌళి పాల్గొని మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణంలో గత 30 సంవత్సరాల నుండి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రెక్క ఆడితే కడుపు నిండే పేద ప్రజలు ఇండ్లు కట్టుకొని కూలి పనులు చేసుకుని బతుకుతున్నారు. ఈ పేదలకు 58 జీవోల పట్టాలు వచ్చాయి. ఇంటి నెంబర్లు వచ్చాయి. ఇందిరమ్మ ఇల్లు వచ్చాయి. కరెంటు బిల్లులు వచ్చాయి. రేషన్ కార్డులు ఉన్నాయి. ఆధార్ కార్డులు ఉన్నాయి. ఓటర్ కార్డులు ఉన్నాయి. ఇన్ని ఆధారాలు ఉన్న తర్వాత ఇండ్లను కులుస్తామని ఎందుకు నోటీసులు ఇస్తున్నారు ప్రజలను ఎందుకు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని విమర్శించారు. పేదలకు ఇచ్చిన నోటీసులను వెనక్కి తీసుకొని ఇండ్లను కూల్చొద్దని డిమాండ్ చేశారు. లేని వేడల పేదల పక్షాన సిపిఎం పార్టీ నిలబడి పెద్ద ఎత్తున ఆందోళనపోరాటలు చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యురాలు చాగంటి భాగ్యమ్మ. శాఖా కార్యదర్శి పూల సురేష్ .సభ్యులు గుండ్ల బిక్షపతి. మచ్చ వెంకన్న .పూల ఉపేందర్. బేతమల వెంకటాద్రి. మీసాల రాణి .చేరాల రాజు. దుద్దేల సుజాత. దొడ్డెల సురేష్ .వంకాయల చంటి. బట్టు సురేష్ పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో "స్వచ్ఛతా హి సేవాష కార్యక్రమం




**విశ్వంభర, రామన్నపేట:** రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "స్వచ్ఛతా హి సేవా" కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు డాక్టర్ రాహత్ ఖాన్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి సేవా దృక్పథాన్ని అలవర్చుకొని సమాజసేవ చేయాలని, ఇంటిని, ఇంటి పరిసరాలను, కళాశాలను, గ్రామాన్ని, దేశాన్ని, పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు కలిసి కళాశాలలో పిచ్చి మొక్కలను తొలగించి కళాశాల ఆవరణను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, డాక్టర్ అనిత, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.వెంకటేశ్వర్లు, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జెసి బాబు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ రవీందర్, అధ్యాపకులు డాక్టర్ సునీత, మల్లేష్, శ్రీనివాస్, కళాశాల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతి దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ

విశ్వంభర, హైదరాబాద్: శాంతి మతసామరస్యానికి ప్రతీకైన పాతబస్తీ హైదరాబాద్ మనందరికీ ఆదర్శమని తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ ఎమ్మెల్సీ మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండ ప్రకాష్ అన్నారు. శనివారం తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ మరియు శారద జూనియర్, డిగ్రీ ,పీజీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ శాంతి దినోత్సవం పురస్కరించుకొని కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. శాంతి అనే అంశంపై విద్యార్థుల్లో వ్యాసరచన పోటీలను నిర్వహించడం వల్ల విద్యార్థి దశనుండే శాంతి మార్గంలో పయనిస్తారని అన్నారు. హింస మార్గం ద్వారా జీవితంలో ఏమీ సాధించలేమని, కుల మతాలకు అతీతంగా ప్రజలంతా ఐక్యంగా శాంతి యుత జీవనం సాగిస్తూ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అమెరికా నుండి విచ్చేసిన అమీర్ పీస్ ఫౌండేషన్ చైర్మన్ ఫరూక్ అలీ ఖాన్ మాట్లాడుతూ శాంతిస్థాపనకై తన తండ్రి పేరు మీద శాంతి సంస్థలు స్థాపించి శాంతి కొరకు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు .గాంధీ బోధించిన శాంతి, అహింస ,సద్భావన వంటి అంశాలను అనుసరిస్తే సమాజం అన్ని రంగాల్లో పురోగతి దిశగా వెళుతుందని అన్నారు. తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ అధ్యక్షత వహిస్తూ గత 40 సంవత్సరాలుగా మతసామరస్యం, శాంతి, పర్యావరణం మొదలైన అంశాలను నిర్విరామంగా ర్యాలీ, సెమినార్ ద్వారా ప్రజలను అవగాహన చేస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా గత ఎన్నో సంవత్సరాలుగా పాతబస్తీలో పాత్రికేయ రంగంలో ప్రజా సమస్యలపై అధికారులకు, యువతకు సమాజం పట్ల సమస్యల పట్ల అవగాహన కలిగిస్తూ పాత్రికేయ రంగంలో అపార కృషి చేస్తున్న సీనియర్ జర్నలిస్టులైన శ్రీ పిల్లి రాంచందర్, శ్రీ వింజమూరి వెంకటాచారి మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కన్వీనర్ శ్రీమతి గోగుల మంద స్వరూపారాణి, ఉస్మానియా యూనివర్సిటీ పర్యావరణ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సయీద అజీమున్నిసాలకు గ్లోబల్ పీస్ అవార్డు 2024 ను డాక్టర్ బండ ప్రకాష్ శాలువా,




పూలమాల, జ్ఞాపకతో ఘనంగా సన్మానించి అవార్డులు ప్రధానం చేశారు. అంతకుముందు శారద జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థినిలు ప్లకార్డులు చేతబట్టి శాంతి పై నినాదాలు చేస్తూ బేలా సుధాకర్ నుండివయ లాల్ దర్వాజా కళాశాల వరకు శాంతి ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శారద విద్యాలయ డిగ్రీ పీజీ ప్రిన్సిపాల్ శ్రీమతి సాంబ లలిత, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి పి పద్మావతి, శ్రీమతి సీమ ,వేణు, ఉదయ్, పాతబస్తీ టిసిసి అధ్యక్షులు శ్రీ ఎస్ రామకృష్ణశాస్త్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీ కాశముని శ్యాం రావు ముదిరాజ్, శ్రీ ముత్యం యాదవ, శ్రీ అశం శంకర చారి పాల్గొని ప్రసంగించారు .

## రీజనల్ రింగ్ రోడ్డు అలైన్ మెంట్ మార్పుకు నాకు సంబంధం లేదు

### గాంధీభవన్ ప్రెస్ మీట్‌లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి




**విశ్వంభర, అమనగల్లు:** రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు, మాడుగుల, తలకొండపల్లి, మండలాల్లో రీజనల్ రింగ్ రోడ్డు అలైన్మెంట్ మార్పుపై శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ప్రశాంత్ రెడ్డి చేసిన విమర్శపై శనివారం హైదరాబాదు గాంధీ భవన్లో నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ తో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ కు మాకు సంబంధం లేదని ముఖ్యమంత్రి ఆదేశాలతో అధికారులు పని చేస్తున్నారని గత ప్రభుత్వంలో ఉన్నప్పుడు నేను ఎమ్మెల్సీగా ఉన్ననాతో సంప్రదింపులు ఎవరు చేయలేదని ఇప్పుడు చేస్తున్న మార్పులకు నాకు ఎటువంటి సంబంధం లేదని ఉంటే నిరూపించాలని ఇంకా చెప్పాలంటే పాత అలయింట్మెంట్ దగ్గరే నా భూములు ఉన్నాయని పాత మార్గం అయితే తాను కూడా లాభపడతానని పేదవారి భూముల్లో వెళ్తుంటే నాకు కూడా బాధేస్తుందని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి ఘాటైన వాక్యాలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్ బాలాజి సింగ్,ఏఐసీసీ కో ఆరినేటర్ మదుసూధన్ రెడ్డి పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**విశ్వంభర, పూడూరు:** మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం పూడూరు మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో 20 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను, అలాగే 40 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, మహాలక్ష్మి పథకంలో భాగంగా సబ్సిడీ ద్వారా గ్యాస్ సిలిండర్లు పొందిన మహిళలకు గుర్తింపు పత్రాలను ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ డబ్బులను వృధా చేయకుండా అవసరానికి సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరమని అన్నారు. మండల పిఏసిఎస్ చైర్మన్ సతీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేందర్, జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, డిసిసి కార్యదర్శిలు పెంటయ్య, శ్రీనివాస్ రెడ్డి, అధికారులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికీ సబ్సిడీ గ్యాస్ అందే విధంగా చూడాలి

### జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

**విశ్వంభర, వికారాబాద్:** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "మహాలక్ష్మి పథకం రూ 500లకు వంట గ్యాస్ సిలిండర్ల లో బాగంగా లబ్ది దారులకు వారి పేర్లు, నెంబర్లు సరి చేసుకొనుటకు అవకాశము కల్పిస్తునట్లు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎల్పిజి వినియోగదారుల వివరాల తప్పులను సవరించ వలసిందిగా సంబంధిత ఎల్‌పిజి గ్యాస్ ఏజెన్సీలకు లకు ఆదేశాలు జారి చేయడం జరిగిందన్నారు. వినియోగదారుల పేర్లు, నెంబర్లు తప్పుగా ఉన్నచో సంబంధిత గ్యాస్ ఎజేన్సిలకు ఆదార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ తీసుకొని వెళ్లి ఇకేవైసి నమోదు చెయించుకొని తదుపరి ప్రజా పాలన సేవ కేంద్రములందు వార్డు ఆఫీస్‌లలో ఏంపిడిఓలతో నమోదు చెయించుకొవలసిందిగా ఆయన సూచించారు. ఇట్టి అవకాశాన్ని ప్రతి వినియోగదారు, లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. ?



## ట్రాక్టర్ ట్రాలీల దొంగల అరెస్టు



**విశ్వంభర, డిండి:** ట్రాక్టర్ ట్రాలీలను దొంగతనం చేసి, అమ్ముటకు ప్రయత్నిస్తున్న మాధవరం సంపత్ రావు, బొలగం శ్రీను, కడారి బాబులపై కేసు నమోదు చేసి, రిమాండ్ కు తరలిస్తున్నట్టు పట్టణ ఎస్సై రాజు తెలిపారు. పట్టణ ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం... డిండి మండలం కామేపల్లి గ్రామానికి చెందిన అదుర్ల సందీప్ సెప్టెంబర్ 4వ తేదీన పొలంలో ఉంచిన ట్రాక్టర్ ట్రాలీని గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారని సెప్టెంబర్ 9న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పట్టణ ఎస్ఐ దొంగతనం కేసు నమోదు చేసి, అనుమానం ఉన్న కామేపల్లికి చెందిన మాధవరం సంపత్ రావు ను విచారించగా గట్టుతుమ్మెనుకు చెందిన బొలగం శ్రీను, అచ్చంపేటకు చెందిన కడారి బాబు సహాయంతో కామేపల్లిలో 1 ట్రాక్టర్ ట్రాలీని మరియు నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి నుంచి మరొక ట్రాక్టర్ ట్రాలీని మొత్తం 2 ట్రాక్టర్ల ట్రాలీలను దొంగతనం చేసినట్లు తెలిపారు. శనివారం ట్రాక్టర్ ట్రాలీని అచ్చంపేట నుండి దేవరకొండకు అమ్ముటకు తీసుకువెళ్లే క్రమంలో డిండి సరిహద్దుల్లో పట్టుకోవడం జరిగిందని, వారిని పట్టుకొని విచారించగా దేవరకొండలో మార్కెట్ యార్డులో నిలువ ఉంచిన మరొక ట్రాక్టర్ ట్రాలీ కూడా ఉందని తెలిపారు. ట్రాక్టర్ ట్రాలీలను, ఇంజన్లను డిండి పోలీస్ స్టేషన్ కు తరలించి ముగ్గురిపై కేసు నమోదు చేసి,రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హుస్సేన్, రవి, కాశయ్య, శ్రీనివాసులు, సైదమ్మ, పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలి

### పాడి రైతుల రాస్తారోకో



**విశ్వంభర, కల్వకుర్తి:** కల్వకుర్తిలో జాతీయ రహదారి పై పాడి రైతులు రోడ్డుపై బైఠాయించి, పాలరైతులు రాస్తారోకో నిర్వహించారు. పెండింగ్ లో ఉన్న బిల్లులు తక్షణమే ఇవ్వాలంటూ నిరసన తెలిపారు. తెలంగాణ పాల రైతుల సంఘం రైతులు రోడ్డుపై పడుకుని నిరసన వ్యక్తం తెలిపారు. రైతులు మాట్లాడుతూ విజయ డైరీ యాజమాన్యం పాడి రైతులకు బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, పాడియావుల పోషణ తో పాటు కుటుంబ పోషణ భారమైంది అన్నారు. విజయ డైరీ యాజమాన్యం ఇప్పటికైనా పెండింగ్ వున్నా పాల బిల్లులలు తక్షణమే ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు. డిమాండ్లకు యాజమాన్యం దిగిరాకపోతే డిమాండ్ల సాధనకై ఆమరణ నిరాహార దీక్షకు కూడా దిగుతామని రైతులు హెచ్చరించారు. తెలంగాణ పాల రైతుల రాష్ట్ర నాయకుడు మనకోసం కిషోర్, బాలరాజ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీశైలం, కాజా పాషా, మల్లేష్, మహేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకట్ రెడ్డి, సురేష్, శ్రీనివాస్, కృష్ణయ్య, రైతులు పాల్గొన్నారు.

## ఎల్పీజీ పథకం ప్రతాల అందజేత




**విశ్వంభర, కుత్బుల్లాపూర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం 6 గారెంటీలల్లో భాగంగా 500 కి ఎల్పిజి సిలిండర్ మహాలక్ష్మి పథకం ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి గ్రామ పరిధిలోని తెలంగాణ ప్రభుత్వ సరఫరా చౌక ధరల దుకాణములో మహాలక్ష్మి పథక లబ్దిదారులకు 500రూ. ఎల్పిజా పత్రాన్ని అందజేసిన కుత్బులాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలనుహన్మంత్ రెడ్డి అనంతరం తాను మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డికి , డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గారికి , పౌరసరఫరా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేసారు . రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ పేదల కోసం మరిన్ని పథకాలను కూడా అందుబాటులోకి తీసుకొస్తుందని అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు సీతారామ్ రెడ్డి,జనార్దన్‌రెడ్డి, శంకర్, అశోక్, యాదయ్య, జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## రూ.10వేల ఆర్థిక సహాయం



**విశ్వంభర,డిండి:** యువత చేయూత అనే నినాదంతో డిండి గ్రామంలో ఎవరు మరణించినా కుల,మత బేధం లేకుండా ప్రతి ఒక్కరికి ఎదో ఒక విధంగా సహకరించాలన్న దృఢ సంకల్పం తో ఈ 23మంది సభ్యులతో ఈ గ్రూప్ ఏర్పడటం, అందులో భాగంగా ఎడ్ల మాధవ్ మరణించటంతో 10000/- రూపాయలు వారి కుటుంబ సభ్యులకి ఆర్థిక సహాయం అందించడం ఈ కార్యక్రమంలో ,పున్న దినేష్, బాదమోని శ్రీనివాస్ గౌడ్, ఏటి కృష్ణ,జబ్బు శ్రీశైలం,నూకం వెంకటేష్, పున్న లక్ష్మణ్,అబ్దుల్ ఖయ్యుమ్, కొంపల్లి వేణుగోపాల్,కొట్ర మధు, దుబ్బ రవి, గుర్రం శేఖర్, డిజే మల్లేష్, మునగపాటి శ్రీను, చింతపల్లి నరేష్, బికుమాండ్ల రంగయ్య, నూకం అంజనేయులు, బోల్లే శైలెష్,పులిగిల్ల శ్రీపతి రావు, రమేష్ గోల్డ్, సింగజోగి శివ శంకర్, మాడిసెట్టి సత్యం పాల్గొన్నారు.

## జైపూర్ 'రగ్ ఉత్సవ్ 2024' ప్రారంభం




**విశ్వంభర, బషీర్‌బాగ్:** చేతితో తయారు చేసిన రగ్గుల తయారీలో జైపూర్ రగ్స్ ప్రపంచంలోనే అతిపెద్దదని, 'రగ్ ఉత్సవ్ 2024' తో మళ్లీ మి ముందుకు వస్తున్నామని జైపూర్ రగ్స్ డైరెక్టర్ యోగేష్ చౌదరి తెలిపారు. ఇది గ్రామీణ భారతీయ హస్తకళాకారుల కళాత్మకతకు ఒక వేదిక అన్నారు. చేతితో తయారు చేసిన తివాచీలు, రగ్గులు ఈ ఉత్సవంలో ఉంటాయన్నారు. ఢిల్లీ, ముంబై, పూణే, జైపూర్, బెంగళూరు, చెన్నై, అహ్మదాబాద్, సూరత్తో పాటు ఆన్ లైన్ లో కూడా అందుబాటులో కలవన్నారు. గత ఏడాది ఉత్సవం అత్యుత్తమ విజయాన్ని సాధించిందన్నారు. ఆన్లైన్తో సహా భారతదేశంలోని అన్ని జైపూర్ రగ్స్ స్టోర్లలో పదిహేను కోట్ల విక్రయాలు చేశామన్నారు. ఈ ఏడాది యాభై కోట్ల ఆదాయాన్ని అంచనా వేస్తున్నామని తెలిపారు. జైపూర్ రగ్స్ రూ. 975 కోట్ల టర్నోవర్తో ఉందన్నారు. పూణె, లండన్లలో కొత్త స్టోర్లను విజయవంతంగా ప్రారంభించిన అద్భుతమైన ఆర్థిక సంవత్సరం నుంచి తాజాగా జైపూర్ రగ్స్ రగ్ ఉత్సవ్ స్ఫూర్తితో మరోసారి హృదయాలను దోచుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.భారతదేశం, మిలన్, దుబాయ్, రష్యా, చైనా తదితర ప్రదేశాలలో 17 స్టోర్లతో ఇప్పుడు భారతదేశంలో ప్రత్యేకంగా నెల రోజుల పండుగ నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

## విద్యార్థులకు ప్రగతి కార్డులు అందజేత



**విశ్వంభర భూపాలపల్లి:** భూపాలపల్లి జిల్లా లో మహాదేవపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థుల వ్యక్తిగత ఆరోగ్యము పరిశుభ్రత గురించి చర్చించడం జరిగింది. తదనంతరము విద్యార్థులకు ప్రగతికార్డులను తల్లిదండ్రుల సమక్షంలో ఇవ్వడం జరిగింది. దసరా సెలవుల తర్వాత జరిగే సమ్మేటివ్ అసెస్మెంట్ టెస్ట్ గురించి సెలవుల లో విద్యార్థులు చదవాల్సిన విషయాలను ప్రత్యేకంగా ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ పరీక్షకు ఎలా సన్నద్ధం కావాలో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు పి సరిత ఏఏపీఎస్ చైర్మన్ స్వరాజ్య లక్ష్మీఉపాధ్యాయులు మడక మధు, సుధారాణి,సరితా దేవి, శ్రీనివాస్ వీరేశం, సమ్మయ్య, రజిత ,ఫర్జానా కౌసర్, లీలారాణి పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

## వైద్య కళాశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**విశ్వంభర భూపాలపల్లి:** వైద్య కళాశాలలో మెరుగైన విద్యను అందించాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని వైద్య కళాశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సందర్శించారు. ఈ సందర్భంగా అటానమి, మ్యూజియం, మొదటి, రెండవ సంవత్సరం లెక్చరర్స్ గ్యాలరి, హెచ్ ఆర్ రూమ్ లను పరిశీలించి వైద్య కళాశాల అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వైద్య కళాశాల ఉపాధ్యాయులు రెండవ సంవత్సరం విద్యార్థుల కోసం రామప్ప కాలనీలో సింగరేణి అధికారులతో మాట్లాది రెండు బ్లాకులను కేటాయించాలని, జిల్లా ఆసుపత్రి నుండి మెడికల్ కళాశాలకు ప్రయాణించడానికి రెండు బస్సులను ఏర్పాటు చేయాలని, మెడికల్ కళాశాల ఆవరణలో రెండు బోర్ వెల్స్ ఏర్పాటు చేయాలని, సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయాలని, వైద్య కళాశాలలో పొరుగుసేవల సిబ్బంది నియామకం కోసం అనుమతి ఇవ్వాలని కోరగాజిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి సింగరేణి అధికారులతో మాట్లాడి 100 మంది విద్యార్థులకు వసతి ఉండే విధంగా మూడు బ్లాకులను కేటాయిస్తామని తెలిపారు. రెండో సంవత్సరం విద్యార్థులకు విద్య బోధన కోసం సెకండ్ లెక్చరర్ హాల్ నిర్మాణానికి నిధులు విడుదల చేస్తామన్నారు. మెడికల్ కళాశాలలో



అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ వైద్య కళాశాల అధ్యాపకులను ఆదేశించారు. నర్సింగ్ కళాశాల ఏర్పాటు కోసం నూతనంగా నిర్మిస్తున్న ఆయుష్ భవనాన్ని పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మెడికల్ కళాశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ శశికాంత, డాక్టర్ వందన ,డాక్టర్ రాజేశం సిబ్బంది పాల్గొన్నారు. 27

# జాతీయస్థాయి తైక్వాండో పోటీల్లో విజయరత్న విద్యార్థుల జయకేతనం

విశ్వంభర మేడిపల్లిః జాతీయస్థాయి తైక్వాండో పోటీల్లో విజయ రత్న విద్యార్థుల విజయకేతనం ఎగరవేశారు. ఈనెల 14, 15 తేదీలలో కర్ణాటక బెంగళూరులో జరిగిన 4వ జాతీయస్థాయి తైక్వాండో ఓపెన్ ఛాంపియన్ పోటీలలో పీర్జాదిగూడ బుద్ధ నగర్ లోని విజయరత్న పాఠశాల విద్యార్థులు తేజస్ 2వ తరగతి, చాహల్ 1వ తరగతి వివిధ కేటగిరీలోని క్యూరూగీ, పూంసే వివాదాల్లో పాల్గొని 2 బంగారు, 2 వెండి పథకాలను సాధించారు. ఈ మేరకు పాఠశాల డైరెక్టర్లు కె విజయ సేనా రెడ్డి, ఎం నరేంద్రనాథ్, ఎం నరసింహారావు, కే శ్రీనివాస్ రెడ్డిలు విద్యార్థులను అభినందించారు. అనంతరం మాట్లాడుతూ తైక్వాండో పోటీల్లో విజయ రత్న విద్యార్థులు జాతీయస్థాయిలో అద్భుతాలు సాధించారని, వారికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. విద్యార్థుల ఆసక్తిని వెలికితీయడంతో పాటు పథకాలు సాధించడంలో కోచ్ శివారెడ్డి బొబ్బిలి కృషి అద్భుతమని అన్నారు. మంచి మెలుకువలు నేర్పే కోచ్ ఉంటే విద్యార్థులు ఏదైనా సాధిస్తారని విజయరత్న డైరెక్టర్లు అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించడానికి విచ్చేసిన తైక్వాండో బోర్డ్ ఆఫ్ తెలంగాణ ప్రెసిడెంట్ కే వెంకటేశం, జనరల్ సెక్రెటరీ ఎం.ఆర్ బొబ్బిలి రెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా తైక్వాండో నేర్చుకునే విద్యార్థులకు మంచి గుర్తింపు ఉంటుందని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి బంగారు భవిష్యత్తుకు బాటలు




వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాలలో రాణించి అందరికీ ఆదర్శంగా నిలవాలి

**విశ్వంభర, మహేశ్వరంః** విద్యార్థులు అన్ని రంగాలలో రాణించి అందరికీ ఆదర్శంగా నిలవాలని మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయ లక్ష్మి, తడక కల్పన ఫౌండేషన్ చైర్మన్ తడక చారులత అన్నారు. భూదాన్ పోచంపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఇంటర్, పదవ తరగతుల విద్యార్థులకు (2023–2024) 10 జిపిఏ,ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు కళాశాలల వారిగా అత్యుత్తమ ప్రతిభ కనపరచిన వారికి ఐఐటీ, నిట్,నీట్ జాతీయ పరీక్షలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు తడక కల్పన ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వెండి పతకం తో పాటు ప్రశంస పత్రాన్ని మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి,తడక కల్పన ఫౌండేషన్ చైర్మన్ తడక చారులత, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బొందుగుల సురేష్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి రాపోలు జ్ఞానేశ్వర్,తడక యాదగిరి చేతుల మీదుగా అందజేశారు.మొత్తం పదిహేను పాఠశాలల విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలని అన్నా



రు. ఉత్తమ విద్యార్థులుగా అటుతల్లిదండ్రులకు సమాజానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. సమాజంలో గొప్ప పేరు ప్రఖ్యాతలు విద్యతోనే వస్తాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో తడక యాదగిరి,పట్నం కృష్ణ కుమార్, చిక్కచంద్రమోహన్, దోర్నాల శ్రీనివాస్, రుద్ర పాండురంగం పంతులు,నాగభూషణరావు,కడవేరు వెంకటేశ్, నామని భాస్కర్,రావుల జంగయ్య పాల్గొన్నారు.



వీహెచ్పీ ఆధ్వర్యంలో హిందువులకు పవిత్రమైన తిరుమల తిరుపతి దేవాలయంలో కల్తీ నెయ్యితో చేసిన లడ్డూ వ్యవహారంపై మాట్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు.. రావినూతల శశిధర్, చిత్రంలో ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు రాఘవేంద్ర, డాక్టర్ రాంసింగ్



సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన యోగా తులసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ టీటీడీ బోర్డు చైర్మన్ కొలిశెట్టి శివకుమార్.



సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన అఖిలపక్ష పార్టీ ,మహిళా సంఘాల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తున్న బండ ప్రకాష్ ఎమ్మెల్సీ. ఐఏఎస్ అధికారి చిరంజీవి, కుంతనం గణేష్ చారి. జాజుల శ్రీనివాస్ గౌడ్. ఇంద్ర శోభన్, వక్రభరణం కృష్ణమోహన్‌లు.

# అనాథ బాలలకు అండగా ఉండాలి

## బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

**విశ్వంభర, భూపాలపల్లిః** అనాథ బాలలకు అండగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ శోభారాణి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బందికి సూచించారు. శనివారం కలెక్టరేట్లోని జిల్లా సంక్షేమాధికారి కార్యాలయంలో ఐసీడీఎస్, డీసీపీయూ, చైల్డ్ హెల్ప్ లైన్, సఖి, డీహెచ్ఈడబ్ల్యూ, పోషన్ అభియాన్ తదితర విభాగాల సిబ్బందితో జిల్లా సంక్షేమాధికారి చిన్నయ్య, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు దామోదర్‌లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వెనుకబడిన ప్రాంతంతో కూడుకొని ఉన్నందున జిల్లాలో బాల్య వివాహాలు, బడి మానేసిన బాలలు, లైంగిక వేధింపులకు గురయ్యే బాలలు ఎక్కువగా ఉండే అవకాశాలు ఉన్నందున బాలలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత మానందరిపై ఉందన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. బాల్య వివాహాల నిషేధానికి, కేసుల నమోదుకు బాల్య వివాహ నిషేధ అధికారులైన తాసిల్దార్, సీడీపీవో, పంచాయతీ సెక్రటరీ తదితరులు సహకరించాలన్నారు. జిల్లాను బాలల సమస్యలు లేని జిల్లాగా మార్చాలని అందుకు అన్ని శాఖల సమన్వయం అవసరమని అన్నారు. కార్యక్రమంలో భూపాలపల్లి, మహాదేవపూర్ సీడీపీవోలు



అవంతి, రాధిక, డీసీపీఓ వెంకటస్వామి, సఖి అడ్మిన్ గాయత్రి, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ అనూష, సీహెచ్ఎల్ కోఆర్డినేటర్ తిరుపతి, పోషన్ అభియాన్ బాధ్యులు యోచన, ఐసీడీఎస్ సూపర్వైజర్లు డీసీపీయూ, సీహెచ్ఎల్, సఖి, డీహెచ్ఈడబ్ల్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# దూషించి, బెదిరించిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలి

## ఏసీపీకి వినతిప్రతం అందజేత



**విశ్వంభర, ఎల్బీనగర్ః** కులం పేరుతో దూషించి, బెదిరించిన జక్కిడి రఘువీరారెడ్డి, వారి అనుచరులను చట్టపరంగా కఠినచర్యలు తీసుకోవాలి.. లేనియెడల "" మాల సంఘాలు చలో ఎల్బీనగర్ "" పిలుపునిస్తామని తెలంగాణ మాల మహానాడు అధ్యక్షులు జి చెన్నయ్య.. తెలంగాణ మాలల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు బేర బాలకిషన్ (బాలన్న ).. మాల మహానాడు నాయకులు బూర్గుల వెంకటేశ్వర్లు గోపగోని రమేష్ గార్లు ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య గౌడ్‌ని వినతిప్రతం అందజేశారు. రఘువీరారెడ్డి అతని అనుచరుల చేతిలో దాడిలో గాయపడి న స్వరూప రాణి తోపాటు అనేకమంది గాయపడ్డారని స్వరూప రాణి తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని.. వెంటనే మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ ఖర్చులతో యశోద ఆసుపత్రిలో చికిత్స చేయించాలని చెన్నయ్య. బేర బాల కిషన్.(బాలన్న )బూర్గుల వెంకటేశ్వర్లు రమేష్ ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్యకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఏసిపి కృష్ణయ్య మాట్లాడుతూ విచారణ జరిపి తేలితే దోషులకు చట్టపరమైన శిక్షలుంటాయన్నారు. మాల సంఘాల నాయకులు భీమ ముత్యాలు, ఆవుల రమేష్, యాదగిరి. రేఖల నర్సింగరావుల తో పాటు బాధితులు పాల్గొన్నారు.

# ఇంద్రధనస్సులా విద్యార్థుల భవిష్యత్ ఉజ్వలంగా ఉండాలి

## గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు



**విశ్వంభర, చండూరుః** చండూరు మున్సిపాలిటీలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం మధ్యాహ్నం ఒక వినూత్న కార్యక్రమం జరిగింది. నర్సరీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా చిట్టి పొట్టి చిన్నారులు, అందమైన ముద్దుగుమ్మలు ఇంద్రధనస్సు ఆకారంలో ఏడు రంగుల దుస్తులు ధరించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రకృతి మనిషి జీవితంలో ఒక భాగం అని, ప్రకృతికి మన జీవితంతో విడతీయలేని అనుబంధం ఉంది అని, ఇంద్రధనస్సులో ఉన్న ఏడు రంగులు కలిస్తే వచ్చే రంగు తెలుపు అని, ఇది శాంతికి, స్వచ్ఛతకు చిహ్నమని అన్నారు. ఇంద్రధనస్సు మానవ జాతికి నూతన ఉత్సాహం, ఉత్తేజం ఇస్తుందని, ఈ ఇంద్రధనస్సులా విద్యార్థుల భవిష్యత్తు కూడా ఉజ్వలంగా, రంగులమయంగా, స్ఫూర్తిదాయకం కావాలని అయన ఆశాభావం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి , ఇంచార్జి కందుల కృష్ణయ్య, పులిపాటి రాధిక,విజయ కుమారి మరియు అధ్యాపక బృందం,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ

**విశ్వంభర, ఆత్మకూరు(ఎం)ః** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఆలేరు నియోజకవర్గ కేంద్రం వైఎస్ఎన్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు(ఎం) మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 9 మంది లబ్ది దారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణి



చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు,ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, ఎలగందుల శ్రీను, గట్టు శేఖర్ పాల్గొన్నారు.

# నీటి సమస్యను తీర్చిన మున్సిపల్ చైర్మన్



**విశ్వంభర, కొత్తూరుః** కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మరిగూడెంలో గత కొంతకాలంగా సీసీ రోడ్ తవ్వకాల్లో మిషన్ భగీరథ లైన్ పాడవడంతో తాగునీటి సమస్యతో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని కుమ్మరిగూడ ప్రజలు మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన కుమ్మరిగూడెంకు బోరు మోటర్ ఇంజన్ పంపించి బోరు వేయించారు.నీరు పుష్కలంగా రావడంతో కుమ్మరిగూడెం ప్రజలు సంతోషం వ్యక్తం పరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బాలాజీ,వైస్ చైర్మన్ డోలి రవీందర్,కౌన్సిలర్స్ మాదారం నరసింహ గౌడ్,సోమ్లా నాయక్,మాధవి గోపాల్ గౌడ్,బ్యాగరి ప్రసన్నలత యాదయ్య, మేకల రాఘవేందర్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు సీమంతం



**విశ్వంభర, దమ్మపేటః** దమ్మపేట మండల పరిధిలోని మల్లారం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో సూపరవైజర్ సాలమ్మ ఆధ్వర్యంలో గర్భిణీలకు సీమంతం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి



**విశ్వంభర, ఆమనగల్లు:** ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ ఆవరణలోని కొండా లక్ష్మణ్ విగ్రహానికి ఈ సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ తొలి దశ ఉద్యమకారుడు, ఐదు సార్లు ఎమ్మెల్యే, ఒకసారి మంత్రి పదవి చేసి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని రగిలించి తెలంగాణ వచ్చేవరకు పోరాడి తెలంగాణ పార్టీ ఏర్పాటు చేసినప్పుడు తన సొంత ఇంటిని పార్టీ ఆఫీసుకు ఇచ్చి తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడిపిన నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ దుర్గయ్య, చేనేత సంఘం నాయకులు గాజుల శ్రీను, మాజీ ఎంపీటీసీ గుర్రం కేశవులు, అవ్వారి శివలింగం, దోర్నాల ఈశ్వరయ్య, అప్పం శీను, ఎంగలి రమేష్, మామిడి శెట్టి రవి, చెరుకు రవి, ఎంగలి ప్రసాద్, గుజ్జరి శ్రీనివాస్, యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు

# భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

**విశ్వంభర, మహేశ్వరంః** భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు గత రెండ్రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని మహేశ్వరం నియోజకవర్గం ప్రజలకు కిచ్చెన్నగారి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు లోతట్టు ప్రాంతాల్లో ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. అవసరమైతే తప్పా బయటకు రావొద్దన్నారు కేఎల్ఆర్. విద్యుత్, మున్సిపల్ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకుం



టామని భరోసా ఇచ్చారు లక్ష్మారెడ్డి. ప్రకృతి విపత్తుల కారణంగా రోడ్లు, డ్రెయినేజీలు పొంగి పొర్లుతున్నాయని వాటిని సరిచేస్తామని హామీ ఇచ్చారు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. మహేశ్వరం నియోజకవర్గం ప్రజలకు24/7 అందుబా టులో ఉండాలని కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు.

# ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ప్లకార్డుల ప్రదర్శన



**విశ్వంభర, మెట్‌పల్లిః** మెట్ పల్లి వాసవి గార్డెన్లో పట్టణానికి చెందిన ఆర్య వైశ్యులు తిరుమలలో పంపిణీ చేసే లడ్డు ప్రసాదం లో జంతువుల కళేబారాలతో తయారైన నెయ్యితో లడ్డూ ప్రసాదం తయారు చేస్తున్నట్టు తెలియడంతో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు మైలారం లింబాద్రి కార్యదర్శి బుడికే శ్రీకాంత్ అదనపు కార్యదర్శి చాడ చందు నిర్మాణ కమిటీ చైర్మన్ నూనె శ్రీనివాస్ జిల్లా యువజన సంఘం అధ్యక్షులు కాసం రాజశేకర్ మెట్ పలి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు ఎలిమి రవి దొంతుల లక్ష్మీనారాయణ కొత్త నవీన్ కోట కిరణ్ చాడా సురేష్ గంప శ్రీనివాస్ చిట్టి మాల్ల శ్రీనివాస్ కటకం శంకర్ చకినం కేదార్నాథ్ లతో కలసి తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడాలని కార్డులతో నిరసన వ్యక్తం చేశారు.

# మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్‌కు పితృవియోగం

**విశ్వంభర, మహబూబాబాద్ః** మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ తండ్రి కేవ్లానాయక్ బాలాజీతండా(ఊకల్)లో శనివారం మృతి చెందారు. కేవ్లానాయక్ శతాధిక వృద్దు లు., శంకర్ నాయక్ మహబూబాబాద్ ఎమ్మెల్యేగా ఉన్న సందర్భంలో వీరి వందవ పుట్టిన రోజును వేడుకగా నిర్వహించారు.



## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**విశ్వంభర చింతపల్లి:** చింతపల్లి మండల కేంద్రంలో చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ (336/ 2024) ఆధ్వర్యంలో ఈ నెల 24న అక్షర ఐ హాస్పిటల్ అండ్ ఆప్టికల్స్ దేవరకొండ వారి సహకారంతో వైద్య రంగంలో అనుభవం కలిగిన హైదరాబాద్ డాక్టర్లచే ఉచిత కంటి వైద్య శిబిరం ప్రెస్ క్లబ్ ఆవరణలో నిర్వహిస్తున్నట్టు ప్రెస్ అసోసియేషన్ కమిటీ సభ్యులు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు, మందులు, లెజర్ సర్జరీ ద్వారా కంటి ఆపరేషన్లు ఉచితంగా చేస్తారని వారు తెలిపారు. చింతపల్లి మండల, పరిసరప్రాంత ప్రజలు కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం పరుచుకొవాలని వారు కోరారు అదే విధంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ఈ కార్యక్రమానికి విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ ప్రెస్ అసోసియేషన్ సభ్యులు కోరారు.

## బీఆర్ఎస్ గ్రామ నూతన కమిటీ ఎన్నిక



**విశ్వంభర, కడ్తాల్:** కడ్తాల్ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కంబాల పరమేష్ ఆధర్వంలో కడ్తాల్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ నూతన కమిటీని మైసిగండిలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కడారి రామకృష్ణ మాజీ ఉపసర్పంచ్, ఉపాధ్యక్షులు గూడేపు మహేష్ మరియు మీడియా కోఆర్డినేటర్ ఎర్రోళ్ల రాజు లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అని ఆయన తెలిపారు. మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్, డిసిసిబి డైరక్టర్ గంప వెంకటేష్ గుప్త, మాజీ వైస్ ఎంపీపీ బావండ్ల ఆనంద్, మాజీ సర్పంచ్ శ్రీ లక్ష్మి నరసింహ రెడ్డి, మాజీ ఎంపీటీసీ లచ్చిరాం నాయక్ మండల రైతు కోఆర్డినేటర్ వీరయ్య, గ్రామ రైతు కోఆర్డినేటర్ నరసింహ, డైరెక్టర్ లయకాలి, మాజీ వార్డు సభ్యులు మహేష్ రామ చంద్రయ్య,టిఆర్ఎస్ పార్టీ నాయకులు,లక్ష్మణ చారి, వెంకటేష్,మహేశ్ ,ఈర్షద్, కంబాలపల్లి అంజి,శ్రీకాంత్, శ్రీను జగన్, వేణు ,మహేష్ , శివమని, శ్రీకాంత్ మహేష్ సురేష్, జంగయ్య పాల్గొన్నారు.

## హిందూ దేవాలయాలను ప్రభుత్వ నియంత్రణ నుంచి విడదీయాలి

### స్వతంత్రంగా నిర్వహించే విధానం ఉండాలి

### శ్రీవారిపై భక్తి, విశ్వాసాలున్నవారికే ఉద్యోగాలివ్వాలి

### ఏకం సనాతన్ భారత్ దళ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నరేంద్ర కుమార్ చతుర్వేది



**విశ్వంభర, బషీర్‌బాగ్:** తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీపై ఏకం సనాతన్ భారత్ దళ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నరేంద్ర కుమార్ చతుర్వేది ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ హిందూ దేవాలయాలను ప్రభుత్వ నియంత్రణ నుండి విడదీసి స్వతంత్రంగా నిర్వహించే విధానం ఏర్పరచాలని, అప్పుడు మతపరమైన సంప్రదాయాలు గౌరవించ బడతాయన్నారు. అపవిత్ర పదార్థాలు వాడారని తెలిసి ఎంతో వేదన చెందినట్లు చెప్పారు. ప్రసాదంలో ఏం కలుస్తుందోనన్న భయంతో భక్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అపవిత్ర పదార్థాల విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని, స్వామి సన్నిధిలో వేరే మతస్థులకు ఉద్యోగం ఉండకూడదన్నారు. శ్రీవారిపై భక్తి విశ్వాసాలు ఉన్నవారికే ఉద్యోగాలు ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం, ప్రజలు కలిసి ధర్మాన్ని రక్షించాలన్నారు. ల్యాబ్ నివేదికలు మన ఆధారం, అవి స్పష్టం చేసినప్పుడు చర్యలు తీసుకోవాల్సిందే అన్నారు. ఇంకా తప్పు జరగలేదంటే అపహాస్యమే అవుతుందన్నారు. ల్యాబ్లు ఇచ్చిన నివేదిక ప్రకారం కోర్టుకు వెళ్లాల్సిందే అన్నారు. కోర్టు విధించిన శిక్షలు అమలు చేస్తేనే ఇలాంటివి మరోసారి జరగకుండా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. శివరాం ప్రసాద్, వినయ్ శర్మ, సర్వదళిత రక్షణ మంచ్ అధ్యక్షులు జయపాల్ సింగ్ పాల్గొన్నారు.

## బోర్డు డైరెక్టర్ల సమావేశంలో పాల్గొన్నటెస్కాబ్ ఛైర్మన్ రవీందర్‌రావు



**విశ్వంభర, వరంగల్:** తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో శనివారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ 78 వ బోర్డు డైరెక్టర్ల సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావుఈ సందర్భంగా వారు ఆర్థిక లావాదేవీలపై,టర్నోవర్స్,బ్యాంక్ పురోగతి పై, ఐటి రంగం, నెట్ వర్క్ పై, డిపాజిట్స్ ఎడ్యుకేషనల్ అవర్నెస్, ఆర్బీఐ, నాబార్డ్ సర్క్యులర్ల అమలుపై,రైతు రుణ మాఫీపై వారు సమీక్ష నిర్వహించారు.. వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య,డైరక్టర్లు, రవీందర్ రావు,చిట్టి దేవేందర్ రెడ్డి,కంభం శ్రీనివాస్ రెడ్డి,అడ్డీ బోజా రెడ్డీ, విష్ణు వర్ధన్ రెడ్డి, వేంకటేశ్వర రావు,రమేష్ రెడ్డి,ప్రొఫెషనల్ డైరక్టర్లు మోహనయ్య, శ్రీనివాసులు రెడ్డి, టెస్కాబ్ ఎండీ గోపి, అడిషనల్ రిజిస్ట్రార్ శ్రీనివాస్,నాబార్డ్ సీజిఎం సుశీలచింతల,టేస్కాబ్‌సీజిఎంజ్యోతి పాల్గొన్నారు.

## క్రీడా పోటీలను విజయవంతం చేయాలి



**విశ్వంభర చింతపల్లి:** చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దేవరకొండ డివిజన్ స్థాయి ఎస్జీఎఫ్ క్రీడా పోటీలను ఈనెల 25, 26తేదీలలో నిర్వహిస్తున్నట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కదుకుంట్ల అనంత రెడ్డి శనివారం గ్రామ పెద్దలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మండల స్థాయి ఎస్జీఎఫ్ పోటిల్లో గెలుపొందిన క్రీడాకారులకు కుర్మేడు పాఠశాలలో బుధ, గురువారాలు రెండు రోజులు 12 మండలాలు 144 టీంలతో ఎస్జీఎఫ్ డివిజన్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడలలో అండర్ 17 బాలబాలికలకు , అండర్ 14బాల బాలికలకు కబడ్డీ, కోకో, వాలీబాల్, నిర్వహిస్తున్నట్టు తెలిపారు. గ్రామ పెద్దలు సహకరించి టోర్నమెంటులో రెండు రోజుల భోజన వసతి ఉప్పు శ్రీశైలం, మాజీ సర్పంచ్ గౌని జంగయ్య లు, క్రీడా పోటీలో గెలుపొందిన క్రీడాకారులకు షీల్డ్ జ్ఞాపికలు మాజీ తాజా సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు చిక్కొండ సాయితో పాటు పలువురు పెద్దలు సహకారం అందిందిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి హరినాయక్ మాట్లాడుతూ కుర్మేడ్ హైస్కూల్లో డివిజన్ స్థాయి క్రీడా పోటీలు రెండోసారి నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఎస్జిఎఫ్ సెక్రటరీ సౌజన్య, కుర్మేడు పిడి చంద్రయ్య , కురంపల్లి పీడీ తస్లీమ్, మాజీ జెడ్పిటిసి హరినాయక్, మాజీ సర్పంచ్ గౌని జంగయ్య, చిక్కొండ సాయి, కేతావత్ శ్రీను, బుర్రి కృష్ణయ్య, విజయ్, ఇస్లావత్ కృష్ణ, అనంతుల వెంకటయ్య పాల్గొన్నారు,

## ఐటీఐలో సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి: ముఖ్యమంత్రి ఆదేశాలు



**విశ్వంభర, హైదరాబాద్:** మార్కెట్ అవసరాలకు అనుగుణమైన కోర్సులను ఐటీఐ ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఆయా కోర్సులకు అవసరమైన సిలబస్ రూపకల్పనకు ఓ కమిటీని నియమించి, నిపుణులు, విద్యావేత్తల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించాలని ఆదేశించారు. కార్మిక, ఉపాధి కల్పన శాఖ అధికారులతో రాష్ట్ర సచివాల యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చుతున్న నేపథ్యంలో ఎక్కడా సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ప్రతి ఐటీఐ కళాశాలలకు ప్రిన్సిపాళ్లు ఉండేలా చూడాలని, శిక్షణ తీసుకుంటున్న వారికి సమగ్రమైన శిక్షణ అందేలా జాగ్రత్త పడాలని సూచించారు. ఐటీఐ కళాశాలల పర్యవేక్షణ, తనిఖీలు క్రమం తప్పకుండా చేపట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. పాలిటెక్నిక్ కళాశాలల్లోనూ కొత్త ఏటీసీలను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రంలో ఐటీఐ/ ఏటీసీ లేని శాసనసభ నియోజకవర్గాలను గుర్తించి నివేదిక సమర్పించాలని అధికారులను సీఎం ఆదేశించారు. హైదరాబాద్ నగరం మినహా 100 నియోజకవర్గాల్లో ఐటీఐ/ఏటీసీలు ఉండేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. వృత్తి నైపుణ్యం అందించే ఐటీఐ/ ఏటీసీ, పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తెచ్చేలా విధివిధానాలు రూపొందించాలని రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

## విస్తృతంగా పోలీసుల తనిఖీలు



**విశ్వంభర, ములుగు:** ఏటూరు నాగారం, ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాలలో శనివారం స్థానిక ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో సివిల్సిఆర్పి ఆఫ్ పోలీసులు . సరిహద్దు ప్రాంతాలు, ప్రధాన కూడలిలో అడవి గ్రామాలలోవిస్తృతంగా తనిఖీలు చేపట్టారు. జిల్లా ఎస్పీ శబరిష్. ఏటూరి నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఆదేశాల మేరకు. సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు మావోయిస్టు వారోత్సవాలను పురస్కరించుకొని ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తనిఖీలను ముమ్మరం చేశారు. సివిల్ సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

## పదవుల కంటే స్వరాష్ట్రమే కావాలన్నా ఏకైక నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ



**విశ్వంభర, నారాయణపూర్:** సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ చిన్న కొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నారాయణపురం గ్రామాన్ని కి ఎన్నో సేవలు చేశారు. దేశ స్వతంత్ర పోరాటంలో పాల్గొన్నారు. తొలి దశ మలిదశ తెలంగాణ పోరాటానికి తొలి ఉద్యమకారుడు అయ్యాడు. 1969లో తెలంగాణ ఉద్యమాన్ని వదిలేస్తే ముఖ్య మంత్రి పదవి ఇస్తానన్న కానీ వద్దన్నటువంటి మహా గొప్ప వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. పదవుల కంటే తెలంగాణ రాష్ట్రమే కావాలన్నా ఏకైక నాయకుడు ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ అని వారి సేవలను మరువలేమని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. సూరపల్లి శివాజీ, వంగరి రఘు, సూరపల్లి వెంకటేశం, దోర్నాల అంజయ్య, మేకని రామకృష్ణ, సూరపల్లి జవహర్, పద్మశాలి కుల సంఘం అధ్యక్షులు సూరపల్లి జనార్దన్, సూరపల్లి మోహన్, విడం వెంకటేశం, దోర్నాల బిక్షపతి, సంగిశెట్టి లక్ష్మీనారాయణ, పగిడిమర్రి విష్ణు, చిలుకూరి శ్రీను, గంజి వేణు, సింగం భాస్కర్, గర్దాస్ రాఘవేంద్ర ,విడం చిన్న వెంకటేశం పాల్గొన్నారు.

## చెట్ల తొలగింపు



**విశ్వంభర, గీసుగొండ:** గీసుగొండ గ్రామంలో ఉకల్ క్రాస్ నుండి గీసుగొండ గ్రామానికి వచ్చే దారిలో చెట్లు మొలవడంతో గీసుగొండ నుంచి చుట్టు పక్కల గ్రామాలకు పోయేందుకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వాటిని తొలగించారు. చాడ కొమురా రెడ్డి, గీసుగొండ సీఐ బాబులాల్ , దౌడు భరత్ మాజీ ఎంపిటిసి కోమల, మాజీ సర్పంచ్ మాబునాయక్ గ్రామ పార్టీ అధ్యక్షుడు దౌడు ప్రవీణ్ కుమార్ ఎండి జావిద్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మండల నాయకుడు తాటికొండ నరేందర్ చాడ సుదర్శన్ రెడ్డి కోట ఆనందం కందికొండ సాంబయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు నల్ల సురేష్ సాంబ రెడ్డి. గ్రామ యూత్ అధ్యక్షుడు ఇనుముల అభిలాష్ పాల్గొన్నారు.

## సిరిసిల్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా నేరెళ్ల నర్సింగం గౌడ్ నియామకం



**విశ్వంభర, సిరిసిల్ల:** సిరిసిల్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్ నియామకం జరిగింది. మాజీ ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, మాజీ వార్డ్ సభ్యులు రెడ్డి పరశురాములు, సుద్దాల కర్ణాకర్, గంగరాజి రెడ్డి, దొందడి రాజు, సందిరి వెంకటరెడ్డి, గుంటి అంజయ్యలు నర్సింగం గౌడ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిరిసిల్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా ఎంపిక చేసినందుకు రైతుల పక్షాన నిలబడి వారి కష్టసుఖాలలో ఉంటానని తెలిపారు.

## మేడ్చల్ జిల్లా కో కన్వీనర్‌గా రఘు

విశ్వంభర ఘట్కేసర్ : మేడ్చల్ జిల్లా ఓబీసీ జిల్లా ఎంబీసీ కో కన్వీనర్‌గా సాల్వేరు రఘు ఎన్నికయ్యారు. ఈ బాధ్యతలు ఇచ్చిన జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరుమల్ రెడ్డి ఆధ్వర్యంలో నియామ పత్రాన్ని శనివారం అందించారు. సాల్వేరు రఘు మాట్లాడుతూ వాళ్ల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని వాళ్లందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ అధ్యక్షులు మహేందర్ యాదవ్ , రాష్ట్ర నాయకులు గుండ్ల ఆంజనేయులు, కాలేరు రామోజీ,గొంగోళ్ల మహేష్, ఎదుగని శ్రీరాములు, మండలం అధ్యక్షుడు ప్రవీణ్ రావు,పాల్గొన్నారు.



## తల్లిదండ్రులకు పాదపూజ



**విశ్వంభర,కాటారం:** జయశంకర్ భూపాలపల్లి మహదేవపూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల సమావేశంలో భాగంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు వారి తల్లిదండ్రుల పాదాలు కడిగి పూలతో పూజ చేసి ఆ నీళ్లను తలపై చల్లుకుని, వారి ఆశీస్సులు తీసుకుని తల్లిదండ్రుల పట్ల వారికున్న ప్రేమను, భక్తిని చాటుకున్నారు. వారి తల్లిదండ్రులు పూలు,అక్షింతలు వేసి పిల్లల్ని ప్రేమగా దీవించారు. తల్లిదండ్రుల పట్ల పిల్లల్లో ప్రేమ అనుబంధం దెబ్బతింటున్న ఈరోజుల్లో మహాదేవపూర్ బాలుర పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులపట్ల పిల్లల్లో ప్రేమ ఎన్నడూ తగ్గదని వారికి చదువు చెప్పే గురువులు మరోసారి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు ఈ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు పాదపూజ కార్యక్రమం ద్వారా నిరూపించుకున్నారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యా యులు రాజిరెడ్డి, ఉపాధ్యాయులు ప్రభాకర్,తిరుపతి, రాజయ్య, దేవేందర్ శ్రీలత, లచ్చయ్య, అనిల్ కుమార్, సుధయ్య, సమ్మయ్య, షాజహా బేగం పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలి

### జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి

**విశ్వంభర, వికారాబాద్:** రోడ్డు ప్రమాదాల పైన పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి యాక్సిడెంట్లు జరగకుండా చూడాలని జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా ఎస్పి కే.నారాయణ రెడ్డి జిల్లా పోలీస్ అధికారులందరితో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ ముందుగా జిల్లాలో నమోదు అయిన కేసుల వివరాలను, పెండింగ్ కేసులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్నటువంటి కేసులను వెంటనే పూర్తి చేయాలని అట్టి కేసులను డిఎస్పి ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులు దృష్టి సారించి వాటిని వెంటనే పూర్తి చేయాలన్నారు. పోలీస్ అధికారులందరు రోడ్డు ఆక్సిడెంట్ లు, ఆత్మహత్యలు కేసులను తగ్గించుట పైన, వెహికిల్ చెకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్, మట్కా ,జూదం లాంటి అసాంఘిక కార్యకలపాలపైనా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. పాత నేరస్థులు, రౌడీ షీటర్స్ పైన ప్రత్యేక దృష్టి పెట్టి వారికి కౌన్సెలింగ్‌లు ఏర్పాటు చేయాలని తెలిపినారు.మహిళలపైనా జరుగుతున్నా నేరాలు,ఎస్సీ ఎస్టి సంబంధిత లాంటి నేరాలపైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని,డైల్ 100 ద్వారా వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ యు రవీందర్ రెడ్డి,తాండూర్, పరిగి, వికారాబాద్ డీఎస్పీ లు జిల్లా ఇన్స్పెక్టర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ అధికారులు, జిల్లా ఎస్ఐ అధికారులు,ఆర్ఐ లు,ఆర్ఎస్ఐ లు తదితరులు పాల్గొన్నారు.

## అధిక కేసుల పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాం

### రాజీపడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నాం

### వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.వి.నిర్మలా గీతాంబ




**విశ్వంభర, వరంగల్:** వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.వి.నిర్మలా గీతాంబ ,హనుమకొండ ఇంఛార్జి ప్రధాన న్యాయమూర్తి బి.అపర్ణా దేవి నిర్వహించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో ప్రధాన న్యాయమూర్తులు మాట్లాడుతూ జాతీయ ,రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలను అనుసరించి, వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తేదీ:28.09.2024 శనివారం రోజున జాతీయ లోక్ అదాలత్ ను వరంగల్, హనుమకొండ జిల్లా కోర్టులలో మరియు నర్సంపేట, పర్కాల మండల కోర్టులలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని తెలిపారు. కనుక కక్షిదారులు తమ వీలును బట్టి తమ కేసులను రాజీ కుదుర్చుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు క్రిమినల్, సివిల్ కేసులు, భూ తగాదాల కేసులు, మోటార్ వెహికిల్ యాక్సిడెంట్ కేసులు, వివాహ మరియు కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్, డిజాస్టర్ మేనేజ్మెంట్ కేసులు, ఇన్సూరెన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, విద్యుత్ చోరీ, కన్సూమర్ ఫోరమ్ కేసులు, ట్రాఫిక్ ఈ-ఛాలన్ కేసులు మరియు ప్రీ- లిటిగేషన్ కేసులు, ఇతర రాజీపడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు కక్షిదారులు హాజరు అయ్యి, తమ తమ కేసులను పరిష్కరించుకునేలా సిద్ధం కావాలని కోరారు.జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు కక్షిదారులు తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరిచి, రాజీ కుదుర్చుకుని, కోర్టుల చుట్టూ తిరగకుండా ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించాలని తెలియజేశారు. రాజీపడదగు కక్షిదారులు తమ న్యాయవాదులతో కోర్టులకు నేరుగా హాజరు కావాలని తెలియజేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయుటకు గాను ఇప్పటికే పోలీసు అధికారులతో, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతోనూ, ఎక్సైజ్ శాఖ అధికారులతో, ఇన్సూరెన్స్ అధికారులతోనూ, న్యాయవాదుల తోనూ, బ్యాంకు, చిట్ ఫండ్ మేనేజర్లతో వేరు వేరు సమావేశాలు నిర్వహించి, అధిక కేసుల పరిష్కార దిశగా చర్యలు చేపట్టాం అని తెలిపారు. ఇప్పటివరకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ లో గుర్తించబడిన కేసులలో మొత్తం 1477 రాజీపడదగు పెండింగ్ కేసులలోని కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశాం. వీటిలో క్రిమినల్ - 1366, ఎన్.ఐ.యాక్ట్ - 19, ఎం.ఎ.సి.టి.- 55, ల్యాండ్ అక్విజిషన్ -04, మనీ రికవరీ-09, అదర్ సివిల్ -44, మరియు ప్రీ-లిటిగేషన్ ఎలక్ట్రిసిటి కేసులు- 2200, బ్యాంక్ కేసులు - 1451, బి.ఎస్.యన్.ఎల్. కేసులు-212 అని తెలిపారు.హనుమకొండ జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ లో గుర్తించబడిన కేసులలో మొత్తం 1044 రాజీపడదగు పెండింగ్ కేసులలోని కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశాం. వీటిలో క్రిమినల్ - 737, ఎన్.ఐ.యాక్ట్ - 74, ఎం.ఎ.సి.టి.- 47, బ్యాంక్ రికవరీ-18, వివాహ సంబంధిత-76, అదర్ సివిల్ -92, మరియు ప్రీ-లిటిగేషన్ బ్యాంక్ కేసులు - 747, బి.ఎస్.యన్.ఎల్. కేసులు-269. అని తెలిపారు. రాజీ పడదగు కక్షిదారులు తమ వీలును బట్టి తమ కేసులను సాయంత్రం 5.00 గంటలలోపు ఏ రోజైనా రాజీ కుదుర్చుకునేలా ప్రీ-లోక్ అదాలత్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ ప్రీ-లోక్ అదాలత్ లో ప్రీ- లిటిగేషన్ కేసులు మరియు ఇతర రాజీపడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ జాతీయ లోక్ అదాలత్, ప్రీ-లోక్ అదాలత్ పట్ల ఎటువంటి సలహాలకైననూ, సందేహాలకైననూ, ఏదేని న్యాయసహాయం కొరకు అయిననూ న్యాయసేవాధికార సంస్థను ఆశ్రయించి, ఉచిత న్యాయ సలహాలు, సూచనలు పొందవలసిందిగా తెలియజేస్తున్నామన్నారు.




## శ్రీవారి భక్తులకు శుభవార్త

### తిరుమల లడ్డూకు మళ్లీ నందిని నెయ్యి

**విశ్వంభర, అమరావతి :** తిరుపతి లడ్డూ తయారీలో జంతువుల కొవ్వును వినియోగిస్తున్నారనే ఆరోపణ పెద్ద సంచలనం సృష్టించింది. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో తిరుపతి లడ్డూ కల్తీ ఆరోపణలు దేశవ్యాప్తంగా సంచలనంగా మారాయి. ఈ వివాదానికి ముందు తిరుపతి లడ్డూకు 20 ఏళ్లుగా స్వచ్ఛమైన నందిని నెయ్యి వాడేవారు. కానీ 2023లో ధరల సమస్యను కారణంగా చూపుతూ నందిని నెయ్యి సరఫరాను నిలిపివేశారు. తాజా వివాదంతో తిరుమలకు స్వచ్ఛమైన నందిని నెయ్యిని మాత్రమే వాడాలని ఏపీలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది.

తిరుపతి లడ్డూకి నందిని నెయ్యి: తిరుపతి లడ్డూ తయారీలో కర్ణాటకకు చెందిన స్వచ్ఛమైన నందిని నెయ్యి గత 20 ఏళ్లుగా వినియోగిస్తున్నారు. అయితే 2022 23లో ధర ఎక్కువగా ఉందనే కారణంతో తిరుపతికి నందిని నెయ్యి సరఫరా నిలిచిపోయింది. టీటీడీకి 201314 నుంచి 202122 వరకు 5 వేల టన్నుల నెయ్యిని కేఎంఎఫ్ సరఫరా చేసింది. 202223లో కేఎంఎఫ్ నెయ్యిని సరఫరా చేయలేదు. అధిక ధర ఉందనే కారణంగా చూపుతూ గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం నందిని నెయ్యి టెండర్‌ని తిరస్కరించింది.

కిలో నందిని నెయ్యి రూ.478: తాజా వివాదం నేపథ్యంలో 202425 సంవత్సరంలో తిరుమల తిరుపతి దేవస్థానానికి 350 మెట్రిక్ టన్నుల నందిని నెయ్యిని సరఫరా చేయాలని ఆర్డర్ ఇచ్చారు. కిలో నందిని నెయ్యిని 478 రూపాయల చొప్పున టీటీడీ KMF నుంచి నందిని నెయ్యిని కొనుగోలు చేస్తుంది. దీంతో ఇప్పుడు మళ్లీ తిరుమల లడ్డూకి నందిని నెయ్యి సువాసనలు కలవనున్నాయి. 202223 టీటీడీ టెండర్‌లో కేఎంఎఫ్ కిలో నెయ్యి ధర రూ.450గా నిర్ణయించి టెండర్ వేశారు. టెండర్‌లో, ఇతర కంపెనీలు KMF కంటే తక్కువ బిడ్ చేశాయి. దీంతో నందిని నెయ్యి బదులు టీటీడీ తక్కువ ధర వేసిన మరో కంపెనీ నుంచి నెయ్యిని కొనుగోలు చేసింది. దీంతో 2023 నుంచి కేఎంఎఫ్ నుంచి నందిని నెయ్యి కొనుగోలును టీటీడీ నిలిపివేసింది.

ఇప్పుడు 350 మెట్రిక్ టన్నుల నందిని నెయ్యి కోసం ఆర్డర్: 202425 సంవత్సరంలో తిరుమల తిరుపతి దేవస్థానం టెండర్ ద్వారా 350 మెట్రిక్ టన్నుల నందిని నెయ్యిని సరఫరా చేయాలని డిమాండ్ చేసింది. దీంతో ఇప్పుడు మళ్లీ తిరుమల లడ్డూకు నందిని నెయ్యి సరఫరా కానుంది.

## రోజాపై ఏపీ హోం మంత్రి అనిత సంచలన వ్యాఖ్యలు

**విశ్వంభర, అమరావతి :** ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజాపై సంచలన వ్యాఖ్యలు చేశారు. అప్పటి మంత్రి రోజా సెల్వమణి తిరుమల వీఐపీ టికెట్లు అమ్ముకుందని ఆరోపించారు. తిరుమల లడ్డూ కల్తీ విషయంలో జగన్ పశ్చాతాపం పడకుండా ఇంకా బుకాయిస్తున్నారని ఆరోపించారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. ఐదేండ్లలో లడ్డూ పరిమాణం, నాణ్యత, రుచి తగ్గిన మాట వాస్తవమేనని భక్తులు అనేక సార్లు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు.ఎంతో నమ్మకం, పవిత్రమైన తిరుమల వేంకటేశ్వరస్వామిని కొలిచినట్టుగానే అంతే పవిత్రత గల లడ్డూలో కల్తీకి పాల్పడి నిర్వీర్యం చేశారని ఆరోపించారు. తిరుమలలో జరిగిన అక్రమాలపై శాఖాపరమైన విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. దాని గురించి వైఎస్ జగన్ మాట్లాడకుండా కొత్తగా వందరోజుల పాలన వైఫల్యాలు అంటూ తప్పుదోవ పట్టించారని పేర్కొన్నారు.

తిరుమల స్వామివారిని రాజకీయాల్లోకి జగన్ లాగడం దుర్మార్గమని అన్నారు. తిరుమల దైవంతో పెట్టుకున్నందుకే వైసీపీకి 11 సీట్లు వచ్చాయని దుయ్యబట్టారు. ఇలాగే ప్రవర్తిస్తే జగన్ పులివెందులలో కూడా ఓడిపోతారని తెలిపారు. వందరోజుల పాలనపై , తిరుమల లడ్డూ నెయ్యి కల్తీపైనా చర్చకు దమ్ము, ధైర్యముంటే బహిరంగ చర్చకు రావాలని జగన్‌కు సవాలు విసిరారు.

## తిరుమల లడ్డూ వివాదంపై మాజీ మంత్రి అంబటి హాట్ కామెంట్స్

**విశ్వంభర, గుంటూరు :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి జగన్ పై అసత్య ఆరోపణలు చేస్తూ, ఆయనను అభాసుపాలు చేయడానికి ప్రయత్నిస్తున్నారని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. రాజకీయ కక్షతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు.

తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు ఉందని దుష్ప్రచారం చేయడం దారుణమని అంబటి అన్నారు. అది కేవలం టీడీపీ నేతల అనుమానం మాత్రమేనని... లడ్డూలో కానీ, నెయ్యిలో కానీ కల్తీ జరిగినట్టు నిరూపణ అయితే చర్యలు తీసుకోవచ్చని చెప్పారు. దేవుడి పేరు చెప్పి జగన్ పై కక్ష తీర్చుకోవద్దని అన్నారు. జగన్ పై కోపం ఉంటే మరో విధంగా తీర్చుకోవాలని చెప్పారు. చంద్రబాబు సంగతి ఆ వేంకటేశ్వరస్వామే చూస్తాడని అన్నారు.

రాష్ట్రంలో ఏం జరిగినా జగన్ పై తోసేస్తున్నారని అన్నారు. బుడమేరు, ఏలూరుకు వచ్చిన వరదలను కూడా జగపైకి నెట్టేశారని... ప్రకాశం బ్యారేజ్ ను పడవలు ఢీకొంటే దాన్ని కూడా జగన్ కుట్ర అన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఏడుకొండలవాడా క్షమించు

- పవన్ కల్యాణ్ 11 రోజులపాటు ప్రాయశ్చిత్త దీక్ష



**వి శ్వంభర, అమరావతి :** 'ఏడుకొండలవాడా.. క్షమించు' అంటూ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. 11 రోజులపాటు ప్రాయశ్చిత్త దీక్ష చేయనున్నట్లు ప్రకటించారు.

"అమృతతుల్యంగా... పరమ పవిత్రంగా భావించే తిరుమల లడ్డూ ప్రసాదం గత పాలకులు వికృత పోకడల ఫలితంగా అపవిత్రమైంది. జంతు అవశేషాలతో మాలిన్యమైంది. విశృంఖల మనస్కులే ఇటువంటి పాపానికి ఒడిగట్టగలరు. ఈ పాపాన్ని ఆదిలోనే పసిగట్టలేకపోవడం హైందవ జాతికే కళంకం.

లడ్డూ ప్రసాదంలో జంతు అవశేషాలు ఉన్నాయని తెలిసిన క్షణం నా మనసు వికలమైంది. అపరాధ భావానికి గురైంది. ప్రజా క్షేమాన్ని కాంక్షించి పోరాటంలో ఉన్న నాకు ఇటువంటి క్లేశం ఆదిలోనే నా దృష్టికి రాకపోవడం బాధించింది. కలియుగ దైవమైన బాలాజీకి జరిగిన ఈ ఘోర అపచారానికి సనాతన ధర్మాన్ని నమ్మే ప్రతి ఒక్కరూ ప్రాయశ్చిత్తం చేసుకోవలసిందే.

అందులో భాగంగా నేను ప్రాయశ్చిత్త దీక్ష చేయాలని సంకల్పించాను. 2024 సెప్టెంబర్ 22 (ఆదివారం) ఉదయం గుంటూరు జిల్లా నంబూరులోని శ్రీ దశావతార వేంకటేశ్వర స్వామి ఆలయంలో దీక్ష చేపడతాను. 11 రోజులపాటు దీక్ష కొనసాగించి అనంతరం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుంటాను. 'దేవదేవా... నీ పట్ల గత పాలకులు చేసిన పాపాలను ప్రక్షాళన చేసే శక్తిని ఇవ్వాలని వేడుకుంటాను.

భగవంతుడిపై విశ్వాసం, పాప భీతి లేనివారే ఇటువంటి అకృత్యాలకు ఒడిగడతారు. నా బాధేమిటంటే తిరుమల తిరుపతి దేవస్థానం అనే వ్యవస్థలో భాగమైన బోర్డు సభ్యులు, ఉద్యోగులు సైతం అక్కడి తప్పిదాలను కనిపెట్టలేకపోవడం, కనిపెట్టినా నోరు మెదపకపోవడం. నాటి రాక్షస పాలకులకు భయపడి మిన్నకుండిపోయారా అనిపిస్తోంది.

వైకుంఠ ధామంగా భావించే తిరుమల పవిత్రతకు, వేదాచారాలకు, ధార్మిక విధులకు కళంకం తెచ్చే విధంగా పెడపోకడలకు పాల్పడిన గత పాలకుల తీరు హిందూ ధర్మాన్ని పాటించే ప్రతి ఒక్కరినీ బాధించింది. ఇక లడ్డూ ప్రసాదం తయారీలో జంతు అవశేషాలు ఉన్న నెయ్యిని వినియోగించారనే విషయం తీవ్ర క్షోభకు గురి చేసింది. ధర్మాన్ని పునరుద్ధరించుకొనే దిశగా అడుగులు వేసే తరుణం ఆసన్నమైంది. ధర్మో రక్షతి రక్షితః" అని పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు.

## కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటు చేస్తున్నాం

### మంత్రి నారా లోకేశ్




**విశ్వంభర, అమరావతి :** పెట్టుబడుదారులు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై నేరుగా ప్రభుత్వంతో చర్చించేందుకు కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. విజయవాడలోని తాజ్ వివాంత హోటల్ లో భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన సదరన్ రీజనల్ కౌన్సిల్ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో పారిశ్రామికవేత్తలు ఎదుర్కొన్న ఇబ్బందులు, రాబోయే ఐదేళ్లలో ప్రభుత్వం నుంచి వారు ఏం ఆశిస్తున్నారో ఈ సదస్సులో చర్చించడం జరిగిందని వెల్లడించారు. ఇందుకోసం కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటుచేయాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.

పెట్టుబడుదారులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే నేరుగా ప్రభుత్వంతోనే చర్చించవచ్చని అన్నారు.. కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటుపై వారం రోజుల్లో జీవో ఇస్తామని తెలిపారు. ప్రభుత్వాలు మారవచ్చుకానీ గవర్నెన్స్ అనేది శాశ్వతంగా ఉండాలని, ఒక ప్రభుత్వం తీసుకున్న పాలసీ నిర్ణయాలు, ఒప్పందాలను వేరే ప్రభుత్వం మార్చడం వల్ల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ అభిప్రాయపడ్డారు.

ఇక, రాష్ట్రాభివృద్ధిలో సీఐఐ కీలకపాత్ర పోషించాలని ఈ సమావేశంలో మంత్రి నారా లోకేశ్ కోరారు.

విశాఖను ఐటీ హబ్ గా రూపొందించడంతో పాటు డేటా సెంటర్, ఏఐ యూనివర్సిటీని నెలకొల్పుతామన్నారు. ఆయా జిల్లాల్లో ఉన్న వనరుల ఆధారంగా పరిశ్రమలను ఏర్పాటు చేస్తామన్నారు.

నూతన ఆలోచనలతో ముందుకు వెళుతున్నామని, ఉద్యోగాల కల్పనే ఏకైక అజెండా అని పేర్కొన్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు గల విస్తృత అవకాశాలను భారత పరిశ్రమల సమాఖ్య ప్రతినిధులకు వివరించామని తెలిపారు. ఎంఎస్ఎంఈల అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తామన్నారు.

గతంలో ఏపీలో పెట్టుబడులు పెట్టిన వారికి రావాల్సిన రాయితీలు, వారితో పెట్టుబడులు పెట్టించేందుకు ఎకనామిక్ డెవలప్ మెంట్ బోర్డులో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తామని వారికి హామీ ఇచ్చామని తెలిపారు. గతంలో టీడీపీ హయాంలో ఎకనామిక్ డెవలప్ మెంట్ బోర్డు ఉండేదని, సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ ఉండేదని వెల్లడించారు.

గత ప్రభుత్వం ఈడీబీని మూసేసింది. మూసేసిన ఈడీబీని పునరుద్ధరించాం. ఈడీబీలో పనిచేసినవారందరూ పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయారు. వారందరూ ఈడీబీలో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ఒక యంగ్ ఐఏఎస్ ఆఫీసర్ ను కూడా ఈడీబీ సీఈవోగా నియమించడం జరిగిందని పేర్కొన్నారు.

## హస్త కళాకారులపై ఉదారత చాటుకున్న పవన్ కళ్యాణ్



**విశ్వంభర, అమరావతి :** జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. లేపాక్షి సంస్థకు చెందిన కళాకృతులు, కలంకారీ వస్త్రాలకు మరింత గుర్తింపు తెచ్చేందుకు నిర్ణయించారు. ఇందుకుగాను ప్రభుత్వం సొమ్ముతో పాటు తన సొంత సొమ్మును కేటాయించనున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. రాష్ట్ర ప్రభుత్వంతో సమావేశాలు, ప్రభుత్వం నిర్వహించే వేడుకల్లో పాల్గొనేందుకు రాష్ట్ర అతిథుల హోదాలో వచ్చే ప్రముఖులు, ప్రతినిధులను గౌరవించి, సత్కరిస్తారు. అదేవిధంగా మన రాష్ట్రం తరపున ఇతర రాష్ట్రాలకుగానీ, దేశ రాజధానికి ప్రభుత్వం తరపున వెళ్లినప్పుడు మర్యాదపూర్వకంగా జ్ఞాపికలు తీసుకెళ్లి ప్రధానం చేస్తుంటారు. వీటి విషయంలో పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. లేపాక్షి సంస్థలో ఉన్న కళాకృతులను పవన్ కల్యాణ్ పరిశీలించారు. శ్రీకాళహస్తి పెన్ కలంకారీ వస్త్రాలు, నరసాపురం లేసు, కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలు, కొండపల్లి బొమ్మలతో చేసిన దశావతారాలు, ధర్మవరం తోలుబొమ్మలు, బొబ్బిలి వీణ జ్ఞాపికలు, చిత్తూరు కొయ్య కళాకృతులూ, సవర గిరిజనులు వేసిన చిత్రాలు, రత్నం పెన్స్, దుర్గి రాతి బొమ్మలు, అరకు కాఫీ, మంగళగిరి శాలువాలు.. ఇలా పలు కళాకృతులు పరిశీలించారు. ఎంపిక చేసిన వాటితో గిఫ్ట్ హ్యాంపర్ సిద్ధం చేయించి వాటిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్ర, అందులో కళాకృతుల వివరాలతో కూడిన కార్డు ఉంచాలని పవన్ కల్యాణ్ అధికారులకు సూచించారు. వీటిని.. మన రాష్ట్రానికి వచ్చే అతిథులకు, ప్రతినిధులకు, ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొనేవారికి రాష్ట్ర హస్త కళాకారులు రూపొందించిన కళాకృతులు, కలంకారీ వస్త్రాలు ఇచ్చి సత్కరించాలని నిర్ణయించారు. తద్వారా మన రాష్ట్ర కళా సంపదకు ప్రాచుర్యం అందించడంతోపాటు హస్త కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుందని పవన్ అభిప్రాయ పడ్డారు.

అయితే, అతిథులకు గౌరవార్థం ఇచ్చే జ్ఞాపికలు, శాలువాలకు శాఖాపరంగా బడ్జెట్ ఉంటుంది. పవన్ కళ్యాణ్ తన శాఖకు కేటాయించిన సంబంధిత బడ్జెట్ నుంచి 40 శాతం మాత్రమే తీసుకొని మిగిలిన 60శాతం తన సొంత సొమ్మును జోడించి కళాకృతులతో కూడిన గిఫ్ట్ హ్యాంపర్స్ సిద్ధం చేయాలని తన పేషీ అధికారులను ఆదేశించారు. పవన్ నిర్ణయం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలాఉంటే.. పవన్ తన కుమార్తె ఆద్యతో కలిసి లేపాక్షి సంస్థ ప్రదర్శించిన కళాకృతులను తిలకించారు. కుమార్తెకు ఇష్టమైన వాటిని సొంత డబ్బులు చెల్లించి పవన్ కొనుగోలు చేశారు.



## టీటీడీలో అవినీతికి పాల్పడ్డారు..

### వైసీపీపై వర్ల రామయ్య ఫైర్

**విశ్వంభర, అమరావతి :** జగన్ పాలనలో టీటీడీలో చాలా అవినీతికి పాల్పడి అందినంత దోచుకున్నారని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఆరోపించారు. వెంకటేశ్వర స్వామివారి పట్ల జగన్ చేసిన నికృష్ట కార్యానికి హైందవ భక్తులందరూ భగ్గుమంటున్నారని చెప్పారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో ప్రపంచ వ్యాప్తంగా అందరి వేళ్లూ జగన్ వైపు చూపిస్తుంటే కంగారులో మీడియా సమావేశం పెట్టి చంద్రబాబు పాలనపై ధ్వజమెత్తడం ఆయన చేస్తున్న డైవర్ట్ పాలిటిక్స్ అని వర్ల రామయ్య మండిపడ్డారు.

**జగన్‌ది అవినీతి పరిపాలన..**

"జగన్‌ది అవినీతి పరిపాలన, చంద్రబాబుది ధర్మ పాలన. నీ పాలనలో అష్టకష్టాలు, చంద్రబాబు 100 రోజుల పాలనతో ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెరిగింది. చంద్రబాబుది డైవర్షన్ పాలిటిక్స్ అని జగన్ నోటికొచ్చినట్లు మాట్లాడటం సబబు కాదు. వెంకటేశ్వర స్వామివారితో పెట్టుకుంటే బతికి బట్టకట్టలేరనే విషయం జగన్‌కు కూడా బాగా తెలుసు'' అని వర్ల రామయ్య అన్నారు.

**జగన్ బహిరంగ చర్చకు రావాలి...**

"తిరుపతి లడ్డూల్లో వాడే నెయ్యి కల్తీపై సమాధానం చెప్పకుండా చంద్రబాబు పాలన సరిగా లేదనడం అర్థంలేని మాట. దొంగే దొంగ, దొంగ అని అరచినట్లుంది జగన్ తీరు. మీ 100 రోజుల పరిపాలన, మా 100 రోజుల పరిపాలనపై సవాల్ విసురుతున్నాను బహిరంగ చర్చకు జగన్ రావాలి. బాలీవుడ్ నటి జత్వానీ కేసులో ఐపీఎస్‌లపై చర్యలు తీసుకున్నాం. దీన్ని డైవర్ట్ చేయడానికి అనడం అవివేకం. ఎస్ఐ ఛేదించాల్సిన జత్వానీ కేసును డీఐజీ ఇన్వెస్టిగేషన్‌కు.. అదీ విమానంలో వెళ్లడాన్ని మీరు సమర్థిస్తారా? జగన్! ప్రపంచమే పొగిడిన రామోజీరావులాంటి వ్యక్తిని మీరు కించపరుస్తారా? డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విదేశీ విద్య విధానానికి ఆ పేరు తీసేసి నువ్వు ఉగ్రవాదివి అనిపించుకున్నావ్. మీ మొదటి 100 రోజుల పాలనలో కేవలం 250 రూపాయలు పెన్షన్ పెంచడం తప్ప ఏమీ చేయలేదు. చంద్రబాబు మొదటి రోజునే వెయ్యి రూపాయలు పెంచి పాత బకాయితో సహా ఇచ్చిన ఘనత ఆయనది. వృద్ధుల కళ్లల్లో చంద్రబాబు ఆనందం చూశారు'' అని వర్ల రామయ్య తెలిపారు.

**వైవీ సుబ్బారెడ్డి బాక్సైట్ మాఫియా నడిపారు...**

"బమిడిపల్లిలో అక్రమంగా బాక్సైట్ మాఫియా నడిపిన వైవీ సుబ్బారెడ్డిని విశిష్టమైన భక్తిపరుడని జగన్ పేర్కొనడం విడ్డూరంగా ఉంది. టీటీడీలో కరుణాకర్ రెడ్డి అనే నాస్తికుడిని ఛైర్మన్‌గా పెట్టడం విడ్డూరం. ఆయన ఏరకంగా విశిష్ట వ్యక్తో జగన్ హైందవ భక్తులకు చెప్పాలి. టీటీడీ ఈవోగా చేసిన ధర్మారెడ్డి కూడా విదేశాలకు పారిపోయే ప్రమాదం ఉంది. ప్రభుత్వం జాగ్రత్తపడాలి. అమెరికాలోని శ్వేత సౌధానికి ధీటైన బెంగుళూరులోని జగన్ ప్యాలెస్‌ను చూసుకునే వ్యక్తికి టీటీడీ బాధ్యతలు అప్పగించడంతో ఆయన ఏ విధంగా విశిష్ట వ్యక్తి అవుతాడో తెలపగలరా? కల్తీ నెయ్యి కుంభకోణంలో స్వామి ఆగ్రహానికి గురవుతున్నానని భయపడి నేడు జగన్ హడావుడిగా మీడియా సమావేశం పెట్టారు. రాష్ట్రంలో కల్తీ సారా తెచ్చినట్లు.. కల్తీ నెయ్యితో తిరుపతి లడ్డూలు చేసి తిరుపతి పవిత్రతను అభాసుపాలు చేశారు. కల్తీ నెయ్యి కేసులో దోషి జగనే, కనుక కోట్లాది హైందవ భక్తుల వేళ్లన్నీ ఆయన వైపే చూపిస్తున్నాయి'' అని వర్ల రామయ్య సంచలన ఆరోపణలు చేశారు.

# వాస్తవాలను నిగ్గు తేల్చండి

- తిరుపతి లడ్డూ వివాదంపై సీబీఐ విచారణ చేపట్టాలి
- గవర్నర్‌ను కలిసిన వైఎస్ షర్మిల



**విశ్వంభర, అమరావతి :** తిరుమల లడ్డూ వివాదం దేశవ్యాప్తంగా రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ విషయంలో తాజాగా వైఎస్ షర్మిల టీడీపీ వర్సెస్ వైసీపీ పోరులోకి దిగారు. తిరుమలను అపవిత్రం చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తిరుమల లడ్డూపై సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు ఏపీలో రాజకీయంగా దుమారం రేపాయి. చంద్రబాబు చేసిన ఆరోపణలపై వైసీపీ ఘాటుగా స్పందించింది. గతంలో టీటీడీ ఛైర్మన్లుగా సేవలు అందించిన వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిలు తీవ్రంగా స్పందించారు. ఇదే అంశంపై మాజీ సీఎం జగన్ కూడా మీడియాతో మాట్లాడారు. టీటీడీ ఈవో మీడియా సమావేశం నిర్వహించి నెయ్యి కల్తీ జరిగిందని ల్యాబ్ రిపోర్టులో తేలినట్లు స్పష్టం చేశారు. దీంతో తిరుమల లడ్డూ వ్యవహారం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ క్రమంలో తిరుమల లడ్డూ కల్తీ వివాదంపై వైఎస్ షర్మిల స్పందించారు.

**తిరుమలను అపవిత్రం చేశారు**

తిరుమలను అపవిత్రం చేస్తూ హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా టీడీపీ, వైసీపీ నీచ రాజకీయాలు చేస్తున్నాయన్నాయని షర్మిల ఆరోపించారు. సీఎం హోదాలో.. లడ్డూ ప్రసాదంలో నెయ్యికి బదులు జంతువుల కొవ్వులు వాడారని చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు తిరుమల పవిత్రతను, ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయన్నారు. కోట్లాది మంది హిందువులు ఆరాధించే ఆరాధ్యదైవం శ్రీవారిని కించపరుస్తున్నారని షర్మిల ఆక్షేపించారు. 'చంద్రబాబును డిమాండ్ చేస్తున్నాం.. మీ ఆరోపణల్లో రాజకీయ కోణం లేకుంటే.. సెంటిమెంట్‌తో రాజకీయాలు ఆడాలనే ఉద్దేశ్యం మీకు లేకుంటే.. నిజంగా నెయ్యికి బదులు జంతువుల కొవ్వులు వాడితే.. వెంటనే ఉన్నత స్థాయి కమిటీ వేయండి. సీబీఐతో విచారణ జరిపించండి. ఘోరమైన పాపం, ఘోరమైన తప్పు చేసిన నీచుడు ఎవరో కనుక్కోండి. మీ వ్యాఖ్యలకు కట్టుబడి, నిజానిజాలు తెలుసుకోవాలని ఏపీ కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది'' అని వైఎస్ షర్మిల ట్వీట్ చేశారు.

**గవర్నర్ తో షర్మిల భేటి**

ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సాయంత్రం 5గంటలకు రాజ్ భవన్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. తిరుమల లడ్డూ వివాదంపై సీబీఐ విచారణకు ఆదేశించేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందించారు. సీబీఐ ఎంక్వైరీకి రికమెండ్ చేయాలని ఆమె గవర్నర్‌ను కోరారు. ఆధారాలతో నేరం రుజువైతే రాజకీయాలకతీతంగా, స్థాయితో సంబంధం లేకుండా వారిని కఠినంగా శిక్షించాలని షర్మిల డిమాండ్ చేశారు. తిరుమల ప్రసాదంపై సీఎం చేసిన వ్యాఖ్యలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కూడా స్పందించింది. రాజకీయ దురుద్దేశంతోనే చంద్రబాబు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. ఆయన వ్యాఖ్యలు దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. దీనిపై ఆమె మాట్లాడుతూ.. తిరుపతి లడ్డూ ప్రసాదంలో జరిగిన కల్తీ అంశం మీద గవర్నర్ అబ్దుల్ నజీర్ ను కలిశామన్నారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలకు సంబంధించిన విషయం ఇది, చాలా సెంటిమెంట్ అంశం అని వివరించామన్నారు. ఏ మతమైనా గొప్పది, ఏ ధర్మం అయినా గొప్పది. అన్ని మతాలను గౌరవించాలన్నారు. కోట్లాది మంది ప్రజలు ఇప్పుడు బాధలో ఉన్నారు. రెండు అంశాలు చాలా స్పష్టంగా ఉన్నాయి. ఎన్ డీడీబీ రిపోర్ట్ ప్రకారం లడ్డూ లో వాడే నెయ్యిలో కల్తీ జరిగింది. ఫిష్, బీఫ్, పిగ్ కొవ్వుల నూనె ఉందని తేలింది. భక్తులకు పంపిణీ చేసే నెయ్యి 320 కే కొనడం ఏంటంటూ పీసీసీ చీఫ్ షర్మిల ప్రశ్నించారు. స్వామి ప్రసాదానికి వాడే నెయ్యి 16 వందలకు కొంటున్నారని తెలిపారు. స్వామి ప్రసాదాన్ని అంత రేటుకి కొని భక్తులకు ఇచ్చే లడ్డూల్లో తక్కువ రేటు నెయ్యి వాడతారా? 320 కి కొనేది నెయ్యినా ? లేక నూనేనా ? ఇంకా ఏమైనా ఉందా ? ఇక్కడే అసలు విషయం తెలుస్తుందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

జులై 23 న రిపోర్ట్ వస్తే చంద్రబాబు ఇంతకాలం ఎందుకు దాచారు. లడ్డూ కల్తీ పై సమగ్ర దర్యాప్తు జరగాలి. రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు చేసినా కూడా కేంద్ర సంస్థలతో కూడా దర్యాప్తు చేయించాలని కోరారు. దీని కోసమే గవర్నర్‌ను కలిశామని విరించారు వైఎస్ షర్మిల. లడ్డూ వివాదం మీద సీబీఐతో విచారణ చేయించాలని కోరామన్నారు. లడ్డూ కల్తీ పై భాద్యులు ఎవరో తేల్చాలన్నారు. స్వామి వారి ఆదాయం దాదాపు ఏడాదికి మూడు వేల కోట్లకు పైగానే ఉంటుంది. ఆయన సంస్థల విలువ మూడు లక్షల కోట్లకు పైనే.. ప్రపంచలోనే వేంకటేశ్వరుడు అత్యధిక ధనవంతుడు. మరి అలాంటి ఆయన లడ్డూను కల్తీ చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది ? అంటూ షర్మిల మండిపడ్డారు. వైసీపీకి దర్యాప్తు చేయాలని అడిగే హక్కు లేదు. కల్తీ జరిగింది వాళ్ల హయాంలోనే.. వాళ్లే తక్కువ కోడ్ చేసిన కంపెనీకి ఎందుకు కాంట్రాక్టు ఇచ్చారు ? 320 కి నెయ్యి వస్తుందో, నూనె వస్తుందో తెలియదా ? మరీ అంతగా తెలియకుండా ఉన్నారా అంటూ మండిపడ్డారు. అందుకే లడ్డూ వివాదంపై విచారణ పూర్తి స్థాయిలో జరగాలి. దోషులుగా తేలిన వారికి శిక్ష పడాలి అన్నారు.

# అదృష్టం వల్ల బతికిపోయా..

## యువీ 7 సిక్స్‌లు కొట్టేవాడు : స్టువర్ట్ బ్రాడ్



**విశ్వంభర, క్రీడావిభాగం :** ఒకే ఓవర్‌లో యువరాజ్ సింగ్ బాదిన ఆరు సిక్సర్ల ఊచకోతకు గురువారంతో సరిగ్గా 17 ఏళ్లు. ఈ నేపథ్యంలో యువరాజ్ బ్యాటు వేటుకు బలి అయిన ఇంగ్లండ్ మాజీ ఫాస్ట్ బౌలర్ స్టువర్ట్ బ్రాడ్ స్పందించాడు. ట్రెంట్‌బ్రిడ్జ్ వేదికగా ఇంగ్లండ్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య జరిగిన తొలి వన్డేలో వ్యాఖ్యాతగా ఉన్న సమయంలో యువీ మిగిల్చిన పీడ కల గురించి మాట్లాడాడు. యువరాజ్ సింగ్ విధ్వంసానికి సంబంధించిన వీడియోను ఆ తర్వాత ఎన్నడూ చూడలేదని స్టువర్ట్ బ్రాడ్ తెలిపాడు. అయితే ఆ ఓవర్‌లో పొరపాటును నో బాల్ పడితే.. దాన్ని కూడా యువీ సిక్సర్‌గా మలిచేవాడని, అంతటి ఊపులో యువరాజ్ ఉన్నాడని అన్నాడు. అదృష్టవశాత్తు ఆ ఓవర్‌లో నో బాల్ వేయలేదని బ్రాడ్ పేర్కొన్నాడు.

2007 టీ20 ప్రపంచకప్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో బ్రాడ్ వేసిన 19వ ఓవర్‌లో యువరాజ్ అన్ని బంతుల్ని సిక్సర్లుగా మలిచిన సంగతి తెలిసిందే. ఈ అపూర్వ ఘట్టాన్ని భారత క్రికెట్ అభిమానులు అంత సులువుగా మరిచిపోలేదరు. 2007 సెప్టెంబర్ 19న ఈ విధ్వంసం జరిగింది. యువరాజ్‌ను లక్ష్యంగా చేసుకుని ఫ్లింటాఫ్ చేసిన కవ్వింపులు స్టువర్ట్ బ్రాడ్‌కు శాపంగా మారింది. చరిత్రకు నాంది పలికింది.

టీ20ల్లో ఒకే ఓవర్‌లో ఆరు సిక్స్‌లు కొట్టిన తొలి బ్యాటర్‌గా యువీ ఆ రోజు చరిత్ర సృష్టించాడు. అలాగే అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ సాధించిన ఆటగాడిగా రికార్డులకెక్కాడు. ఆ మ్యాచ్‌లో 17వ ఓవర్లో యువరాజ్ క్రీజులోకి అడుగుపెట్టాడు. ఆ తర్వాత ఫ్లింటాఫ్ బౌలింగ్‌లో యువీ రెండు ఫోర్లు బాదాడు. అనంతరం యువీని ఫ్లింటాఫ్ కవ్వించాడు. దీంతో కోపంతో రగిలిపోయిన యువరాజ్ తర్వాతి ఓవర్‌లో పెను విధ్వంసం సృష్టించాడు.

బ్రాడ్ వేసిన మొదటి బంతిని డీప్ వికెట్‌కు, లాంగాన్‌కు మధ్యగా సిక్సర్ బాదాడు. రెండో బంతిని ఫ్లిక్‌తో డీప్ మీదుగా స్టాండ్స్‌లో పడేశాడు. ఇక తర్వాత ఎక్స్‌ట్రా కవర్స్, బ్యాక్‌వర్డ్ పాయింట్, ఓవర్ మిడ్‌వికెట్ మీదుగా సిక్సర్ల వర్షం కురిపించాడు.ఆఖరి బంతిని వైడ్ మిడాన్ మీదుగా సిక్స్ కొట్టి యువీ చరిత్ర సృష్టించాడు.

## రాజస్థాన్ రాయల్స్ బ్యాటింగ్ కోచ్‌గా విక్రమ్ రాథోడ్



**విశ్వంభర, క్రీడావిభాగం :** ఐపీఎల్‌లోకి రీఎంట్రీ ఇచ్చిన టీమిండియా మాజీ ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ తన వ్యూహాలు మొదలుపెట్టాడు. రాజస్థాన్ రాయల్‌స్‌ను బలోపేతం చేయడానికి చర్యలు వేగవంతం చేశాడు. భారత్ టీ20 వరల్డ్ కప్ గెలవడంలో తనతో పాటు కీలక పాత్ర పోషించిన మాజీ బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్‌ను రాజస్థాన్ ఫ్రాంచైజీలోకి ఆహ్వానించాడు. ద్రవిడ్ సూచన మేరకు విక్రమ్ రాథోడ్‌ను బ్యాటింగ్ కోచ్‌గా రాజస్థాన్ రాయల్స్ నియమించింది. ఈ విషయాన్ని రాజస్థాన్ రాయల్స్ సోషల్ మీడియా వేదికగా శుక్రవారం ప్రకటించింది. రాజస్థాన్ రాయల్‌స్‌కు విక్రమ్ రాథోడ్ వస్తున్నాడని వెల్లడించింది. కొత్త బాధ్యతలపై విక్రమ్ స్పందించాడు. రాయల్స్ ఫ్యామిలీలో భాగమవ్వడం సంతోషంగా ఉందని తెలిపాడు. ద్రవిడ్‌తో కలిసి మళ్లీ పనిచేయడం, యువ క్రికెటర్లతో ముందుకు వెళ్లడం ఉత్తేజకరంగా ఉందని అన్నాడు. టీమ్ విజన్‌ను మరింత ముందుకు తీసుకెళ్తానని, టాప్ క్లాస్ ప్లేయర్లను రాజస్థాన్ రాయల్‌స్‌కు, భారత్‌కు అందిస్తూ ఛాంపియన్స్‌గా నిలవడమే తమ లక్ష్యమని విక్రమ్ పేర్కొన్నాడు.

టీ20 వరల్డ్ కప్ విజేత టీమిండియాకు విక్రమ్ రాథోడ్ బ్యాటింగ్ కోచ్‌గా పనిచేసిన సంగతి తెలిసిందే. 2012లో విక్రమ్ జాతీయ సెలక్టర్‌గానూ సేవలు అందించాడు. అంతర్జాతీయ క్రికెట్ అనుభవం తక్కువగా ఉన్నప్పటికీ పరిస్థితులకు తగ్గట్లుగా ఆడేలా బ్యాటర్లను సిద్ధం చేయడంలో విక్రమ్ రాథోడ్ సిద్ధహస్తుడు. అందుకే విక్రమ్‌ను ద్రవిడ్ తన సహాయక బృందంలో చేర్చుకున్నట్లు తెలుస్తోంది. భారత్ తరపున విక్రమ్ ఆరు టెస్టులు ఆడాడు.

గతంలో తాను కోచ్‌గా పనిచేసిన రాజస్థాన్ రాయల్‌స్‌కు హెడ్ కోచ్‌గా ద్రవిడ్ మరోసారి బాధ్యతలు అందుకున్న విషయం తెలిసిందే. టీ20 వరల్డ్ కప్ ముగిసిన అనంతరం భారత జట్టు కోచ్ పదవి నుంచి తప్పుకున్న ద్రవిడ్ రాజస్థాన్ కోచ్‌గా తన యాక్షన్ మొదలుపెట్టాడు. 2011 నుంచి 2015 మధ్య రాజస్థాన్‌కు కెప్టెన్‌గా, కోచ్‌గా ద్రవిడ్ వ్యవహరించాడు. 2013లో ఆటకు గుడ్‌బై చెప్పి 2014 నుంచి పూర్తిగా కోచింగ్ బాధ్యతలు చూసుకున్నాడు.కాగా, గత సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించినప్పటికీ ఫైనల్స్‌కు క్వాలిఫై కాలేకపోయింది. క్వాలిఫైయర్ 2లో సన్‌రైజర్స్ హైదరాబాద్ చేతిలో ఓటమిపాలైంది.

## గిల్, పంత్ సెంచరీలు

# విజయం దిశగా భారత్



**విశ్వంభర, క్రీడావిభాగం :** చెపాక్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో భారత్ విజయం దిశగా సాగుతోంది. మరో ఆరు వికెట్లు సాధిస్తే గెలుపు లాంఛనమవుతుంది. రవిచంద్ర్ అశ్విన్ (3/63) ధాటికి.. మూడో రోజు ఆట ముగిసేసరికి బంగ్లాదేశ్ రెండో ఇన్నింగ్స్‌లో నాలుగు వికెట్లకు 158 పరుగులు చేసింది. విజయానికి బంగ్లాదేశ్ 357 పరుగుల దూరంలో ఉంది. వెలుతురులేమి కారణంగా శనివారం ఆట కాసేపు ముందుగా ముగిసింది.

515 పరుగుల భారీ లక్ష్యంతో ఛేదనకు దిగిన బంగ్లాదేశ్ నిలకడగా ఇన్నింగ్స్ ఆరంభించింది. బంగ్లా ఓపెనర్లు జకీర్ హసన్ (33; 47 బంతుల్లో, 5 ఫోర్లు, 1 సిక్సర్), షాద్మాన్ ఇస్లామ్ (35; 68 బంతుల్లో, 3 ఫోర్లు) తొలి వికెట్‌కు 62 పరుగులు జోడించారు. రెండో సెషన్ ఆఖర్లో బ్యాటింగ్‌కు వచ్చిన వీరద్దరు భారత బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. ఆఖరి సెషన్ మొదలైన కాసేపటికే బంగ్లాదేశ్‌ను బుమ్రా దెబ్బకొట్టాడు. జకీర్‌ను పెవిలియన్‌కు చేర్చాడు. ఆ తర్వాత వికెట్ల వేటను అశ్విన్ ప్రారంభించాడు. కుదురుకున్న బ్యాటర్లను తెలివిగా క్రమం తప్పకుండా ఔట్ చేశాడు. అయితే వికెట్లు పడుతున్నా బంగ్లా బ్యాటర్లు కాస్త దూకుడుగా బ్యాటింగ్ చేయడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో బంగ్లా కెప్టెన్ నజ్ముల్ హొస్సేన్ షాంటో (51 బ్యాటింగ్; 60 బంతుల్లో, 4 ఫోర్లు, 3 సిక్సర్లు) అర్ధశతకం చేశాడు.

అయితే భారత బౌలర్లను కాచుకుని రెండు రోజులు బంగ్లా బ్యాటర్లు ఏ మేరకు నిలుస్తారనేదే ఆసక్తికరం. చివరి రెండు రోజుల ఆటలో వరుణుడు ఎంట్రీ ఇచ్చే అవకాశం ఉంది. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 81/3తో మూడో రోజు ఆటను ప్రారంభించిన టీమిండియా రెండో ఇన్నింగ్స్‌ను 287/4 స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. శుభ్‌మన్ గిల్ (119 నాటౌట్; 176 బంతుల్లో, 10 ఫోర్లు, 4 సిక్సర్లు), రిషభ్ పంత్ (109; 128 బంతుల్లో, 13 ఫోర్లు, 4 సిక్సర్లు) శతకాలతో కదం తొక్కారు.

పంత్ 124 బంతుల్లో, గిల్ 161 బంతుల్లో మూడంకెల స్కోరు అందుకున్నారు. కేఎల్ రాహుల్ (22 నాటౌట్; 19 బంతుల్లో, 4 ఫోర్లు) అజేయంగా నిలిచాడు. బంగ్లా బౌలర్లలో మెహది హసన్ మిరాజ్ రెండు వికెట్లు, తస్కిన్, నహిద్ తలో వికెట్ తీశారు. కాగా, మొదటి ఇన్నింగ్స్‌లో భారత్ 376 పరుగులు భారీ స్కోరు చేసింది. రవిచంద్రన్ అశ్విన్ (113), రవీంద్ర జడేజా (86) సత్తాచాటారు. హసన్ మహ్మద్ (5/83) అయిదు వికెట్లు తీశాడు. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన బంగ్లాదేశ్ 149 పరుగులకే కుప్పకూలింది. షకిబ్ అల్ హసన్ (32) టాప్ స్కోరర్. జస్ప్రీత్ బుమ్రా (4/50) నాలుగు వికెట్లు తీశాడు.

## చరిత్ర సృష్టించిన అఫ్గానిస్థాన్

# సౌతాఫ్రికాపై వన్డే సిరీస్ కైవసం



**విశ్వంభర, క్రీడావిభాగం :** సంచలనాలకు కేరాఫ్ అడ్రస్ అయిన అఫ్గానిస్థాన్ అద్భుత విజయం సాధించింది. మరో మ్యాచ్ మిగిలుండగానే దక్షిణాఫ్రికాను చిత్తుగా ఓడించి 20తో వన్డే సిరీస్‌ను కైవసం చేసుకుంది. షార్జా వేదికగా జరిగిన రెండో వన్డేలో 177 పరుగుల భారీ తేడాతో అఫ్గానిస్థాన్ రికార్డు విజయం సాధించింది. సౌతాఫ్రికాపై తొలిసారి ద్వైపాక్షిక సిరీస్‌ను గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన అఫ్గానిస్థాన్ నిర్ణీత 50 ఓవర్లలో నాలుగు వికెట్లకు 311 పరుగులు చేసింది. గుర్బాజ్ (105; 110 బంతుల్లో, 10 ఫోర్లు, 3 సిక్సర్లు) శతకంతో చెలరేగాడు. అజ్మతుల్లా (86; 50 బంతుల్లో, 5 ఫోర్లు, 6 సిక్సర్లు) ధనాధన్ ఇన్నింగ్స్ ఆడాడు. రహ్మత్ (50; 66 బంతుల్లో, 2 ఫోర్లు) అర్ధశతకంతో ఆకట్టుకున్నాడు. ఎంగిడి, బర్గర్, పీటర్, మార్‌క్రమ్ తలో వికెట్ తీశారు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన అఫ్గాన్‌కు శుభారంభం దక్కింది. రియాజ్ హసన్ (29; 45 బంతుల్లో, 1 ఫోర్, 1 సిక్సర్)తో కలిసి గుర్బాజ్ తొలి వికెట్‌కు 88 పరుగులు జోడించారు.

రియాజ్ ఔటైనప్పటికీ రహ్మత్‌తో కలిసి గుర్బాజ్ స్కోరుబోర్డు ముందుకు నడిపించాడు. వన్డేల్లో ఏడో శతకాన్ని అందుకున్నాడు. అయితే సెంచరీ సాధించిన కాసేపటికే పెవిలియన్‌కు చేరాడు. అనంతరం అజ్మతుల్లా క్రీజులోకి వచ్చిన తర్వాత అఫ్గాన్ ఇన్నింగ్స్ రూపురేఖలు మారిపోయాయి. అజ్మతుల్లా బౌండరీలు, సిక్సర్లతో హోరెత్తించి జట్టు స్కోరును 300+ను దాటించాడు.

అనంతరం 312 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా 34.2 ఓవర్లలో 134 పరుగులకే ఆలౌటైంది. బర్త్‌డే బాయ్ రషీద్ ఖాన్ (5/19) అయిదు వికెట్లు, ఖరోటె (4/26) నాలుగు వికెట్లతో సౌతాఫ్రికా పతనాన్ని శాసించారు. కెప్టెన్ బవుమా (38; 47 బంతుల్లో, 4 ఫోర్లు, 1 సిక్సర్) టాప్ స్కోరర్. టోని డిజోర్జి (31; 44 బంతుల్లో, 1 ఫోర్, 2 సిక్సర్లు), మార్‌క్రమ్ (21; 30 బంతుల్లో, 1 ఫోర్), రీజా హెండ్రిక్స్ (17; 34 బంతుల్లో, 1 ఫోర్) మాత్రమే రెండంకెల స్కోరు అందుకున్నారు. సిరీస్‌లో మిగిలిన నామమాత్రపు ఆఖరి వన్డే ఆదివారం జరగనుంది.

## కోహ్లీ ఆఫ్ స్పిన్నర్లకు భయపడకు

## అటాక్ చెయ్ : రవిశాస్త్రి



**విశ్వంభర, క్రీడావిభాగం :** బంగ్లాదేశ్‌తో చెన్నైలో జరుగుతున్న తొలి టెస్టులో టీమిండియా స్టార్ బ్యాటర్ కోహ్లీ తడబడ్డాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఆరు పరుగులు మాత్రమే చేసిన కోహ్లీ.. రెండో ఇన్నింగ్స్‌లో 17 పరుగులు చేసి ఆఫ్ స్పిన్నర్ మెహిదీ హసన్ మిరాజ్ బౌలింగ్‌లో పెవిలియన్ చేరాడు. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి సలహా ఇచ్చాడు.

స్పిన్నర్ల బౌలింగ్‌లో కాళ్లు కదిపేందుకు, ఏరియల్ షాట్లు ఆడేందుకు భయపడొద్దని సూచించాడు. క్రీజులో మంచి రిథమ్‌తోనే ఉన్నట్టు కనిపించిన విరాట్ వికెట్ల ముందు దొరికిపోయాడు. తన అవుట్‌పై డీఆర్ఎస్‌కు వెళ్లకుండానే పెవిలియన్ చేరాడు. అయితే, బంతి ప్యాడ్లను తాకడానికి ముందు బ్యాట్‌ను తాకినట్టు రీప్లేలో కనిపించింది.

కోహ్లీ రెండుమూడేళ్లుగా స్పిన్నర్లకు దొరికిపోతున్నాడని శాస్త్రి పేర్కొన్నాడు. అయినప్పటికీ చాలానే పరుగులు చేశాడని గుర్తు చేసుకున్నాడు. పిచ్‌పై సమయానుకూలంగా కదలాలని, ఈ విషయంలో భయపడకూడదని చెప్పాడు. స్పిన్నర్లను కుదురుకోకుండా చేయాలని సూచించాడు. పిచ్‌పైకి వచ్చి ఏరియల్ షాట్లు ఆడాలని పేర్కొన్నాడు.

ఇండియాలో కొన్ని పిచ్ లపై పరుగులు సాధించడం అనుకున్నంత సులభం కాదని, ఫస్ట్ ఇన్నింగ్స్‌లో శుభమన్ గిల్ లెగ్ సైడ్ వైడ్ బంతికి క్యాచ్ ఇచ్చి ఫన్నీగా అవుటయ్యాడని గుర్తు చేసుకున్నాడు. ఇలాంటి బంతుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించాడు. ఈ సమస్యకు పరిష్కారం కనుగొని ఏది పనిచేస్తుందనుకుంటే దానినే పాటించాలని రవిశాస్త్రి పేర్కొన్నాడు.

2021 నుంచి కోహ్లీ ఇప్పటి వరకు ఆసియాలో 14 టెస్టుల్లో 23 ఇన్నింగ్స్‌లు ఆడి 29.72 సగటుతో 654 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, రెండు అర్ధ సెంచరీలున్నాయి. ఈ కాలంలో కోహ్లీ టెస్టు ప్రదర్శన చాలా పేలవంగా ఉంది.

# షకీబ్ అరుదైన రికార్డు




**విశ్వంభర, క్రీడావిభాగం :** భారత్ బంగ్లాదేశ్ టెస్టు మ్యాచ్‌లో మూడో రోజు ఆట ముగిసేసరికి టీమ్‌ఇండియా 356 పరుగుల లీడ్‌లో కొనసాగుతోంది. సెకండ్ ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్ ప్రస్తుతం 158 4స్కోర్‌తో ఉంది. క్రీజులో నజ్ముల్ షాంటో (51 పరుగులు), షకీబ్ అల్ హసన్ (5 పరుగులు) ఉన్నారు. ఈ నేపథ్యంలో బంగ్లా సీనియర్ ప్లేయర్ షకీబ్ ఓ అరుదైన ఘనత సాధించాడు. బంగ్లాదేశ్ క్రికెట్ చరిత్రలో దేశం తరపున టెస్టు మ్యాచ్ ఆడిన అతి పెద్ద వయస్కుడిగా షకీబ్ నిలిచాడు. ప్రస్తుతం జరుగుతున్న టెస్టులో 37 ఏళ్ల 181 రోజుల వయసులో షకీబ్ శనివారం మైదానంలో అడుగుపెట్టాడు. ఈ క్రమంలో మహ్మద్ రఫీక్ పేరిట ఉన్న రికార్డుని అధిగమించాడు. రఫీక్ 2008లో 37 ఏళ్ల 180 రోజుల వయసులో బంగ్లా తరపున టెస్టు మ్యాచ్ ఆడాడు. ఇక ఓవరాల్‌గా ఇంగ్లాండ్‌కు ప్లేయర్ విల్‌ఫ్రెడ్ రోడ్స్ 1930లో 52 ఏళ్ల 165 రోజుల వయసులో చివరి టెస్టు ఆడిన అత్యంత వృద్ధ క్రికెటర్‌గా ప్రపంచ రికార్డు సృష్టించాడు.

ఆ రికార్డూ ఊరిస్తోంది!

కాగా, సుదీర్ఘ ఫార్మాట్‌లో 4 వేలకుపైగా పరుగులు, 250+ వికెట్లు తీసిన 5వ ప్లేయర్‌గా నిలిచే ఛాన్స్ ఉంది. షకీబ్ ఇప్పటివరకు 71 మ్యాచ్‌ల్లో 4575 పరుగులు చేసి, 242 వికెట్లు తీశాడు. మరో 8 వికెట్లు పడగొడితే 250 మైలురాయి అందుకుంటాడు. 2007లో టెస్టు అరంగేట్రం చేసిన షకీబ్ ఒకటిన్నర దశాబ్దానికిపైగా బంగ్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఈ క్రమంలో బంగ్లా సాధించిన అనేక విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే, మూడో రోజు ఆట ముగిసేసరికి 356 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది. 515 పరుగుల భారీ లక్ష్యంతో సెకండ్ ఇన్నింగ్స్‌లో బరిలోకి దిగిన బంగ్లా మూడో రోజు ఆట ముగిసేసరికి 1584తో నిలిచింది. స్పిన్ మాంత్రికుడు రవిచంద్రన్ అశ్విన్ 3, పేసర్ జస్ప్రీత్ బుమ్రా 1 వికెట్ దక్కించుకున్నారు.

# చరిత్రపుటల్లో ఇంగ్లండ్ స్పిన్నర్



**విశ్వంభర, క్రీడావిభాగం :** ఇంగ్లాండ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ వన్డేల్లో 200 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. శనివారం ఆస్ట్రేలియాతో జరిగిన రెండో వన్డేలో ఆదిల్ ఈ ఫీట్ అందుకున్నాడు. దీంతో ఇంగ్లాండ్ నుంచి వన్డేల్లో ఈ ఫీట్ సాధించిన ఏకైక స్పిన్నర్‌గా ఆదిల్ చరిత్ర సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో 6వ ఓవర్లో మ్యాక్స్‌వెల్ వికెట్ తీయడంతో ఆదిల్ 200 వికెట్ల క్లబ్‌లో చేరాడు. 2009లో వన్డేల్లో అరంగేట్రం చేసిన ఆదిల్ ఇప్పటివరకు 137 మ్యాచ్‌ల్లో 201 వికెట్లు పడగొట్టాడు. ఇక ఇంగ్లాండ్ నుంచి ఓవరాల్‌గా డారెన్ గాఫ్, జేమ్స్ అండర్సన్ తర్వాత ఈ ఘనత సాధించిన మూడో బౌలర్‌గా ఆదిల్ ఘనత అందుకున్నాడు.

కాగా, ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 44.4 ఓవర్లలో 270 పరుగులకు ఆలౌటైంది.

# అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్

**విశ్వంభర, బిజినెస్ :** అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2024 సేల్ ఈ నెల (సెప్టెంబర్) 27న కొనుగోలుదారులందరికీ అందుబాటులోకి రానుంది. రాబోయే పండుగ సీజన్‌కు ముందు, ఇకామర్స్ ప్లాట్ ఫాం టాప్ స్మార్ట్ ఫోన్‌లపై అదిరే డీల్స్ ప్రకటించింది. కొనుగోలుదారులు ఐఫోన్ 13ని రూ. 38వేల లోపు పొందవచ్చు. అమెజాన్ సేల్ సమయంలో శాంసంగ్ గెలాక్సీ ఎస్23 అల్ట్రా, షావోమీ 14 వంటి ఇతర టాప్ స్మార్ట్ ఫోన్‌లపై కూడా మరెన్నో ఆఫర్లు అందిస్తోంది. కొనుగోలుదారులు స్మార్ట్ ఫోన్‌లపై 40 శాతం వరకు డిస్కౌంట్ బెనిఫిట్స్ పొందవచ్చునని అమెజాన్ తెలిపింది. అమెజాన్ ప్రైమ్ మెంబర్‌ల కోసం సెప్టెంబరు 26న సేల్ ప్రారంభం కానున్నప్పటికీ కొనుగోలుదారులు ఇప్పుడే విష్‌లిస్ట్ చేయవచ్చు. సేల్ ప్రారంభమైన వెంటనే వాటిని కొనుగోలు చేయవచ్చు.

ఐఫోన్ 13, శాంసంగ్ గెలాక్సీ ఎస్23 అల్ట్రాపై ఆఫర్లు :

అమెజాన్ ఐఫోన్ 13 పై "కింగ్ ఆఫ్ ఆల్ డీల్స్" ఆఫర్‌ను వెల్లడించింది. ఈ హ్యాండ్‌సెట్ రూ. 79,900, ప్రస్తుతం రిటైల్ రూ. 49,900కు అందిస్తోంది. అయితే, కొనుగోలుదారులు ఈ ఐఫోన్ 13 ధరను బ్యాంక్ ఆఫర్‌లతో సహా రూ. 37,999కు కొనుగోలు చేయొచ్చు. ఈ స్మార్ట్ ఫోన్ 6.1అంగుళాల సూపర్ రెటినా ఎక్స్‌డీఆర్ డిస్‌ప్లేతో వస్తుంది. ఆపిల్ ఎ15 బయోనిక్ ప్రాసెసర్‌తో పనిచేస్తుంది. ఆప్టిక్స్ విషయానికి వస్తే.. 12ఎంపీ డ్యూయల్ రియర్ కెమెరా సెటప్‌ను కలిగి ఉంది.

ఆపిల్ ఐఫోన్ 13 ఆఫర్‌తో పాటు, ఇకామర్స్ ప్లాట్ ఫాం గత ఏడాది నుంచి ఫ్లాగ్‌షిప్ స్మార్ట్ ఫోన్ శాంసంగ్ గెలాక్సీ ఎస్ 23 అల్ట్రాపై భారీగా ధరను తగ్గించింది. ఈ ఫోన్ ధర రూ. 1,49,999 ఉండగా, కేవలం 69,999 ధరకు అందిస్తోంది. ఈ ఆఫర్ బ్యాంక్, కూపన్ డిస్కౌంట్‌లతో వస్తుందని గమనించాలి.

అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2024 సేల్ సమయంలో షావోమీ 14 ధర తగ్గింపుతో కూడా అందుబాటులో ఉంటుంది. అన్ని డిస్కౌంట్లతో సహా షావోమీ ధర రూ. 47,999కు అందిస్తోంది. ముఖ్యంగా, భారత మార్కెట్లో ఈ ఫోన్ ప్రారంభ ధర రూ. 69,999 నుంచి అందుబాటులో ఉంది. ఇకామర్స్ ప్లాట్‌ఫారమ్ ఇప్పటికే రాబోయే సేల్‌కు ముందు అనేక కిక్‌స్టార్టర్ డీల్స్ రివీల్ చేసింది. కొనుగోలుదారులు తమకు నచ్చిన స్మార్ట్ ఫోన్‌లను తక్కువ ధరలకే సొంతం చేసుకోవచ్చు.




# ఇండియాలో చీపెస్ట్ బ్యాటరీ కారు




**విశ్వంభర, బిజినెస్ :** ఇండియాలో ఇప్పుడు ఎలెక్ట్రిక్ వాహనాల (ఈవీ) జోరు పెరుగుతోంది. పెట్రోల్ ఖర్చుని భరించలేక చాలామంది బ్యాటరీతో నడిచే వాహనాలను ఇష్టపడుతున్నారు. అయితే ఈవీల ధరలు ఎక్కువగా ఉండడంతో వాటి విక్రయాలు ఆశించిన స్థాయి కంటే తక్కువగానే ఉన్నాయి. అయితే ఈవీలు తయారు చేసే జెఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ తమ బ్రాండ్ కార్ ధర రూ.5 లక్షల దిగువకు తీసుకువచ్చింది. అందులోని బ్యాటరీ కాస్ట్ తగ్గించడంతో ఇప్పుడు కంపెనీకి చెందిన ఎంజీ కామెట్ ఈవీ కారు రూ.5 లక్షల కంటే తక్కువ ధరకు అందుబాటులో ఉంది. దీంతో దేశంలో ఇదే చీపెస్ట్ కారు. జెఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ కంపెనీ, చైనాకు చెందిన ఎస్ఏఐసీ మోటార్ కో తో సంయుక్తంగా బ్యాటరీ సర్వీస్ వెంచర్ ప్రారంభించింది. ఇందులో భాగంగా కామెట్, ZS EV కార్లు ధరలు ప్రారంభ ధర రూ.2 లక్షలు, రూ.4.99 లక్షలు గా ప్రకటించింది. అయితే ఈ ధరకు బ్యాటరీ యూసేజ్ కాస్ట్ అదనం. ఈ కార్లు కొనుగోలు చేసే కస్టమర్లు యూసేజ్ బేస్ట్ బ్యాటరీ రెంటల్ తీసుకోవాలి. సవరించిన ధరలు ఇవే:

MG Comet BaaS: రూ. 4.99 లక్షలు + బ్యాటరీ అద్దె @ రూ. 2.5/కిమీ

MG ZS EV BaaS: రూ. 13.99 లక్షలు + బ్యాటరీ అద్దె @ రూ. 4.5/కిమీ

కారు బ్యాటరీ చార్జింగ్ కాస్ట్ కిలోమీటర్‌కు రూ.1 ఉంటుంది. ఈ ఖర్చు కస్టమర్ భరించాలి. ఎలక్ట్రిక్ కార్లను ఇప్పటికీ స్టిక్కర్ ధర, బ్యాటరీ ఖర్చుతో కలిపి కస్టమర్లు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. అదనంగా మూడు సంవత్సరాల తరువాత 60% బైబ్యాక్ విలువతో కస్టమర్లకు ఓనర్ షిష్ అసూరెన్స్ ఉంటుంది.

సెప్టెంబర్ 2024 మొదటి వారంలోనే JSW MG మోటార్ కంపెనీ విండ్సర్ ఈవీలో బ్యాటరీయాజ్‌ఎసర్వీస్ మోడల్ లాంచ్ చేసింది. దీని ప్రారంభ ధర రూ.9.99 లక్షలు, కిలోమీటర్ కు బ్యాటరీ రెంటల్ రూ.3.5. దీన్ని పే యాజ్ యు గో మోడల్ అని అంటారు. ఈ మోడల్ లో బయ్యర్స్ తప్పనిసరిగా నెలకు రూ.5250 బ్యాటరీ ఖర్చుల కోసం చెల్లించాల్సి ఉంటుంది. ఇది ప్రతినెలా 1500 కిలోమీటర్లు కారు ప్రయాణాన్ని సగటున అంచనా వేసిన ధర.

1500 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ప్రయాణిస్తే.. అదనంగా ప్రయాణించే ప్రతి కిలోమీటర్ కు రూ.3.5 చెల్లించాల్సి ఉంటుంది. ఒక ఎస్‌యువి కిలోమీటర్ రన్నింగ్ కాస్ట్ కిలోమీటర్ కు రూ.8 నుంచి రూ.10 అయితే.. విండ్సర్ ఈవీ రన్నింగ్ కాస్ట్ కిలోమీటర్ కు రూ.4.5 మాత్రమే. కారు ఈఎంఐ ఆప్షన్ కోసం JSW MG మోటార్ బ్యాంకింగ్ పార్టనర్లుగా బజాజ్ ఫిన్ సర్వ్, హీరో ఫిన్ కార్ప్, విద్యుత్, ఎకోఫై ఆటోవర్ట్.. ఫైనాన్స్ సంస్థలు ఉన్నాయి.



# వెంకీ మామతో బాలయ్య సందడి

**విశ్వంభర, సినిమా:** విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా బ్లాక్ బస్టర్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతోంది. అగ్ర నిర్మాత 'దిల్' రాజు సమర్పణలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకం మీద ఆయన సోదరుడు శిరీష్ నిర్మిస్తున్నారు.ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం హైదరాబాద్ శివార్లలోని రామోజీ ఫిల్మ్ సిటీ లో జరుగుతోంది. వెంకటేష్ సహా ఇతర ప్రముఖ తారాగణం పాల్గొంటున్నారు. ఈ సినిమా లేటెస్ట్ అప్డేట్ ఏమిటంటే,వెంకటేష్, అనిల్ రావిపూడి సినిమా సెట్స్లోకి ప్రత్యేక అతిథి వచ్చారు. గాడ్ ఆఫ్ మాసెస్, నట సింహం నందమూరి బాలకృష్ణ వెంకీఅనిల్3 చిత్రీకరణ జారుతున్న ప్రదేశంలో సందడి చేశారు.'ఎఫ్ 2', 'ఎఫ్ 3' సినిమాల తర్వాత వెంకటేష్, అనిల్ రావిపూడి, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ కలయికలో తెరకెక్కుతున్న మూడో చిత్రమిది. దీనికి ముందు బాలయ్య, అనిల్ కలిసి 'భగవంత్ కేసరి' చేశారు. వెంకటేష్, బాలకృష్ణ మధ్య మంచి అనుబంధం ఉంది. దానికి తోడు దర్శకుడితో దీనికి ముందు చేశారు. అందుకని, వెంకీఅనిల్3 సెట్స్ సందడి చేశారు. వెంకీ, బాలకృష్ణ హగ్ చేసుకున్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.'సంక్రాంతికి వస్తున్నాం' టైటిల్ ఈ సినిమాకు ఖరారు చేసినట్టు తెలుస్తోంది. ఆ విషయాన్ని ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ సినిమాను విడుదల చేయనున్నట్లు అనౌన్స్ చేశారు. ఈ సినిమాలో వెంకటేష్ భార్యగా తెలుగు అమ్మాయి ఐశ్వర్య రాజేష్ నటిస్తుండగా మాజీ ప్రేయసిగా మీనాక్షి చౌదరి కనిపించనున్నారు. ట్రై యాంగిల్ క్రైమ్ డ్రామాగా రూపొందుతున్న చిత్రమిది. విక్టరీ వెంకటేష్ సరసన మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ కథానాయికలుగా నటిస్తున్న ఈ సినిమాలో ఉపేంద్ర లిమాయే, 'నట కిరీటి' రాజేంద్ర ప్రసాద్, 'డైలాగ్ కింగ్' సాయి కుమార్, నరేష్, వీటీవీ గణేష్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి, సాయి శ్రీనివాస్, ఆనంద్ రాజ్, చైతన్య జొన్నలగడ్డ, మహేష్ బాలరాజ్, ప్రదీప్ కాబ్రా, చిట్టి తదితరులు ఇతర తారాగణం.వెంకీఅనిల్3 చిత్రంలో వెంకటేష్ భార్యగా ఐశ్వర్య రాజేష్ నటిస్తుండగా, మీనాక్షి చౌదరి ఎక్స్ లవర్గా కనిపించనుంది. ఈ ట్రై యాంగిల్ క్రైమ్ డ్రామాని దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్నారు. టాప్ టెక్నిషియన్స్ ఈ సినిమా కోసం పని చేస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తుండగా సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీ, ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనింగ్, తమ్మిరాజు ఎడిటింగ్ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ కో -రైటర్స్. వి వెంకట్ యాక్షన్ డైరెక్టర్. ఈ సినిమాని 2025 సంక్రాంతి సందర్భంగా విడుదల చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

# చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లకు దేవర కృతజ్ఞతలు

**విశ్వంభర, సినిమా:** దేవర చిత్ర విడుదలను ప్రోత్సహించిన ఏపీ ప్రభుత్వానికి జూనియర్ ఎన్టీఆర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దేవర చిత్ర విడుదల కోసం ఏపీ ప్రభుత్వం కొత్త జీవోను విడుదల చేసిందని ఆయన తెలిపారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, సినిమాటోగ్రఫి మంత్రి కందుల దుర్గేశ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగు సినిమాకు తన మద్దతును ఇలాగే కొనసాగించాలని జూనియర్ ఎన్టీఆర్ ఆకాంక్షించారు. జూనియర్ ఎన్టీఆర్, జాన్వీ కపూర్ ప్రధానపాత్రల్లో నటించిన దేవర మూవీ విడుదలకు ఏపీలో అన్ని రకాల అనుమతులు లభించాయి. దేవర సినిమా టికెట్ ధరలు పెంచుకునేందుకు అనుమతిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం, ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీలోని అన్ని సినిమా హాళ్లలో బాల్కనీ టికెట్ ధర రూ.110 కి, దిగువ క్లాస్ టికెట్ ధరలు రూ.60 మేర పెంచుకుందుకు అనుమతి మంజూరు చేశారు. మొత్తం 9రోజుల పాటు స్పెషల్ షోలు ప్రదర్శనకు కూడా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. రోజుకు ఆరు షోల చొప్పున ప్రదర్శించుకోవచ్చని ఉత్తర్వుల్లో తెలిపారు.

**అర్ధరాత్రి ఒంటి గంట షో**

ఈ నెల 27వ తేదీన దేవర సినిమా ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ తరుణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తారక్ అభిమానులకు శుభవార్త చెప్పింది. సాధారణంగా ప్రధాన హీరోల సినిమాల రిలీజ్ టైమ్‌లో ప్రీమియర్ షోస్ ప్రదర్శిస్తుంటారు. అదే విధంగా మొదటివారం టికెట్ ధరల పెంపునకు కూడా ఆయా ప్రభుత్వాలు అనుమతిని ఇస్తుంటాయి. ఈ మేరకు 'దేవర' మూవీ టీమ్ కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కలిసి స్పెషల్ షోలు, టికెట్ ధరల పెంపునకు పర్మిషన్‌కు అప్లై చేశారు. అందుకు ఆంధ్రప్రదేశ్ అధికారులు సానుకూలంగా స్పందించి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఇక ఫస్ట్ డే అర్ధరాత్రి



ఒంటి గంట షో వేయనున్నారు. అలాగే ప్రధాన హాల్స్‌లో తొలిరోజు ఆరు ఆటలను, మిగతా 9 రోజుల పాటు 5 షోలను ప్రదర్శిస్తారు. ఇక ప్రీ రిలీజ్ బిజినెస్ లెక్కల్లో దేవర అంచనాలను మించింది. నైజాం ప్రాంతంలో 'దేవర' టికెట్లు రూ.45 కోట్లకు అమ్ముడయ్యాయని తెలుస్తోంది. గతంలో కూడా ఎన్టీఆర్ నటించిన పలు చిత్రాలు నైజాం ఏరియాలో భారీగానే కలెక్షన్లను రాబట్టాయి. ఈ క్రమంలో ఈ సారి నైజాంలో రూ.50 కోట్ల షేర్ వస్తుందని ట్రేడ్ వర్గాల లెక్క. సీడెడ్‌లో కూడా రూ.22 కోట్ల బిజినెస్ చేసిందని టాక్. సుమారు రూ.25 కోట్ల షేర్ వచ్చే అవకాశాలు ఉన్నాయి.



# వయసు పెరిగినా రెమ్యునరేషన్ తగ్గలేదు

**విశ్వంభర, సినిమా :** సినిమా ఇండస్ట్రీలో చాలా మంది భారీ రెమ్యునరేషన్ తీసుకునే హీరోయిన్స్ ఉన్నారు. హీరోలకు సరిసమానం గా రెమ్యునరేషన్ తీసుకుంటున్న ముద్దుగుమ్మలు కూడా ఉన్నారు. అయితే పైన కనిపిస్తున్న భామ సీనియర్ హీరోయిన్. చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. ఇక ఇప్పుడు అడపాదడపా సినిమాలు చేస్తోంది. జోరు తగ్గింది.. వయసు పెరిగింది.. కానీ ఆమె అందం మాత్రం ఏమాత్రం తగ్గలేదు. ఇప్పటికీ అదే వయ్యారంతో ఆకట్టుకుంటుంది ఆ ముద్దుగుమ్మ. వయసు పెరిగినా కూడా రెమ్యునరేషన్ లో మాత్రం ఏమాత్రం తగ్గడం లేదు. ఒకొక్క సినిమాకు దాదాపు 10కోట్లు అందుకుంటుంది ఆమె. ఇంతకూ ఆమె ఎవరో కాదు బాలీవుడ్ అందాల భామ కరీనా కపూర్. కరీనా కపూర్ ఇండస్ట్రీలోకి వచ్చి దాదాపు 20 ఏళ్లు అవుతోంది. ఈ ఏడాది విడుదలైన కరీనా నటించిన 'క్రూ' చిత్రం విజయవంతమైంది. అలాగే 'ది బకింగ్‌హామ్ మర్డర్స్' చిత్రం కూడా ప్రశంసలు అందుకుంది. కరీనా కపూర్ కెరీర్ లో ఎన్నో సూపర్ హిట్ సినిమాలు ఉన్నాయి. 'జబ్ వి మెట్', 'కభీ ఖుషీ కభీ గమ్' వంటి సినిమాలు ఆమె క్రేజ్‌ను పెంచేశాయి. కరీనా 21 సెప్టెంబర్ 1980న జన్మించింది. నేడు ఈ అమ్మడి పుట్టిన రోజు. కరీనా తండ్రి రణధీర్ కపూర్ సూపర్ స్టార్. ఆమె తల్లి బబిత. కరీనాకు చిన్న వయసులోనే హీరోయిన్ కావాలనే కోరిక ఉండేది. 'కహో నా ప్యార్ హై' సినిమా ద్వారా కరీనా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. ఇక ఈ అమ్మడు సైఫ్ అలీఖాన్ ను పెళ్లి చేసుకుంది. కరీనా కపూర్ నికర విలువ 485 కోట్ల రూపాయలు. ఒక్కో సినిమాకు 10-12 కోట్ల రూపాయలు అందుకుంటుంది. అలాగే బ్రాండ్ ప్రమోషన్‌తో రూ.5 కోట్లు అందుకుంటుంది.

# దీపావళికి ముస్తాబవుతున్న 'షణ్ముఖ'




**విశ్వంభర, సినిమా:** ఆది సాయికుమార్, అవికాగోర్ జంటగా నటిస్తున్న చిత్రం 'షణ్ముఖ'. డివోషనల్ థ్రిల్లర్ రూపొందుతున్న ఈ చిత్రానికి షణ్ముగ సాప్పని దర్శకుడు. సాప్పని బ్రదర్స్ సమర్పణలో తులసీరామ్ సాప్పని, షణ్ముగం సాప్పని, ఈ పాన్ ఇండియా చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను శరవేగంగా జరుపుకుంటోంది. కాగా ఈ చిత్రాన్ని దీపావళి కానుకగా విడుదల చేస్తున్నట్లు ప్రకటించి ఓ పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్ ఈ చిత్రంలో ఇన్వస్టిగేషన్ పోలీస్‌ఆఫీసర్‌గా కనిపిస్తాడు. ఈ సందర్భంగా దర్శకుడు మట్లాడుతూ.. ఇప్పటి వరకు ఎవరూ టచ్ చేయని ఓ అద్భుతమైన పాయింట్‌తో రూపొందుతున్న డివోషనల్ థ్రిల్లర్ ఇది. విజువల్ వండర్‌లా, అద్భుతమైన గ్రాఫిక్స్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. డివోషనల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రతి పాత్ర హైలైట్‌గా వుంటుంది. అన్ని భాషల్లో ఒకేసారి విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాం. ఈ దీపావళి సీజన్‌లో ఫ్యామిలీ చూడదగ్గ డివోషనల్ థ్రిల్లర్ ఇది. కేజీఎఫ్, సలార్ చిత్రాలకు తన సంగీతంతో ప్రాణం పోసిన రవి బసూర్ ఈ చిత్రానికి స్టనింగ్ మ్యూజిక్‌ను అందిస్తున్నారు. ప్రస్తుతం అత్యున్నత సాంకేతిక నిపుణులతో నిర్మాణనంతర పనులు మొదలుకానున్నాయి. విజువల్ ఎఫెక్ట్స్, గ్రాఫిక్స్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, ఓ వండర్‌ఫుల్ మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకరావడానికి ప్రయత్నిస్తున్నాం. తప్పకుండా ఈ చిత్రం ఆది కెరీర్‌లో మైలురాయిగా నిలిచిపోతుంది' అన్నారు.

# దేశాన్ని విడదీయడానికి కూడా వెనుకాడరు

## రాహుల్‌పై కంగన ఫైర్

**విశ్వంభర, సినిమా :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై బీజేపీ ఎంపీ, సినీనటి కంగనా రనౌత్ మండిపడ్డారు. భారత్ లో కొన్ని మతాలు, భాషలు మిగిలిన వాటికంటే తక్కువనే భావం ఆరెస్సెస్ లో ఉందని అమెరికా పర్యటనలో రాహుల్ చేసిన వ్యాఖ్యలపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ విదేశీ పర్యటనలకు వెళ్లినప్పుడు మన దేశంపై ఎలాంటి వ్యాఖ్యలు చేస్తారో ప్రజలందరికీ తెలుసని చెప్పారు. అధికారం కోసం దేశాన్ని విడదీయడానికి కూడా ఆయన వెనుకాడరని అన్నారు. తన తాజా చిత్రం 'ఎమర్జెన్సీ' సినిమాకు సెన్సార్ ఇంకా రాకపోవడంపై కంగన స్పందిస్తూ... ఇదొక భారీ బడ్జెట్ మూవీ అని... జీ, మరికొందరు వ్యక్తుల భాగస్వామ్యంతో చిత్రాన్ని నిర్మించానని చెప్పారు. సినిమా విడుదల ఆలస్యం అయ్యే కొద్దీ తాము ఎన్నో నష్టాలను ఎదుర్కొంటున్నామని తెలిపారు. తమ సినిమాను వీలైనంత త్వరగా విడుదల చేయాల్సిన బాధ్యత సెన్సార్ బోర్డుపై ఉందని అన్నారు.

# మీరు తినే నెయ్యి స్వచ్ఛమైనదా? కాదా?

**విశ్వంభర, ఫిచర్ :** దేశీ నెయ్యి తినడం, ముఖ్యంగా పిల్లలలో ఎముకలను బలోపేతం చేయడానికి ప్రయోజనకరంగా ఉంటుందని నిపుణులు పదేపదే చెబుతుంటారు. అయితే ఇంతకు ముందు నెయ్యి ఎక్కువగా ఇంట్లోనే చేసేవారు. అందులో కల్తీకి అవకాశం ఉండేది కాదు. ఎలాంటి ఆందోళన లేకుండా తినవచ్చు. కానీ, మార్కెట్‌లో లభించే నెయ్యి కల్తీ కావడంతో ప్రయోజనానికి బదులు హాని కలుగుతుంది. కానీ కల్తీ నెయ్యిని గుర్తించడం చాలా కష్టం కాదు. దేశీ నెయ్యి తీసుకోవడం వల్ల కండరాలు బలపడటమే కాకుండా పొడి చర్మాన్ని నివారిస్తుంది. మలబద్ధకంతో బాధపడేవారికి ప్రయోజనం చేకూరుతుంది. దేశీ నెయ్యిలో అనేక పోషకాలు ఉన్నాయి. ఇవి ఎముకలు, ఇతర శరీర అవయవాలకు కూడా మేలు చేస్తాయి. కల్తీ నెయ్యి ఎలా గుర్తించాలో తెలుసుకుందాం.



**సువాసన..**

స్వచ్ఛమైన నెయ్యి ప్రత్యేకరమైన వాసన కలిగి ఉంటుంది. ఇది వేడి చేసినప్పుడు వాసన అధికం అవుతుంది. కృత్రిమ లేదా కల్తీ నెయ్యిలో వాసన ఉండదు.

**రంగు..**

అసలైన ఆవు నెయ్యి లేత బంగారు పసుపు రంగులో ఉంటుంది. కృత్రిమ నెయ్యి లేదా కల్తీ నెయ్యి రంగులో తేడాగా కనిపిస్తుంది. అలాగే స్వచ్ఛమైన నెయ్యి చూడగానే ప్రకాశవంతంగా ఉంటుంది.

**ఆకృతి..**

స్వచ్ఛమైన నెయ్యి గది ఉష్ణోగ్రత వద్ద క్రీమ్ లాగా మృదువుగా ఉంటుంది. ఫ్రిజ్ లో ఉంచినప్పుడు కొద్దిగా గడ్డకడుతుంది. కానీ దాన్ని కరిగిస్తే సులువుగా కరుగుతుంది.

**స్పష్టత..**

నెయ్యి స్వచ్ఛంగా ఉందా లేదా అనేది చెక్ చేయడానికి ఒక పాన్ లో కొంచెం నెయ్యి వేసి వేడి చేయాలి. నెయ్యి అడుగున ఎలాంటి అవక్షేపాలు లేకపోతే అది స్వచ్ఛమైనది. అవక్షేపాలు ఉంటే నెయ్యి కల్తీది.

**చల్లని వాతావరణం..**

స్వచ్ఛమైన నెయ్యిని ఫ్రిజ్ లో ఉంచితే అది గడ్డకడుతుంది. గది ఉష్ణోగ్రత వద్ద ఉంచితే అది మృదువుగా మారుతుంది. కానీ ఫ్రిజ్ ఉంచినా కూడా ద్రవంగా ఉంటే అందులో ఇతర నూనెలు లేదా కొవ్వులు ఉండే అవకాశం ఉండవచ్చు.

# అంజీరా హల్వా.. రుచితో పాటు ఎంతో ఆరోగ్యం



**విశ్వంభర, ఫిచర్:** అంజీరా రుచి అన్ని డ్రై ఫ్రూట్స్ కన్నా బిన్నం. దీనికి సహజ తీపి ఉంటుంది. దీంతో రుచికరమైన హల్వా చేసేయండి. అంజీర్ హల్వా తింటే మళ్లీ మళ్లీ కావాలనిపిస్తుంది. అంజీరాతో హల్వా చేసుకుంటే చాలా రుచిగా ఉంటుంది. అంజీరాతో రుచితో పాటే ఆరోగ్యానికి కావాల్సిన పోషకాలు అందుతాయి. ఎప్పుడూ చేసుకునే హల్వాకు బదులు ఈసారి అంజీరాతో చేయండి. వీటికి ఎండబెట్టిన డ్రై అంజీరానే వాడాలి. తాజా అంజీరా పండ్లు వాడితే తయారీ పద్ధతి వేరే ఉంటుందని గుర్తుంచుకోండి. రుచికరమైన అంజీరా హల్వా తయారీ ఎలాగో తెలుసుకుందాం..

**అంజీర్ హల్వా తయారీకి కావాల్సిన పదార్థాలు:**

పావు కప్పు నెయ్యి
2 కప్పుల డ్రై అంజీర్
సగం కప్పు కోవా
సగం కప్పు పంచదార
పావు కప్పు బాదాం
1 టీస్పూన్ కుంకుమ పువ్వు (ఆప్షనల్) లేదా ఆరెంజ్ రెడ్ ఫుడ్ కలర్
1 టీస్పూన్ యాలకుల పొడి

**అంజీర్ హల్వా తయారీ విధానం:**

1. ముందుగా కాస్త గోరువెచ్చని నీళ్లలో కుంకుమ పువ్వు కలిపి పక్కన పెట్టుకోవాలి. దీంతో మంచి రంగు వస్తుంది. ఫుడ్ కలర్ వాడితే కుంకుమ పువ్వు అవసరం లేదు.
2. ఇప్పుడు వేడి నీళ్లు చేసి అందులో బాదాం నానబెట్టుకోవాలి. అరగంట తర్వాత బాదాం చెక్కు తీసేసి చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకుని పక్కన పెట్టుకోవాలి.
3. అలాగే అంజీరాను శుభ్రంగా కడిగి ఒక గంటసేపు అలా వదిలేస్తే కాస్త మెత్తబడతాయి. ఇప్పుడు నానబెట్టిన అంజీరాను ముక్కలుగా కోసుకుని మిక్సీ పట్టుకోవాలి. వీలైనంత మెత్తటి మిశ్రమం తయారవ్వాలి.
4. వెంటనే కడాయి పెట్టుకుని నెయ్యి వేసుకోవాలి. కాస్త వేడెక్కాక స్టవ్ సన్నం మంట మీద పెట్టి మిక్సీ పట్టుకున్న అంజీరా ముద్దను వేసుకోవాలి. కనీసం పదినిమిషాల పాటూ నెయ్యిలో కలుపుతూ ఉండాలి. కాసేపటికి అంచులు వదిలేసి ముద్దలాగా అయిపోతుంది.
5. వెంటనే కోవా వేసుకుని కలియబెట్టాలి. మరో రెండు నిమిషాలు ఉడకనివ్వాలి. ఇప్పుడు మీరు తినే తీపిని బట్టి పంచదార వేసుకోవాలి. వెంటనే కుంకుమ పువ్వు కలిపి పెట్టుకున్న నీళ్లు కూడా పోసుకోవాలి. దీంతో మంచి రంగు వస్తుంది. లేదంటే ఫుడ్ కలర్ అయినా కలుపుకోండి.
6. అన్నీ కలిసి మిశ్రమం కాస్త గట్టి పడేదాకా కలుపుతూ ఉండాలి. గట్టిగా అయ్యాక కట్ చేసి పెట్టుకున్న బాదాం, యాలకుల పొడి వేసుకుని కలిపి స్టవ్ కట్టేయాలి. అంతే.. అంజీర్ హల్వా రెడీ అయినట్లే. ఎండు అంజీర్ లో ప్రొటీన్, కార్బోహైడ్రేట్లుంటాయి. దాంతో పాటూ కొద్ది స్థాయిలో కొవ్వులుంటాయి. క్యాల్షియం, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్త పోటును నియంత్రణలో ఉంచడంలో పాత్ర వహిస్తాయి. దానివల్ల గుండె సంబంధిత వ్యాధులు రాకుండా సాయపడతాయి. గుండె ఆరోగ్యంగా ఉంచుతాయి.

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com